సౌజన్య గతి వారంలో ఏదో వింత ఒక ప్రత్యేక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

18-12-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 317 పేజీలు: 16 వెల: 6.50



బుధవారం క్రికెటర్ శ్రీచరణికి ప్రోత్సాహక చెక్కును అందజేస్తున్న మంత్రి లోకేష్

## క్రికెటర్ శ్రీచరణికి 2.5 కోట్ల నజరానా

### చెక్ అందజేసిన మంత్రి లోకేష్

### విశాఖలో 500 గజాల ఇంటి స్థలం కూడా

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల వన్డే ప్రపంచ కప్‌లో అద్భుత ప్రదర్శన కనబరచిన క్రికెటర్ శ్రీచరణికి కూటమి ప్రభుత్వం రూ.2.50 కోట్ల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణిని కలిసిన మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్‌ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనకనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలు ప్రకటించింది. రూ.2.50 కోట్ల >>2

## కలెక్టర్లే సర్కార్‌కు

## బ్రాండ్ అంబాసిడర్లు

### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ మన విధానం

### నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

### పిపిపితోనే మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, సిఎస్ విజయానంద్ తదితరులు

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా సిఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎపి గురించే చర్చించుకునేలా.. ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఎపిలో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు >>2

ఇక జిల్లాల పర్యటనకు ముఖ్యమంత్రి 2లో

## హజ్ యాత్రికులకు లక్ష సాయం

### - జీవో విడుదల

**విజయవాడ, డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలకు కూటమి ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వచ్చే ఏడాది (హజ్ 2026) హజ్ యాత్రకు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ నుంచి వెళ్లే హాజీలకు ఎపి ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించనుంది. ఈ ప్రోత్సాహకానికి సంబంధించిన జీవోను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదలచేశారు గతంలో హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు వంటి ఇతర మెట్రో నగరాల నుంచి మక్కాకు తరలివెళ్లేవారు. ఇప్పుడు విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటుతో భక్తులకు భారీ ఉపశమనం కలిగింది. ఈ సెంటర్ నుంచి వెళ్లేందుకు అదనపు ఖర్చు (రూ.68 వేల వరకు) భరించకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 347 మంది అభ్యర్థులు విజయవాడ హజ్ ఎంబార్కేషన్ సెంటర్ ద్వారా >>2

## ఇక అమరావతిలోనే రిపబ్లిక్‌డే వేడుకలు!

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలను రాష్ట్ర రాజధాని అయిన అమరావతిలోనే నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రతి ఏటా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి మాత్రం రాజధాని అమరావతిలోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు రాయపూడి సిఆర్‌డిఎ ఆఫీసు సమీపంలో 20 ఎకరాల్లో రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సిఆర్‌డిఎకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## ప్రైవేటు స్కూళ్లకు ఫైర్ ఎన్‌ఒసి తొలగింపు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ విద్యాసంస్థలకు గత ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కూటమి ప్రభుత్వంసడలించింది. మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా అగ్నిమాపక శాఖ నుంచి ఫైర్ ఎన్‌వోసీ తీసుకోవాలనే నియమాన్ని తొలగించి, ఈ రోజు జీవో జారీ చేసింది. కొత్త ఉత్తర్వుల ప్రకారం 30 మీటర్ల వరకు ఎత్తు ఉన్న విద్యాసంస్థలు ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి మాత్రమే ఫైర్ ఎన్‌వోసి తీసుకోవాలి. పాఠశాలల రెన్యూవల్ (రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ) 10 ఏళ్లకు ఒకసారి చేయించుకోవడానికి అవకాశం కల్పించారు.

**ఎబిఎన్ ఛానల్ ఫాలో అవ్వండి**

గత ప్రభుత్వం పెట్టిన ఏటా ఎన్‌ఒసి తీసుకోవాలనే నిబంధన ప్రైవేట్ పాఠశాలలకు భారీ ఇబ్బంది కలిగించిందని, దీన్ని మార్చాలని టిడిపి ఎమ్మెల్యేసీలు మంత్రి లోకేష్‌ను కోరారు. వారి అభ్యర్థన మేరకు ఈ చర్యలు తీసుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం ఎపిలోని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసారు.



బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఎడిటిఒతో ఎంవోయు కుదుర్చుకున్న మంత్రి దుర్గేష్

## పర్యాటకానికి కొత్త వెలుగులు

### ఫిబ్రవరి 13, 14న విశాఖలో టూరిజం మార్ట్

### ఎటిడిఒఐతో పర్యాటక శాఖ ఎంఒయు

### జాతీయ ఈవెంట్ నిర్వహించడం గర్వకారణం: మంత్రి దుర్గేష్

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని దేశీయంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా (ఎడిటిఓఐ) సహకారంతో 2026 ఫిబ్రవరి 13,14 తేదీల్లో విశాఖపట్నం వేదికగా 'ఎడిటిఓ' నేషనల్ టూరిజం మార్ట్ 2025' నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్‌లోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఎడిటిఓఐ ప్రతినిధులతో ఎంవోయూ (అవగాహనఒప్పందం) కుదుర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ పర్యాటక రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుతమైన తీరప్రాంతం, మెరుగైన మౌలిక వసతులు కలిగిన విశాఖ నగరం ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని కోస్టల్ టూరిజం, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రకకట్టడాలు, ఎకోఅడ్వెంచర్ టూరిజం, ఏజెన్సీ ప్రాంతాల పర్యాటకాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్ బీ2బీ నెట్‌వర్కింగ్ సెషన్లు, గమ్యస్థానాల ప్రదర్శనలు, వ్యాపార సమావేశాలు, ప్యానెల్ చర్చలు, పర్యాటక ప్రాంతాల సందర్శనకార్యక్రమాలద్వారా స్థానిక పర్యాటక వాటాదారులకు జాతీయ స్థాయిలో వ్యాపార సంబంధాలు ఏర్పడతాయని తాము భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అపారమైన, వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించడానికి ఇదొక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ చొరవ వల్ల రాష్ట్రానికి పర్యాటకుల రాక పెరగడమేకాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాపారసంబంధాలు మెరుగుపడతాయని,జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశీయ పర్యాటకాన్ని బలోపేతం చేయడం, అంతగా ప్రాచుర్యంలేని పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడం, వెలుగులోకి తీసుకురావడం, స్థానిక వర్గాలకు స్థిరమైన పర్యాటక వృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడం తమ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పర్యాటక శాఖ కూడా బాధ్యతాయుతమైన, సమగ్ర మైన పర్యాటక వృద్ధిని సాధించేందుకు జాతీయ సంఘాలతో కలిసి పనిచేస్తామని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల వారు హర్షం

## మావోయిస్టు నేతల ఎన్‌కౌంటర్లపై హైకోర్టు విచారణ

**విజయవాడ, డిసెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్‌పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పిల్ దాఖలు చేశారు. మావోయిస్టు అగ్ర నేత హిడ్మా మరణం ఒక సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే.. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఎపి అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్లకు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదుచేసివిచారణ కోరడం సరైన ప్రక్రియ అని ఆయన అభిప్రా >>2

## ప్రధాని ఆవాస్ యోజన అమలు ఇలాగేనా?

### పథకం నిధుల వినియోగంలో నిర్లక్ష్యంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

### జనవరి 15 లోపు నిధులు ఖర్చు చేయాలని కలెక్టర్లకు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకం అమలుపై సిఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పథకానికి కేటాయించిన నిధులను ఖర్చు చేయడంలో రాష్ట్రం వెనుకబడిందని తెలిపారు. కలెక్టర్లసదస్సులోభాగంగా సచివాలయంలో బుధవారం కేంద్ర ప్రాయోజిత పథకాలు అమలుపై సిఎం సమీక్షించారు. ఈ పథకాల అమలు తీరుపై ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోజ్ వివరించారు. కేంద్ర ప్రభుత్వం 75 పథకాలకు రూ.15,173 కోట్లు కేటాయించిందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.9,340 కోట్లు ఇస్తుందని రోనాల్డ్ తెలిపారు. పిఎంఎవై అర్బన్ పథకం కింద రూ.1,268 కోట్లుఉంటే ఇందులో కేవలం రూ.480కోట్లు (38శాతం) ఖర్చు అయినట్లు పేర్కొన్నారు. సమగ్ర శిక్షణకు రూ.1,363 కోట్లకు రూ.1,259 కోట్లు (92 శాతం) ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజనకు రూ.1,018 కోట్లకు రూ.555 కోట్లు (55 శాతం) ఖర్చు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒకవైపు డబ్బు లేక ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు కేంద్రం నిధులను సరిగ్గా ఖర్చు చేయలేకపోతున్నామని చెప్పారు. ఈ నిధులు ఖర్చు చేస్తే కేంద్రం నుంచి మరో రూ.1,200 కోట్లువస్తాయని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ మంత్రితోపాటు కలెక్టర్లందరూ దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను జనవరి 15వ తేదీలోపు ఖర్చు చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి రూపాయి ఖర్చు చేయాలని చెప్పారు. నిర్మాణ సంస్థలు, ఏజెన్సీలను 10 రోజులకోసారి పిలిచి సివిల్ పనులను వేగవంతం చేయాలని

## అన్నీ ఇక ఇ-ఫైళ్లే..

### అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందించాలి

### మొదటి ప్రాధాన్యం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కే

### కలెక్టర్లకు ఐటి, ఆర్టీజీశాఖ కార్యదర్శి కాటంనేని సూచన

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాల్లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఇకపై ప్రతి ఫైలు కూడా ఇ-ఫైలుగానే నిర్వహించాలని, జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందించనున్నామని ఈ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచించారు. ఇ-ఆఫీసు, ఆర్టీజీ కార్యకలాపాలపైన ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ప్రభుత్వంలో దాదాపుగా అన్ని ఫైళ్లు ఇ-ఫైలు రూపంలోనే నిర్వహిస్తున్నారని అయితే జిల్లాలో ఇప్పటికీ కొన్ని కార్యాలయాల్లో కొంతమంది ఫిజికల్ ఫైళ్లు నడుపుతున్నారని తెలిపారు. ఈ విధానానికి ఇక పూర్తిగా స్వస్తి పలకాలని ఇకపై అన్ని ఫైళ్లు ఇ-ఫైళ్లుగానే నిర్వహించాలని సూచించారు. జనవరి 15వ తేదీ నుంచి ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలన్నీ కూడా ఆన్‌లైన్‌లోనే అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఆన్‌లైన్‌లో అందించే సేవల్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలందించడమే మన మొదటి ప్రాధాన్యం కావాలన్నారు. తమ పనుల కోసం ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని సేవలూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామన్నారు. మనమిత్రను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకుని సులభంగా సేవలు పొందేలా చూడాలని చెప్పారు. మనమిత్రపై ప్రజల్లో అవగాహన కల్పించి దీని వినియోగం పెంచేలా జిల్లాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని ఆయా శాఖలకు సంబంధించి సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఎంత సుభంగా పొందవచ్చో ప్రజలకు వివరించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై తమ తమ జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సర్టిఫికెట్లు సులభంగా పొందవచ్చని, ప్రభుత్వానికి పన్నులు, బిల్లుల చెల్లింపు వరకు అన్నీ సులభంగా చేయొచ్చన్నారు.

**డిజీ వెరిఫై..**

ప్రభుత్వం ప్రత్యేకించి డిజీ వెరిఫై అందుబాటులోకి తెచ్చిందని దీన్ని అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజీ వెరిఫై ద్వారా ఇకపై సర్టిఫికెట్లను ఫిజికల్‌గా తనిఖీ చేయాల్సిన >>2



బుధవారం మస్కట్‌లో ఒమన్ సుల్తాన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## భారత్, ఒమన్ మధ్య 7 దశాబ్దాల బంధం

### ఇంధన, భద్రత, టెక్నాలజీ, వ్యవసాయ రంగాలపై ఒమన్ సుల్తాన్‌తో ప్రధాని మోడీ చర్చలు

### గల్ఫ్ దేశంలో ప్రధానికి ప్రవాస భారతీయుల ఘనస్వాగతం

**మస్కట్(ఓమన్),డిసెంబరు 17:** భారత్ ఓమన్‌దేశాలమధ్య దశాబ్దాలుగా నెలకొన్న పరస్పర సహకారం ఇపుడు మరింత శక్తివంతం అవుతుందని, రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం మరింత బలపడి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టంచేస్తుందని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తంచేసారు. భారత్ ఓమన్ దేశాలమధ్య 70 యేళ్లుగాఉన్న దౌత్యబంధం మరింతముందుకు సాగుతోందని ఈ సందర్భంగా మోడీ ట్వీట్‌చేసారు. మోడీ తన పర్యటనలో ద్వైపాక్షికబంధంపై ఓమన్ సుల్తాన్‌తో సమగ్రచర్చలు జరిపారు. >>2

## 'అణుశక్తి'లోకి ఎఫ్‌డిఐలు

### లోక్‌సభ ముందుకు బిల్లు

## ప్రధాని మోడీకి ఇథియోపియా అత్యున్నత పురస్కారం

## ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి వాయుకాలుష్యం

5లో

18-12pg2exHMNWJQE.qxd:18-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:21 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో రాష్ట్ర బిజెపి నేతలు

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో రాష్ట్ర బిజెపి నేతల భేటీ

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో ఎపి బిజెపి నేతలు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ,పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్,రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయన్ను కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఎపిలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అటల్ సందేశ్ యాత్ర వివరాలను నేతలు..అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో టిడిపి,జనసేన నేతలు పాల్గొంటున్న విషయాన్ని తెలపగా...మంచి పరిణామం అని ఆయన కితాబిచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలను భాజాపా నేతలు అమిత్‌షాకు అందచేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లకు అభినందనలు

## - డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు. 1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారుగ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.
గిరిజన గ్రామాలకు వీలైనన్ని చోట్ల రహదారులు వేస్తున్నామన్న ఉపముఖ్యమంత్రి, గ్రామాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యమన్నారు. గ్రామపంచాయతీల్లో రెవెన్యూ ఆర్జనపైనా దృష్టి సారించామని మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.విజనరీ నేత చంద్రబాబు నేతృత్వంలో మన రాష్ట్రానికి ప్రత్యేకమైన ప్రాధాన్యతలను నిర్దేశించుకుని ముందుకు వెళ్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతీ ప్రభుత్వ పాలసీ, నిర్ణయం ప్రజలను ప్రభావితం చేస్తుందని, అందుకే అత్యంత భాధ్యతాయుతమైన పాలన అందిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో వివిధ అంశాలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతీ జిల్లా జీఎస్డీపీ లక్ష్యాలను చేరుకుని ప్రగతి సాధించాలన్నారు.ఇకఉపముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని ప్రశంసించారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని అడిగితే తన శాఖకు సమాచారం పంపి అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ.3.90 కోట్లు పవన్ మంజూరు చేయించారని తెలిపారు.

# బ్రాండ్ అంబాసిడర్లు

>> చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

**ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం.
విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్ల నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి" అని అన్నారు.

**పరిపాలనలో పవన్, లోకేష్ భేష్..**

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సిఎం అన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు.

**సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్..**

"సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**వేగంగా అనుమతులు మన లక్ష్యం..**

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపిబి ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సిఎం సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సిఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.

**పిపిపిలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు..**

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సిఎం స్పష్టత ఇచ్చారు. పిపిపి ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పిపిపి కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పిపిపి ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సిఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు.



బుధవారం పొగమంచుతో నిండిపోయిన ఢిల్లీ నగరం

# ఇక జిల్లాల పర్యటనకు ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇకపై జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు.ఈ విషయాన్ని ఆయననే స్వయంగా వెల్లడించారు. మూడు నెలల్లో పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు లక్ష్యంగా పనిచేయాలని సూచన చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏమాత్రం జాప్యం సహించేది లేదని,'జీరో టాలరెన్స్' విధానంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల పనితీరును పరిశీలించేందుకు జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని ఆయన హెచ్చరించారు. కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో విశ్లేషణ చేసి, పాలనను మెరుగుపరచాలన్నారు. గ్రీవెన్సులు తక్కువగా వస్తేనే పాలన బాగున్నట్లు లెక్క అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే త్రైమాసికానికి 'జీరో గ్రీవెన్సు'లను లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలను రాబోయే మూడు నెలల్లోగా పూర్తిగా శుభ్రపరిచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే జలవనరుల శాఖ వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నీటి భద్రత గురించి మాట్లాడుతున్న తరుణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండకూడదని చంద్రబాబు తేల్చిచెప్పారు .

# శ్రీచరణికి 2.5 కోట్ల నజరానా

>> నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత గ్రూప్1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలోని వీరపునాయునిపల్లె మండలం యర్రమల్లపల్లె గ్రామానికి చెందిన మహిళ క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణిది మధ్య తరగతి కుటుంబం. పల్లె నుంచి వచ్చినా క్రికెట్ అంటే అమితమైన ఇష్టం తనకి. నిజానికి తొలి రోజుల్లో అథ్లెట్, ఖోఖో, బ్యాడ్మింటన్ ఆడింది. ఆ తర్వాత ఆమె క్రికెట్ వైపు దృష్టి సారించింది. మొదట్లో తండ్రి ఒప్పుకోలేదు. అయినా ఆమె క్రికెట్ ఆడడం మానలేదు. గట్టిగా పట్టుబట్టి మరి నేర్చుకుంది. అబ్బాయిలతో కలిసి గల్లీ క్రికెట్ ఆడుతూ, డివివి మైదానంలో తన మామయ్య కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి సాధన చేసేది. ఈ ఏడాది ఏప్రిల్‌లో శ్రీలంకతో వన్డేతో శ్రీచరణి అరంగేట్రం చేసింది. ఆపై ఇంగ్లాండ్‌తో వన్డేలతో పాటు టి20ల్లోనుకూడా చోటు దక్కించుకుంది. వాటిల్లో తన ప్రదర్శనని చూసి సెలక్టర్లు మెచ్చారు. దాంతో వరల్డ్‌కప్ జట్టులో చోటు కల్పించారు.

# హాజ్ యాత్రికులకు లక్ష సాయం

>> నమోదు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక పర్యవేక్షణలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నారని హాజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హాసన్ బాషా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విజయవాడను అధికారిక ఎంబార్కేషన్ పాయింట్‌గా ఆమోదించడంతో ఈ సౌకర్యం సాధ్యమైంది. గత హాజ్‌లో విజయవాడను ఎంచుకున్న 72 మంది హాజీలకు కూడా లక్ష రూపాయలు అందజేశారు. ఈ నిర్ణయం ముస్లిం సోదరుల్లో ఆనందాన్ని నింపుతోంది. హాజ్ యాత్రికులు విజయవాడ సెంటర్‌ను ఎక్కువగా ఎంచుకోవాలని హాజ్ కమిటీ కోరుతోంది. ఇది రాష్ట్ర మైనారిటీ సంక్షేమంలో కీలక మైలురాయని బాషా చెప్పుకొచ్చారు.

# ఎన్‌కౌంటర్లపై హైకోర్టు విచారణ

>> యపడ్డారు. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్ధంగా జరగాల్సిన మెజిస్ట్రీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఎజి కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించింది.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌పై

# సిఎం చంద్రబాబు అసహనం

**విజయవాడ,డిసెంబరు 17.ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్ పై సీఎం చంద్రబాబు నాయుడు అసహనం వ్యక్తం చేసారు.. వారికి 74 శాతం మాత్రమే అటెండెన్స్ ఉండడంపై మండిపడ్డారు. దీనిని ఎవ్వరూ అలసుగా తీసుకోవడానికి వీలు లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ప్రతి ఒక్కరి అటెండెన్స్ తన వద్ద ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఒక గంట రాలేదు, ఒక రోజు రాలేదు.. అత్యవసరం అయితే ఓకే అని తెలిపారు.ఫీల్డ్ విజిట్‌కి వెళ్లితే ఆ విషయాన్ని ముందుగా కార్యాలయ సిబ్బందికి తెలియజేయాల్సి ఉందన్నారు. అలవాటుగా విధులకు రాకుండా ఎవరు ఉంటున్నారో వారిని గైడ్ చేయాల్సి ఉందని చెప్పారు. అప్పటికి వారు సెట్ కాకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని చెప్పారు. అలవాటుగా మారితే చూస్తే ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. వారి అటెండెన్స్‌ను పర్యవేక్షి ంచాలంటూ జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నాడు సమీక్ష జరిపారు. కొన్ని శాఖలు, కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం సరికాదని సీఎం చంద్రబాబు అన్నారు. ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన కేంద్ర నిధులను జనవరి 15వ తేదీ నాటికి ఖర్చు పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు.

# ఎసిబికి చిక్కిన విలేజ్ సర్వేయర్

**పుంగనూరు రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పుంగనూరు రూరల్ మండలంలోని మంగళం పంచాయతీకి చెందిన భూమి సర్వే కోసం లంచం తీసుకుంటూ విలేజ్ సర్వేయర్ శ్రీరాములు బుధవారం ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళం పంచాయతీకి చెందిన ఉమా శంకర్ తన భూమి సర్వేకోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే సర్వేయర్ శ్రీరాములు సర్వే సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి అంగీకరించి ఉమాశంకర్ బుధవారం అడ్వాన్స్ లంచం రూ 20వేలు ఇవ్వడానికి సిద్ధం చేసుకుని ఎసిబి అధికారులకు సమాచారం ఇచ్చారు. రెవెన్యూ కార్యాలయంలోనే విలేజ్ సర్వేయర్‌కు డబ్బు లంచం ఇచ్చే సమయంలో ఎసిబి అధికారులు ప్రవేశించి ప్రత్యక్షంగా పట్టుకున్నారు. ప్రభుత్వాలు మారినా లంచాల వ్యవహారం పుంగ నూరులో మారలేదనడానికి ఈ సంఘటన ప్రత్యక్ష ఉదాహరణ. పట్టుబడిన విలేజ్ సర్వేయర్‌ను అధికారులు నెల్లూరు కోర్టుకు తరలించారు.

# హిజాబ్ వివాదంపై యుపి మంత్రి దుమారం!

**పాట్నా, డిసెంబరు 17:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక మహిళా డాక్టర్ హిజాబ్‌ను తొలగించిన ఉదంతం దేశ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఈ ఘటనను సమర్థిస్తూ ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ మంత్రి సంజయ్ నిషాద్ చేసిన అత్యంత వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు మరింత ఆజ్యం పోశాయి. నితీష్ కుమార్ చర్యను వెనకేసుకొస్తూ ఆయన చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు, మహిళా సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నాయి. పాట్నాలో జరిగిన ఒక ప్రభుత్వ కార్యక్రమంలో నితీష్‌కుమార్ నూతనంగా ఎంపికైన ఆయుష్ వైద్యులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో నుస్రత్ పర్వీన్ అనే మహిళా డాక్టర్ వేదికపైకి రాగా ఆమె ధరించిన హిజాబ్‌ను చూసిన నితీష్ కుమార్ ఏమిటిది అన్నట్లుగా సైగ చేశారు. ఆమె స్పందించేలోపే ఆయనే స్వయంగా ఆమె హిజాబ్‌ను కిందకు లాగి ముఖం కనిపించేలా చేశారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నితీష్ కుమార్ మానసిక స్థితిపై ప్రతిపక్షాలు ప్రశ్నలు కురిపించాయి.

# అన్నీ ఇక ఇ-ఫైళ్లే..

>> అవసరం ఎంతమాత్రం లేదని భాస్కర్ కాటంనేని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతి సర్టిఫికెట్‌ను బ్లాక్ చైన్ టెక్నాలజీతో తనిఖీ చేసి డిజీవెరిఫైలో పెట్టామన్నారు. ప్రజలైనా, అభ్యర్థులైన అప్‌లోడు చేసిన తమ సర్టిఫికెట్లను అధికారులు అప్పటికప్పుడే డిజీవెరిఫైలో బ్లాక్ చైన్ టెక్నాలజీలో సులభంగా తనిఖీ చేసుకోవచ్చని చెప్పారు. ప్రధానంగా ఏపీపీఎస్సీ, సంక్షేమ శాఖలు దీన్ని విస్తృతంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ప్రతి సారీ సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులు, ప్రజలు ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పాత మార్కుల జాబితాలను కూడా ఇప్పుడు స్కాన్ చేసి డిజిటలీకరణ చేస్తున్నామని చెప్పారు.

**డేటా లేక్ సిద్ధం..**

ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మరింత సులభతరం చేసుకోవడానికి వీలుగా ప్రస్తుతం తాము 98 యూస్ కేసెస్ రూపొందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో రోజువారి పాలనకు సంబంధించి పలు సమస్యలను ఎదుర్కొంటుంటారని క్షేత్రస్థాయిలో రోజువారీ పాలన మరింత సులభతరం చేసేలా ఎలాంటి యూస్ కేసెస్ అవసరమని భావిస్తున్నారో ఆర్టీజీఎస్‌కు తెలియజేస్తే తాము ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. అలాగే అవేర్‌ను ఇప్పుడు రియల్ టైమ్‌లో లైవ్‌లో ఉంచామని తెలిపారు. దీన్ని జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిశీలించాలని, తమ తమ జిల్లాలో భూగర్భజలాల నుంచి నీటి లభ్యత, వాతావరణం మార్పులు, సాయిల్ హెల్త్, తదితర అన్ని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని తదనుగుణంగా వ్యవహరించాలని కోరారు.

# రాష్ట్రంలో 3వేల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

## విద్యార్థులందరికీ సకాలంలో హెల్త్ చెకప్‌లు చేయండి: కలెక్టర్లకు సూచించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** డ్వాక్రా గ్రూపుల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కనీసం రూ.లక్ష కోట్ల మేర పెట్టుబడులు రావాలన్నారు.రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారం అయితే... 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి అన్నారు. దావోస్‌కు వెళ్లేముందుగా 538 ఎంఒయూలు, రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్ ప్రాసెస్ మొదలు కావాలి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కులు వస్తాయి.మంత్రులు, కలెక్టర్లు సంయుక్తంగా ఈ ప్రాజెక్టులను లాంచ్ చేసేలా కృషి చేయాలి అన్నారు. ఈ ప్రాజెక్టులన్నిటికీ భూసేకరణ అత్యంత కీలకం... మేం ప్రభుత్వంలో ఉండగా ఎప్పుడూ భూవివాదాలు రాలేదు. భూములిచ్చే వారు కూడా సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. సేవల రంగం కూడా మరింతగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. చాలా ప్రాంతాల్లో పర్యాటకం అభివృద్ధి చెందాలంటే హోటళ్లు కూడా పెద్ద ఎత్తున నిర్మితం కావాలన్నారు. గిగ్ వర్కర్ల కోసం వర్క్ ఫ్రమ్ హోం సదుపాయాలు కల్పించేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగాల కల్పన ఎలా చేయగలం అనే అంశంపై యాక్షన్ ప్లాన్ చేయండి... ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభిసీతారామయ్య స్మారకానికి మచిలీపట్నంలో 2 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు సమీపంలోనే టౌన్ షిప్ అభివృద్ధి చేయండి.ఇక సూపర్ సిక్స్, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి ఓ క్యాలెండర్ రూపొందించాలి. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలు సంతృప్తి చెందాలి. పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతోన్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయండి. హాస్టళ్లలో విద్యార్థులకు ఏం జరిగినా ముందు సస్పెండ్ చేస్తాను,ఆ తర్వాత మాట్లాడతాను. జిల్లా కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లలో నిద్రచేయాలి. విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ చేయండి. రక్త హీనత సహా వేర్వేరు ఇబ్బందులు గుర్తించండి. 7,8,9,10, ఇంటర్ విద్యార్థులకు వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా యోగా, ధ్యానం వంటి వాటిని అమలు చేయండి. పాఠశాలల్లో క్రీడలు తప్పనిసరి. రోజూవారిని ఆడించేలా చర్యలు తీసుకోవాలి. గిరిజన విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికయ్యారు. సంక్షేమ శాఖల ద్వారా వెనుకబడిన విద్యా ర్థుల కెరీర్ ప్లానింగ్ చేస్తే విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. ఏజెన్సీలోని ఆర్గానిక్ ఉత్పత్తులను ఫుడ్ పార్కు ద్వారా ప్రాసెసింగ్ చేసి ఇతర మార్కెట్లకు తరలించేలా చూడండి. గిరిజన కార్పోరేషన్ ద్వారా కొన్ని హోటళ్లు కట్టి.. వాటి మెయింటెనెన్సును కార్పోరేట్లకు ఇస్తే పర్యాటకులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశంఉంటుంది. ప్రకృతితో మమేకం కావడానికి గిరిజన సంప్రదాయా లను చూసేందుకు పర్యాటకం పెరిగే అవకాశం. బ్రాహ్మణ కార్పోరేషన్ లోనూ మంచి ప్రయోగం చేశారు. ప్రభుత్వ నిధులతో పాటు కమ్యూనిటీ నిధులతో ఆదుకునే ప్రయత్నంచేశారు. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్ప త్తుల మార్కెటింగ్ పెద్ద ఎత్తున జరగాలి. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రాసెసింగ్, మార్కెటింగ్ కోసం 250 ఎకరాలను కేటాయిస్తాం... ఇది ఫుడ్ పార్కుగా అభివృద్ధి కావాలి. పీ4 కింద సంక్షేమ హాస్టళ్లను ఆడాప్ట్ చేసుకునే అంశాన్ని పరిశీలించండి అని ఆదేశించారు.

# భారత్, ఒమన్ మధ్య 7 దశాబ్దాల బంధం

>> వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, రక్షణరంగం, భద్రత, టెక్నాలజీ, వ్యవసాయం, సాంస్కృతికరంగాల్లో పరస్పరసహకారం వంటివాటిపై ఇరువురునేతలు విస్తృత చర్చలుజరిపారు. మూడుదేశాలపర్యటనల్లో ప్రధానిమోడీ జోర్డాన్, ఇథియోపియాల్లో తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని గల్ఫ్‌దేశం ఓమన్‌కు చేరారు. ఓమన్ డిప్యూటి ప్రధాని రక్షణ మంత్రి సయ్యిద్ షిహాబ్ బిన్ తారిక్ అల్‌సైద్ ప్రధానిని సాదరంగా స్వాగతం పలికి తోడ్కొనివెళ్లారు. మస్కట్‌ఎయిర్‌పోర్టులోనే ప్రధానిమోడీ గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా మోడీ తన సోషల్‌మీడియాలో భారత్‌లో చరిత్రాత్మక సంబంధాలు కలిగి ఉన్న గల్ఫ్‌దేశంలో పర్యటించడం ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొంటూ రెండుదేశాల భాగస్వామ్యం సరికొత్త దిశలను నిర్దేశిస్తుందని ఆకాంక్షను వ్యక్తంచేసారు. భారత్ ఓమన్ వ్యూహాత్మక భాగస్వామ్యంలోభాగంగానే ప్రధానిమోడీ ఓమన్‌లో రెండోసారి పర్యటించారు. 2023 డిసెంబరులోనే ఓమన్ సుల్తాన్ హైథమ్‌బిన్ తారిక్ పర్యటనలోనే ప్రధానిమోడీని తమ దేశ పర్యటనకు రావాలని ఆహ్వానించారు. ఓమన్‌లోనే భారత సంతతికి చెందిన కుటుంబాలను కూడా కలుసుకుని వారినుద్దేశించి ప్రసంగిస్తారు. విదేశాల్లో ఉన్న భారత సంతతి కుటుంబాలే మన దేశానికి బ్రాండ్ అంబాసిడర్లు అని భారత అభివృద్ధిని తమ దేశాల్లో వివరించి చాటిచెప్పాలని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రగతిని ప్రపంచం దశదిశాల వ్యాప్తిచేసేందుకు ప్రవాసభారతీయులే కీలకమని అన్నారు. భారత్‌లో ఓమన్ రాయబారి షేక్ హామైద్ బిన్ అలీబిన్‌సుల్తాన్ ఆల్‌మణి మోడీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను కీలక మైలురాయికి చేర్చిందని, రెండుదేశాలమధ్య దౌత్యబంధాలు 70 సంవత్స రాలు పూర్తిచేసుకోవడం చరిత్రాత్మకమని రాయబారి పేర్కొన్నారు. మస్కట్ ఎయిర్‌పోర్టులో ప్రధానిమోడీకి ప్రవాసభారతీయులు ఘనస్వాగతం పలికారు. మోడీ మోడీ అంటూ నినాదాలుచేయడంతోపాటు భారత్‌మాతాకి జై, వందే మాతరం అంటూ నినాదాలతో హోరెత్తించారు. అంతకుముందు ఇథియోపియా పర్యటనలో ప్రధానిమోడీ పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగించడంతో పాటు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ఎయిర్‌పోర్టులో ప్రధానిమోడీని రిసీవ్‌చేసుకోవడంతో పాటు ఎయిర్‌పోర్టుకు మోడీని ఇథియో పియా ప్రధాని ఇలియాస్‌అబ్బీ అలి స్వయంగా కారు నడుపుకుంటూ తోడ్కొని వెళ్లి వీడ్కోలు పలికారు.

## వారం - వర్జ్యం

18-12-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
చతుర్దశి తె.4.59
అనూరాధ రా.8.05, మూల కార్తె
వర్జ్యం : రా.2.20-తె.4.07
దు.ఉ.10.13-10.58
2) మ.2.40-3.25
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** క్రీడలయందు ఆసక్తి కలిగి వుంటారు. బాధ్యతలు సక్రమంగా నిర్వ హిస్తారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది.

**వృషభం:** సంఘంలో గుర్తింపు కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. ప్రయాణాలు. మిత్రుల కలయికతో విందు, వినోదాలు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కొనసాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. మొండి బాకీలు వసూలవుతాయి.స్వల్ప ధనలాభం పొందుతారు.

**సింహం:** అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్త్ర లాభం.

**కన్య :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** చిన్ననాటి మిత్రుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.ప్రయాణాలు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. నూతన కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సకాలంలో ఋణాలు తీరుతాయి.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి.

**కుంభం:** చేపట్టిన పనులు సవ్యంగా పూర్తి చేస్తారు. నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం:** కొన్ని విషయాలలో పట్టిందల్లా బంగారంగా ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎఎన్నార్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు రూ.2 కోట్ల విరాళం : నాగార్జున

**గుడివాడ,డిసెంబరు 17,ప్రభాతవార్త:** తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) చదువుకోక పోయినా వేల మందికి బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు కృషి చేశారని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున అన్నారు. కృష్ణాజిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కళాశాలలో రూసా భవనాన్ని నాగార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959లో కళాశాలకు ఏఎన్నార్ రూ.లక్ష విరాళం అందించారన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం తమ కుటుంబం తరపున రూ.2 కోట్ల విరాళం అందిస్తున్నట్లు నాగార్జున ప్రకటించారు. మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని చెప్పారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంఎల్‌ఏ వెనిగండ్ల రాము పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ లోగో జాకెట్ ఆవిష్కరణ

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరిట జరుగుతున్న కార్యక్రమంలోస్వర్ణోత్సవ లోగో జాకెట్‌ను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షుబ్లీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖిఉర్దూ వారోత్సవాలఖిలో భాగంగా ఇబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ అధికారులు, పాల్గొన్నారు.

## సిబిఐ పేరుతో సీనియర్ సిటిజన్‌కు బెదిరింపులు

### ఎస్‌బిఐ అప్రమత్తతో తప్పిన సైబర్‌మోసం

**తిరుపతి,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ సిటిజన్‌ను లక్ష్యంగా చేసుకుని సైబర్‌మోసగాళ్ళు నకిలీ సిబిఐ అధికారి పేరుతో బెదిరింపులకు పాల్పడ్డారు. అతను వెంటనే ఎస్‌బిఐ అధికారులను కలిసి తెలియజేయడంతో అప్రమత్తమైన బ్యాంకు సిబ్బంది వల్ల భారీ సైబర్‌మోసం తప్పింది. తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో (66)సంవత్సరాల విశ్రాంత ఉద్యోగికి ఒక వ్యక్తి ఫోన్‌చేసి, సిబిఐ అదికారి పేరుతో పరిచయం చేసుకున్నాడు. ఫిర్యాదిదారి ఫోన్‌నంబర్ ద్వారా మహిళలకు అనుచిత మెసేజ్‌లు పంపించారని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిందని భయపెట్టాడు. వెంటనే బెంగుళూరుకు రావాలని ఒత్తిడిచేశాడు. యధాతథంగా ఇంట్లో ఎవరికీ చెప్పకూడదని, గదిలోకి వెళ్ళి లాక్‌చేసుకుని మాట్లాడాలని బెదిరించాడు. దీనిపై ఫిర్యాదిదారుడు ఇప్పటికే 40లక్షలు రూపాయలు వివిధ సైబర్‌నేరగాళ్ళ ఖాతాల్లో జమచేశాడు. అనంతరం మరింత మొత్తాన్ని ఆర్‌టిజిఎస్ ద్వారా పంపేందుకు ఇస్కాన్ శాఖను సంప్రదించాడు. అంత పెద్దమొత్తాన్ని ఇతర రాష్ట్రాల్లోని ఖాతాలకు పంపేందుకు కారణాలను అనుమానంపై ఎస్‌బిఐ శాఖ సిబ్బంది లీలాకృష్ణ, కృష్ణారెడ్డి ఆరా తీశారు. చివరకు ఇది గ్రహించిన బ్యాంకు అధికారులు వెంటనే లావాదేవీలు నిలిపివేసి సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. దీనిపై జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఆదేశాలివ్వడంతో సమయస్ఫూర్తితో డిజిటల్ అరెస్ట్ నకిలీదని, ఎలాంటి యాప్‌లకు, బెదిరింపుకాల్స్‌కు భయపడకూడదని తెలిపారు. దీంతో నగదు భద్రమైంది.

# తిరుపతి,తిరుచానూరు ఆలయాల్లో సేవలపై భక్తుల అభిప్రాయాలు!

### - సూచనలకు అనుగుణంగా మరింత మెరుగ్గా నిర్వహణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుండి తిరుమలేశుని దర్శనానికి వస్తున్న అశేష సంఖ్యలో భక్తులు వారి యాత్రలో తొలుత తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయాన్ని, తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయాన్ని సందర్శిస్తున్నారు. తిరుచానూరులో కొలువైన దేవేరి,శ్రీవారి పట్టపురాణి శ్రీపద్మావతిఅమ్మవారిని రోజువారీగా పదివేలమందికిపైగా భక్తులు దర్శించుకుంటున్నారు. మరీ శుక్ర,శని,ఆదివారాల్లో ఈ సంఖ్య మరింతగా పెరుగుతుంది. అలాగే వేంకటేశ్వరస్వామికి అన్నగా పిలువబడే తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయాన్ని కూడా భక్తులు రోజువారీగా ఐదారువేలమంది వరకు దర్శించుకుంటున్నారు. వీరందరికీ ఉదయం నుండి రాత్రి 9గంటల వరకు నిరంతరాయంగా అమ్మవారి, స్వామివారి మూలవిరాట్టు దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలను కొంతవరకు పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఆలయాలకు అనుబంధంగా మధ్యాహ్నం ఉచిత అన్నప్రసాదం అందిస్తున్నారు. ఇప్పుడు ఈ సేవలపై భక్తుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఆలయంలోపల దర్శన విధానం, ప్రసాదాల వితరణ ,ఇంకా మెరుగైన దర్శనం చేయించడానికి సలహాలు సూచనలు తీసుకోవాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే కలియుగవైకుంఠం తిరుమలలో ఈ తరహాలో భక్తుల నుండి పలురకాల అభిప్రాయాలు సేకరణ చేయడం, వాటిద్వారా విలువైన సమాచారంతో మెరుగైన సేవలందించేలా చూడటంభక్తులు హర్షం వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. తిరుమలేగాక టిటిడి ప్రధాన స్థానిక ఆలయాలు తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయాల వద్ద కూడా ఇదే తరహాలో భక్తులకు సేవలను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి విలువైన అభిప్రాయాలను భక్తుల నుండే టిటిడి సేకరించాలని సూచించారు. వివిధ రకాల అభిప్రాయ సేకరణ సర్వేలను టిటిడి ఇందుకు సన్నద్ధమవుతోంది. ఆయా ఆలయాల్లో సేవలందించే శ్రీవారిసేవకులు ఆలయం ముందు, ఆలయం పరిసరాల్లో, అన్నప్రసాదం కాంప్లెక్స్, ప్రసాదాల కౌంటర్‌ల వద్ద అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. టిటిడి ఐవిఆర్ఎస్, వాట్సాప్,శ్రీవారిసేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది. దర్శనం బాగా జరిగిందా,ప్రసాదాల నాణ్యత, ఇతరత్రా సేవలపై శ్రీవారిసేవకులు భక్తులను అడిగి వారినుండి అభిప్రాయం తీసుకోనున్నారు. భక్తులు కూడా స్వేచ్ఛగా వారి అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలగనుంది. భక్తులు ఈ విధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు, సలహాలు ఇస్తే టిటిడి ఉద్యోగులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించేలా మారనుంది.త

# ప్రైవేట్ హోటల్‌కు టిటిడి స్థలం ధారాదత్తం మంచిదికాదు

### - టిటిడి మాజీ ఛైర్మన్ భూమన ఆగ్రహం

**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలను ఆనుకునే ఉన్న టిటిడి స్థలాన్ని ఓ ప్రైవేట్ హోటల్‌కు 20ఎకరాలు ధారాదత్తం చేయడం మంచిదికాదని టిటిడి మాజీ ఛైర్మన్, వైసిపి ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. టిటిడి స్థలం గజం 49వేల రూపాయలని, ఎకరాకు 29కోట్ల రూపాయలు విలువచేసే 20 ఎకరాలు 460 కోట్లరూపాయలు విలువైన భూములను చంద్రబాబు దోచిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలిపిరికి అత్యంత సమీపంలో ఈ భూములను టిటిడి పర్యాటకశాఖ నుండి తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తూ బుధవారం ఉదయం అక్కడ జరుగుతున్న పనులను భూమన కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. పర్యాటకశాఖ భూమి తీసుకుని టిటిడి ఒబెరాయ్ గ్రూప్‌కు కట్టబెట్టడం దారుణమన్నారు. ఈ విషయంపై ఈనెల 11వతేదీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుని 13వతేదీ జిఒ ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. పర్యాటకస్థలం ఎకరా 90లక్షలు రూపాయలు మార్కెట్ విలువ ఉంటే టిటిడి గజం 49వేల రూపాయలకు ఎకరాలకు 29కోట్ల విలువచేసే 20 ఎకరాలు 460కోట్లకే దోచిపెట్టారని ఆరోపించారు. బహిరంగ మార్కెట్లో దీనివిలువ మూడుకోట్ల రూపాయలు ఉంటుందని భూమన తెలిపారు. కోహినూర్ వజ్రంకంటే ఎక్కువ ధర టిటిడి స్థలమని, దీనికి విలువ కట్టలేమన్నారు. పర్యాటకశాఖ నుండి టిటిడి తీసుకున్న స్థలం విలువ 18కోట్ల రూపాయలు మాత్రమేనని అయితే అంత విలువైన భూములను ఒబెరాయ్ పేరువారొచ్చుకున్న మాత్రాన ఎలా కట్టబెడతారని ప్రశ్నించారు. అలిపిరి వద్ద అనుమతులు లేకుండా అక్కడ పనులు జరుగుతున్నాయని, ఎర్రచందనం వృక్షాలను కూడా నరికివేస్తున్నారని, ఆ దుంగలు ఏమయ్యాయని కరుణాకర్‌రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎకోసెన్సిటివ్ జోన్‌పరిధిలో ఈ భూమి ఉందని, రెవెన్యూస్థలాలు ఇచ్చే అవకాశం ఉన్నా టిటిడి స్థలం ఎందుకు ఇవ్వాలని దుయ్యబట్టారు. వేంకటేశ్వరస్వామి స్థలం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆయన ఆందోళన చెందారు. ప్రత్యేక అగ్రిమెంట్ వెనుక అవినీతి దాగి ఉందన్నారు.

ఈ విషయంపై డిసిఎం పవన్‌కల్యాణ్ కూడా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వామీజీలు, పీఠాదిపతులు దీనిపై స్పందించాలని,పోరాటం చేయాలని అన్నారు. ప్రైవేట్ హోటల్‌కు స్థలం ఇవ్వడం వల్ల టిటిడికి వచ్చిన ఆదాయం ఏమిటని, దీని వల్ల రూపాయి కూడా ఆదాయంలేదన్నారు. రెండుకోట్ల రూపాయలు భవనం ఫీజు మాఫీ చేశారని, 26కోట్ల రూపాయలు స్టాంప్ డ్యూటీ మాఫీచేసేశారని మండిపడ్డారు.వంద గదులు ఒబేరాయల్ హోటల్ వస్తే 1,500మందికి ఉద్యోగాలు ఎలా వస్తాయని ఆయన అనుమానం వెలిబుచ్చారు. తిరుమల పరకామణి దొంగతనం కంటే ఇదీ పెద్ద దోపిడీ వ్యవహారమని ఆయన మండిపడ్డారు.టిటిడి స్థలం ధారాదత్తం చేయడం వల్ల ఎవరికి లాభమని సూటిగా ప్రశ్నించారు.వందగదులు ఉంటే ఆ సంస్థ 1,500మందికి ఉద్యోగాలు ఎలా ఇస్తుందని అన్నారు. బుధవారం ఉదయం ఆ స్థలాన్ని భూమన పరిశీలించారు. ఈనెల 5వతేదీ రిజిస్ట్రేషన్ చేసినా ఆన్‌లైన్‌లో చూపడం లేదన్నారు.



# పట్టు రైతులకు అండగా ప్రభుత్వం

### - పెండింగ్ స్టేట్ షేర్ నిధుల విడుదలతో పట్టు పరిశ్రమకు ప్రయోజనం : వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పట్టు రైతుల పక్షాన అండగా నిలిచి, గత ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ సహాయం అందక, నిరక్ష్యం పాలైన పట్టు రైతులకు పెండింగ్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సిల్క్ సమగ్ర-2 పథకం కింద 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబంధించిన వివిధ పథకాల కోసం పట్టు పరిశ్రమల శాఖకు రాష్ట్ర వాటా (మ్యాచింగ్ స్టేట్ షేర్)గా రూ.14 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మొత్తంలో నుంచి రూ.13.75 కోట్లకు సంబంధించిన బిల్లులు గుంటూరు పే అండ్ అకౌంట్స్ కార్యాలయానికి సమర్పించగా, లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. 2021-22 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న స్టేట్ షేర్ నిధులను క్లియర్ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం తమదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 13,663 మంది సిల్క్ రైతులు లబ్ధి పొందారని, మల్బరీ తోటల అభివృద్ధి, పట్టు పురుగుల పెంపక షెడ్లు, కిసాన్ నర్సరీలు, డిస్‌ఇన్‌ఫెక్టెంట్లు, రేరింగ్ పరికరాల సరఫరా, ట్విస్టింగ్ యూనిట్లు, బేసిన్ మోంటెడ్ రీలింగ్ యూనిట్లు, ఐఆర్ఎం కార్యక్రమాలు, ప్రైవేట్ గ్రైనేజ్‌ల ఏర్పాటు వంటి అనేక భాగాల కింద వ్యయం చేసినట్లు తెలిపారు. సకాలంలో నిధుల విడుదలతో పట్టు పరిశ్రమ రంగానికి కొత్త ఉత్సాహం లభించిందని, సిల్క్ రైతుల ఆదయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పట్టు రైతులకు, పట్టు రీలర్లకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విశ్వవల్లభతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి సోదే వరదరాజమఠం పీఠాధిపతి విశ్వవల్లభతీర్థస్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. మహాద్వారం నుండి లోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ సింఘాల్ ,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు సకల ఏర్పాట్లు

### - స్వామివారి దర్శన సౌకర్యాలు బావున్నాయి : మంత్రి సవిత



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి దర్శనాలతో బాటు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు తిరుమలలో సకల ఏర్పాట్లు చేస్తుండటం అభినందనీయమని రాష్ట్రమంత్రి సవిత అన్నారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు మెరుగపడ్డాయని, వసతి నుండి దర్శనం,చివరకు అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత బావుందని ఆమె అభినందించారు. తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం విధానం,ఇతరసేవలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు భక్తులకు మెరుగైన సేవలు, సౌకర్యాలపై కల్పనపై కృషి చేయడం అభినందనీయమన్నారు. బుధవారం ఉదయం ఆమె తిరుమలకు చేరుకుని నైవేద్యవిరామ సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదాశీర్వచనం తరువాత శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వంస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్ధించినట్లు సినీ ప్రముఖులు తెలిపారు.బుధవారం ఉదయం సినీ నటులు స్వాతిదీక్షిత్, ప్రణవిమనుకొండ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడికి వెర్టైస్ సంస్థ రూ.1.20కోట్లు విలువైన బ్లేడ్లు విరాళం



**తిరుమల,డిసెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామస్మరణతో తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పించుకునే భక్తులకు అవసరమైన బ్లేడ్లును వెర్టైస్‌సంస్థ 1.20కోట్ల రూపాయలు విలువైన బ్లేడ్లను విరాళంగా అందించింది. తిరుమలలో ప్రధాన కల్యాణకట్టతోబాటు మరో పన్నెండువరకు ఉన్న మినీకల్యాణకట్టల్లో భక్తులకు తలనీలాలు తీసేందుకు బ్లేడ్లు అవసరమవుతున్నాయి. ఈ బ్లేడ్లను తయారీసంస్థ వర్టైస్ డైరెక్టర్ బొడ్డుపల్లి శ్రీధర్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఒక సంవత్సర కాలానికి అవసరమైన సిల్వర్‌మ్యాక్స్ సగం బ్లేడ్లను టిటిడికి విరాళమిచ్చారు. తిరుమలలో రోజుకు సుమారు 40వేల వరకు బ్లేడ్లును కల్యాణకట్టల్లో వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఏడాదికి టిటిడి 1.16కోట్లు రూపాయలు ఖర్చుచేస్తోంది. ఇప్పుడు వీటిని విరాళంగా అందించడంతో పెద్దమొత్తంలో ఆదాయం చేకూరింది. ఆ సంస్థ గత పదేళ్ళుగా బ్లేడ్లను తయారుచేస్తోందని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. రోజుకు 50లక్షల బ్లేడ్లు తయారీసామర్థ్యం ఉన్న ఏకైక సంస్థ వర్టిస్ అన్నారు. శ్రీవారి భక్తులకు సేవచేసే అదృష్టం టిటిడి ఛైర్మన్ ద్వారా కలగడం చాలా ఆనందంగా ఉందని శ్రీధర్ తెలిపారు. తొలిసారిగా ఎవరి దగ్గర లేని విధంగా సింగిల్ బ్లేడ్‌ను టిటిడికి విరాళంగా అందించామన్నారు. తమ సంస్థ తయారుచేసిన బ్లేడ్లకు యూరఫ్,అమెరికాతోసహా 52దేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. 7ఓక్లాక్ సంస్థ బ్లేడ్లను కూడా తామే ఉత్పత్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సింగిల్ బ్లేడ్‌ల వినియోగం విరివిగా జరుగుతుందన్నారు. తిరుమలలో కల్యాణకట్టలో భక్తులకు తలనీలాలు తీసేందుకు హాఫ్‌బ్లేడ్ ను క్షురకులు చాలా సులభంగా ఉపయోగించేలా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో స్వామివారి ఆశీస్సులతో దేవునికి సేవచేసే అవకాశం కలుగుతుందని బొడ్డుపల్లి శ్రీధర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాతను టిటిడి ఛైర్మన్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# అనాధ శరణాలయ నిర్వాహకుడి దాష్టీకం

### - విద్యార్థి చేయి గాయపరిచిన వైనం



**చౌడేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త** అనాధ పిల్లలే కదా అడిగేవారెవరులే అనుకొన్నాడా నిర్వాహకుడు...అన్యం పుణ్యం తెలియని బాలుడిని చితకబాది అరచెయ్యిని పగులగొట్టేశాడు...ఇంకేమి చేస్తాడో అన్న భయంతో వేసుకొన్న నిక్కరుతోనే సొంత గ్రామానికి చేరుకున్నాడా బాలుడు...బాలుడి కథనం మేరకు...చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పుదిపట్లలో సంజోత్ అనే ఆశ్రమాన్ని నిరంజన్‌రెడ్డి అనే అతను నడుపుతున్నాడు. కుటుంబంలోని తల్లిదండ్రులు, ఎవరో ఒకరిని కోల్పోయిన వ్యక్తుల పిల్లలు, చదువుకొనే స్థోమత లేని పిల్లలు ఈ ఆశ్రమంలోకి చేరదీస్తున్నారు. ఈక్రమంలో చిత్తూరు సంతపేటకు చెందిన ప్రకాష్ కుమారుడు ఆదిత్య(13) ఇదే ఆశ్రమంలో వున్నాడు. ఇక్కడే వుంటూ పుదిపట్ల ఉన్నతపాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గత రెండు రోజులుగా బాలుడు పాఠశాలకు రాకపోవడంతో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆరా తీసింది. నిర్వాహకుడు నిరంజన్‌రెడ్డిని విచారించే ప్రయత్నం చేయగా అతని నుంచి దురుసుగా సమాధానం రావడంతో జరిగిన ఉదంతం బయటకు వచ్చింది. ఆశ్రమంలో అనాధ పిల్లలచేత పశువులు, కోళ్ళను మేపించడం, వాటి వ్యర్థ పదార్థాలను ఊడిపించడం వంటి కార్యక్రమాలను చేయిస్తున్నాడనీ, పిల్లలు ఒప్పుకోకుంటే దారుణంగా బాదుతున్నాడని ఆదిత్య సామాజిక మాధ్యమం ద్వారా వివరించాడు. తనను కోళ్ళవ్యర్థ పదార్థాలు తీయలేదని చితకొట్టాడనీ, చెయ్యి అడ్డు పెడితే పగిలేలా ఇనుప ఊచతో కొట్టగా భరించలేక పారిపోయి వచ్చేశానని మాధ్యమంలో తెలిపాడు. తాను వేసుకొన్న నిక్కరుతోనే సొంత గ్రామానికి చేరుకొన్నానని తెలిపాడు.

తనతోపాటు అక్కడున్న పిల్లలకు ఇదే పరిస్థితి వుందనీ, వారందరినీ ఆదుకోవాలని వాట్సాఫ్ ద్వారా సమాచారాన్ని వ్యక్త పరచాడు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గంజాయి రవాణా కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ విద్యాసాగర్

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**గన్నవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** కారులో గంజాయిని తరలిస్తున్న ఓవ్యక్తిని గన్నవరం పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 112 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మచిలీపట్నంలో బుధవారం ఉదయం మీడియాకు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల మేరకు గన్నవరం ఎస్ఐ శ్రీధర్ సిబ్బందితో కలసి మంగళవారం సాయంత్రం గన్నవరం సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈక్రమంలో ఓకారును తనిఖీ చేయగా కారులో రూ.5.60లక్షల విలువచేసే 112 కేజీల గంజాయి కేజి ప్యాకెట్లలో లభ్యం అయ్యిందన్నారు, కారులో గంజాయిని తరలిస్తున్న మహారాష్ట్రలోని పూణేకి చెందిన దీపక్ తుపే(39)ని అదుపులోకి తీసుకుని విచారించగా ఈగంజాయిని పూణేకు చెందిన వైష్ణవి లవన్ కోసం ఒరిస్సాలోని బలంగీర్‌కు చెందిన రాజ్‌కుమార్, సురాన్‌కర్ణల వద్ద కొనుగోలు చేసి పూణేకు తరలిస్తున్నట్లు వెల్లడించాడని ఎస్పీ తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి గంజాయి రవాణాకు వినియోగించిన కారును పోలీసులు సీజ్‌చేసినట్లు వివరించారు. గంజాయి పట్టుకున్న గన్నవరం ఎస్ఐని, సిబ్బందిని ఈసందర్భంగా ఎస్పీ అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనపై ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని, గంజాయి వినియోగించినా, రవాణా చేసినా చట్టప్రకారం శిక్షలు తప్పవని హెచ్చరించారు. డబ్బు సంపాదన కోసం అక్రమమార్గాల్లో పయనించి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. గ ంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని రవాణా చేసేవారిని, విక్రయించేవారిని, వినియోగించేవారిని వదలిపెట్టే ప్రశ్నేలేదని తేల్చిచెప్పారు. గంజాయి సమాచారాన్ని 1972 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలియచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి.నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి.సత్యన్నారాయణ, గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు, గన్నవరం సిఐ బి.వి.శివప్రసాద్, ఈగల్‌టీం సిఐ యం.రవీంద్ర, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పోలీస్ విభాగం
టెండర్ ప్రకటన
C.No.2790-A/SS/GHs/AP/2025-26, తేది: 16 డిసెంబర్, 2025
గ్రేహౌండ్స్‌చే వినియోగం నిమిత్తం డ్రై రేషన్ ఐటమ్‌ల సరఫరాకు అధీకృత డీలర్‌లు మరియు ఏజెన్సీల నుండి టెండర్లు కోరబడుతున్నవి. ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ అనగా www.eprocurement.gov.in నుండి 18.12.2025 (ఉ.11.00 గం.) నుండి 29.12.2025 (మ.02.00 గం.) వరకు టెండర్ దరఖాస్తు డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. సం/- IGP ఆపరేషన్స్, గ్రేహౌండ్స్, AP
DIPR.No.18436/CL/Advt/1/1/2022-23, తేది: 17.12.2025

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ
(విద్యా మంత్రిత్వ శాఖ అధీనం క్రింద స్వతంత్ర సంస్థ
(శిక్షా మంత్రాలయ) భారత ప్రభుత్వం)
ప్లాట్ నం.FA7, జోన్ P1, GT కర్నాల్ రోడ్, ఢిల్లీ-110036, ఇండియా
టెలి: +9111-33861000, 1001 / వెబ్‌సైట్: www.nitdelhi.ac.in
F.No: NITD/01/Admn/628/2025-26 తేది: 17.12.2025
ప్రకటన నం.: 21 / 2025
ఫెకల్టీ స్థానాల యొక్క నియామకం
NIT ఢిల్లీ యొక్క వివిధ విభాగాలలో వేర్వేరు పే లెవెల్స్ వద్ద ఫెకల్టీ స్థానాల నియామకానికి భారతీయ పౌరుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. భారత ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం రిజర్వేషన్‌లు వర్తింపబడతాయి.
అర్హతా ప్రమాణం, విభాగాల వారీ ఖాళీలు, పే లెవెల్స్ సంబంధిత సవివర సమాచారం మరియు ఇతర సంబంధిత సూచనలు సంస్థ యొక్క అధికారయుత వెబ్‌సైట్: www.nitdelhi.ac.in పై అందుబాటులో ఉన్నాయి.
- ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ 17.12.2025 నుండి 07.01.2026 వరకు తెరచి ఉంచబడుతుంది.
- సక్రమంగా నింపబడిన హార్డ్ కాపీ మరియు సంతకం పెట్టబడిన దరఖాస్తు ఫారం, అవసరమైన అన్ని స్వయం ధృవీకరణ సపోర్టింగ్ డాక్యుమెంట్స్‌తోసహా 19.01.2026న లేదా ముందు (సా.5.00 గం. వరకు) ఇనిస్టిట్యూట్‌కు చేరవలెను.
CBC 21275/12/0007/2526 సం/- రిజిస్ట్రార్, NIT ఢిల్లీ

వార్త

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

న-జాకబ్ బ్రౌడీ

# పొగమంచు కాటేసింది!


పొగమంచు పగమంచుగా మారి తెల్లవారు జామున ప్రమాదాలకు కారణమౌతోంది. శీతాకాలపు చలితోపాటు పొగమంచు కారణంగారాత్రి వేళ ప్రయాణం చేస్తున్న వాహనాలకు ముందు దారి కనపడటం లేదు. దారి మసక మసకగా మంచుతెరలు, పొగమంచు తెరలు అడ్డొచ్చి ప్రయాణం ఒక అడుగుకూడా ముందుకు సాగడం లేదు. దారిలో ఎదురుగా ఏవాహనం వస్తోందో ఎటువైపు నుంచి వస్తోందో కానరావడం లేదు. ముందు వాహనం ఉందో, ఆటో ఉందో సైకిలే ఉందో కనపడక డ్రైవర్లు ప్రమాదానికి చేరువవుతున్నారు. ఢిల్లీ పౌరులకు ఒకపక్క కాలుష్య సమస్యలుంటే నగరమంతా పొగ మంచుకు తోడు ఇతరత్రా సమస్యలు పీడిస్తున్నాయి. రాజధాని డేంజర్ జోన్‌గా మారిందన్న విషయం తెలిసిందే. ఇలాంటి సంక్లిష్టమైన వాతావరణం ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉంది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఓ యమపాశంగా మారి తాజాగా జరిగిన ప్రమాదంలో కనీసం 13 మంది మృతిచెందారు. ఆ రహదారిపై దట్టంగా అలుముకున్న కాలుష్యంతో కూడిన పొగమంచు మనుషుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న సందర్భాలు కనపడుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో దారి కనపించక ఆగ్రా నోయిడా రహదారిపై ఎనిమిది బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి. ధ్వంసమై ఆనవాళ్లు లేకుండాపోయాయి. ఈ ప్రమాదంలో ఆవాహనాలన్నీ ఒకేసారి వరుసగా ఢీ కొనడంతో 13 మంది అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన 43 మంది క్షతగాత్రులను స్థానికంగా ఉండే ఆసుపత్రులలో వైద్యానికి చేర్చారు. ఉత్తరప్రదేశ్‌లోని బల్‌దేవ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారిపై 127వ నెంబరు మైలురాయి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ముందుగా రెండు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. అటుపై వస్తున్న మరి కొన్ని వాహనాలు స్పీడుగా వచ్చి గుద్దుకున్నాయి. రోడ్డు విజిబిలిటీ ఒక మీటర్ వరకే ఉంది. ఢీ కొన్న వాహనాలన్నీ తుక్కుతుక్కయిపోయాయి. నుజ్జునుజ్జయిన వాహనాలు అగ్నికీలలకు గురై పనికిరాకుండాపోయాయి. గత 7ఏళ్లుగా ఎన్నడూలేని స్థాయికి పడిపోయిన ఉష్ణోగ్రతలే కాకుండా దట్టమైన పొగమంచు చుట్టేసుకుని ఆ ప్రాంతంలో వాహనాలను నిలిపివేసింది. దానికితోడు తీవ్రస్థాయిలో వాయుకాలుష్యం కూడా. ఇప్పటికే ఢిల్లీ వాయు నాణ్యత తీవ్ర ప్రమాదకరస్థాయికి చేరుకొంది. వాయు నాణ్యత సూచీ గణనీయంగా పడిపోయింది. ఢిల్లీ ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 493 మాత్రమే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పొగమంచు మరింత ప్రమాదకరమే. పొగమంచు కారణంగా జరిగే ప్రమాదమైనా తీవ్రమే. ముందు వాహనం ఆగిన ఆచూకీ తెలియక వెనుక స్పీడుగా వచ్చే వాహనం సడెన్ బ్రేక్ వేయడమూ కష్టమే. అందుచేతనే మొన్న జరిగిన ప్రమాద తీవ్రత అలాఉంది. ఇలా ఒకటికి మించి వాహనాలు వరుసబెట్టి ఢీ కొట్టుకుంటే మంటలు చెలరేగుతాయి. ఆ వాహనాల్లో ప్రయాణికులు ఉండి ఏమాత్రం మంటలు అంటుకున్నా సజీవ దహనం అయ్యేవారే. అదృష్టవశాతూ ప్రమాదస్థాయి అంత వరకే పరిమితమైంది. వాళ్లంతా ఇలాంటి పొగమంచు ప్రమాదం ఊహించక, చలికి జాగ్రత్తలు తీసుకుని మఫ్లర్లు, స్వెటర్లు, ధరించిఉన్నా ఇలాంటి ప్రమాదాలుజరుగకుండా, పొగమంచు చలిగాలులు ఎక్కువగా ఉన్నచోట రాత్రిపూట ప్రయాణాలు లేకుండా ఆ రహదారుల్లో నిషేధం విధించడం మంచిది. ఇలాంటి సందర్భాల్లో మంటలకు ఆహుతైన వారి మృతదేహాలను గుర్తించేందుకు మళ్లీ డిఎన్ఎ నమూనాల పద్ధతి అనుసరించాల్సి ఉందే. క్షతగాత్రుల్లో కూడా కొంతమంది చికిత్స సమయంలో మృతిచెందారు. సంతాపాలు, దిగ్భ్రాంతులు, విచారాలు, పరిహారాలు కన్నా ప్రమాదాలు జరుగకుండా చూడడం ముఖ్యం. రాత్రి ప్రయాణాల మీద ఏమాత్రం అవగాహన ఉన్నా మరిన్ని జాగ్రత్తలు తీసుకునే వీలుంది. ఉత్తరాదికి చలిగాలులు, కాలుష్యం, పొగమంచు శాపంలా పరిణమించాయి. ఇతర ప్రాంతాల్లోనూ కొన్ని సమస్యలవల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోజుకో అతిపెద్ద ప్రమాదం వాటిల్లి ఎక్కువ మంది ప్రయాణికులను బలితీసుకుంటున్న విషయం విదితమే. ఢిల్లీలో కాలుష్యం కొరకరాని కొయ్యగా మారింది. ఎంతకూ దానిని రూపుమాపే మార్గాలు కనిపించడం లేదు. ఈ అంశంపై ఇటీవల పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసన ప్రదర్శన కూడా నిర్వహించాయి. పసికందులు కాలుష్యానికి బలైపోతున్నారని, వృద్ధులుకాలుష్య కారణంగా మరింత వృద్ధాప్యబాధలకు, ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలకుగురై ఆస్పత్రుల పాలవుతున్నారని గగ్గోలు పెట్టారు. అంతకుముందే సుప్రీంకోర్టు కూడా ఢిల్లీకాలుష్యం అంశంపై ఓ స్థిర నిర్ణయానికి వచ్చింది. అందరూ అనుకున్నట్లు కాలుష్య పాపాన్ని ఆ ప్రాంత రైతుల మీద నెట్టివేయరాదని గట్టిగా చెప్పింది. అదే పరిష్కారమైతే గతంలో కన్నా పంటకాలుష్య వ్యర్థాలు మండించడం తగ్గింది. కానీ ఢిల్లీ కాలుష్యస్థాయి ఏమాత్రం తగ్గలేదని అభిప్రాయపడింది. మొన్నటి పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో 200 విమానాలు రద్దయ్యాయి. పంట వ్యర్థాల దగ్ధం చేయవద్దని ప్రభుత్వాలు రైతుల మీద జరిమానాలు వేసి తీవ్ర కార్యా చరణ చేపట్టడంతో అలాంటి చర్యలు బాగా తగ్గిపోయాయి. మహా ఉంటే కేవలం ఐదు శాతం మాత్రమే ఉండొచ్చునని కాలుష్య నివారణ సంస్థలు తేల్చిచెప్పాయి. కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించింది. యమునా నదికాలుష్య విషయంపై ఎంతో ఆశపెట్టుకున్న కేంద్రం ఢిల్లీ కాలుష్యం గురించి ప్రత్యేక శ్రద్ధ ప్రణాళికలతో కార్యాచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

మానవ నాగరికతను చాలా వరకు ప్రభావితం చేసేది ఉత్తమ మహిళలే!



ఎమర్సన్

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మన కున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించు కోరాదు.



ఫిలప్ మాసింగర్

# ప్రజావాక్కు



### డిజిటల్ భద్రతకు ముందడుగు

డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు మన జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. అయితే, అదే సమయంలో మొబైల్ మోసాలు, నకిలీ సిమ్‌లు, గుర్తు తెలియని కాల్స్ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంచార్ సాతి యాప్ ప్రజల డిజిటల్ భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సంచార్ సాతి యాప్‌ను టెలికాం విభాగం రూపొందించింది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు తమ పేరు మీద ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవచ్చు. చాలా సందర్భాల్లో వ్యక్తికి తెలియకుండానే అతని గుర్తింపు పత్రాలతో సిమ్ కార్డులు తీసుకుని అక్రమ కార్యకలాపాలకు ఉపయోగిస్తారు. అలాంటిసందర్భాల్లో ఈయాప్‌ఎంతో ఉపయోగకరం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### గంజాయి సరఫరా

దేశంలో చట్టాలు కఠినమవుతున్నాయన్న భావన ఉన్నప్పటికీ, గంజాయి సరఫరా మాత్రం అడ్డుకట్టలేకుండా విస్తరిస్తోంది. పట్టణాల నుండి పల్లెల వరకు ఈ నిషేధిత మత్తు బారినపడుతున్నది ముఖ్యంగా యువత. ఇది చట్ట సంబంధ సమస్య మాత్రమేకాదు సమాజంపై పాకుతున్న మహమ్మారి. సరిహద్దు రాష్ట్రాల నుండి భారీగా రహస్య రవాణా, పట్టణాల్లో చిన్న నెట్‌వర్క్‌ల ద్వారా విక్రయం ఇవన్నీ సంఘటిత నేర వ్యవస్థగా మారాయి. అరెస్టులు జరిగినప్పటికీ, డిమాండ్ పెరగడం వల్ల ఈ వ్యాపారం ఆగట్లేదు. నిరుద్యోగం, ఒత్తిడి, దారితప్పిన వినోదం యువతను మత్తు వైపు నెడుతున్నాయి. క్షణిక సంతోషం కోసం మొదలైన అలవాటు త్వరలోనే బానిసత్వంగా మారి ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును ధ్వంసం చేస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రతిభను ప్రోత్సహించాలి

తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివిపైకి రావాలని ఆశించడం సహజమైనప్పటికీ వారికి ఏరంగంలో ఆసక్తి గలదో తెలుసుకోవాల్సిన అవసరంఉంది. అందుకు ఉపాధ్యాయులు విలువగలవిద్యను అందించి విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విద్యార్థుల భవిష్యత్‌కు కీలకం కావాలి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### ఉపాధికి హామీ లేని పథకం

రెండుదశాబ్దాలుగా దేశంలో గ్రామీణప్రాంతాల్లో ఉపాధికి హామీ ఇచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తన పేరు, రూపు మార్చుకోబోతోంది. ఆ దిశగా ప్రవేశపెట్టబడే బిల్లుని కేంద్రం పార్లమెంట్ సభ్యులకు సర్క్యులేట్ చేసింది. ఈ బిల్లులో ప్రతిపాదనలు ఇంతవరకూ ఉన్న హామీని నీరుకార్చేవిగా కనబడుతున్నాయి. వంద రోజుల పని దినాలకు బదులుగా 125రోజులు పనికల్పిస్తామని చెప్పడం ఒక్కటేబాగుంది. మిగతా సవరణలు వికసిత భారతం సాధించే దిశగా గత రూపం కన్నా ఎలా మెరుగైనవో పాలకుల నుండి విని తెలుసుకోవాల్సి ఉంది. చేస్తున్న పెద్ద మార్పు ఈ పథకాన్ని డిమాండ్ ఆధారితం కాకుండా సరఫరా ఆధారితం చెయ్యడం. అంటే ఇప్పటిలా మా ఊరికి ఈ పని, ఇంతమందికి ఉపాధి కల్పిస్తూ, ఇన్ని రోజులకు అవసరం అని చెప్తే కేంద్రం మంజూరు చెయ్యడం కాదు. కేంద్రం ఇచ్చిన బడ్జెట్ మేరకు, కేంద్రమే గుర్తించిన ప్రాంతంలో ఆ ఫలానా పని పూర్తి మాత్రమే అయ్యేలా చూడడం.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ఏకపక్ష నిర్ణయాలు

ప్రజాస్వామిక చరిత్రలో అతిపెద్దతప్పిదానికి కేంద్రం తలుపులు బార్లా తెరుస్తోందా అంటే అవుననే సమాధానమే వస్తుంది. ఉపాధిహామీ చట్టం రద్దు చేసి దానిస్థానంలో తెచ్చే పథకం వల్ల ఉపయోగం ఏమిటి? దానిస్థానంలో తెచ్చే పథకం ముఖ్య ఉద్దేశంఏమిటి అనేది కనీసం చర్చకూడా జరగకుండా చేయడం కేంద్రం ఏకపక్ష పోకడలకు గుర్తుగా చూడొచ్చు. అయితే ఎంతో ఉదాత్త ఆశయాలతో తీసుకొచ్చిన ఈపతకం ఆశయాల్ని గొంతు నులిమినట్టు చేసి దానిఉనికి ప్రమాదంలో పడేట్టు చేస్తున్నారు.

-భారత అవినాష్, జనగామ

### డిజిటల్ భద్రతకు ముందడుగు

డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్లు మన జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. అయితే, అదే సమయంలో మొబైల్ మోసాలు, నకిలీ సిమ్‌లు, గుర్తు తెలియని కాల్స్ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసమస్యలకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంచార్ సాతి యాప్ ప్రజల డిజిటల్‌భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. సంచార్ సాతి యాప్‌ను టెలికాం విభాగం రూపొందించింది. ఈయాప్ ద్వారా వినియోగదారులు తమ పేరు మీద ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవచ్చు.

- ఎం. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మనవి **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# 'బోండి బీచ్' అలజడితో మరింత అశాంతి!

***అమెరికా పెద్దన్న పాత్ర పోషిస్తూ రాజకీయంగా, ఆర్థికంగా లబ్ధి పొందాలనుకోవడం కూడా ఉద్రిక్తతలను పెంచుతున్నాయని కొందరి వాదన. కొత్తగా బంగ్లాదేశ్ అఫ్ఘాన్ దేశాలు అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. తాలిబన్లు ఇదివరకటి దుందుడుకు నడవడికను ప్రభుత్వం హస్తగతమవటంతో తగ్గించుకున్నా పాకిస్థాన్ అఫ్ఘాన్ రాజకీయ ఎత్తుగడలతో ఏకీభవించడం లేదు. భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని తాలిబన్ల సహాయంతో నడిపించడానికి గండిపడటంతోపాటు అంతంత మాత్రంగా ఉన్న ప్రజాస్వామ్య పాలన మిలటరీ చేతుల్లోకి పరోక్షంగా వెళ్లడంతో ప్రజల దృష్టిని మళ్లించడానికి భారత్‌తో గొడవలు పెట్టుకొనే ఆస్కారం ఉంది. చైనా ఎలాంటి పాత్ర పోషిస్తుందో ఇరుగు, పొరుగు దేశాలు ఏ విధంగా వ్యవహరిస్తాయో భారత్ ఒక కంట కనిపెట్టి ఉండక తప్పదు.***



రావులపాటి సీతారాం రావు

సిడ్నీలోని బొండీబీచ్‌లో జరిగిన దారుణ మారణహోమంలో దాదాపు పదహారు మంది మరణించారు. మరో 60 మందికి గాయాలు అయ్యాయి. ఈ దుర్ఘటన ఈ నెల 14న జరిగింది. పది సంవత్సరాల బాలిక, 87ఏళ్ల వృద్ధుడు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. హనుక్కా ప్రారంభ దినోత్సవం సందర్భంగా యూదు జాతికి చెందిన వారిపై యాంటీ జ్యోయిష్ వారు చేసిన దాడి యిది. ఇందులో ఇద్దరు తండ్రీ కొడుకులు పాల్గొన్నారు. తండ్రిని అక్కడికక్కడే పోలీసులు చంపేశారు. గాయాలతో బయటపడిన కొడుకును హాస్పిటల్‌లో చేర్చారు. ఇతను ఆరు నెలల నుంచి ఆస్ట్రేలియా పోలీసుల డొమెస్టిక్ ఇంటలిజెన్స్ వారిదర్యాప్తులో ఉన్నాడు. అయినా ఈ భయంకర సంఘటన దాదాపు కాశ్మీరులోని పహల్గాం సంఘటన తరహాలోనే జరగడం దురదృష్టకరం. యాంటీ సెమిటిక్ పేరుతో ఈ ఘటనలు ముఖ్యంగా ఎక్కువ సంఖ్యలో ఆస్ట్రేలియాలో నివసిస్తున్న యూదుమతస్థుల మీద జరుగుతున్నాయి. 1996 సంవత్సరంలో టాస్మానియా పోర్ట్ ఆర్థర్‌లో జరిగిన సంఘటనలో 35 మంది ప్రాణాలు కోల్పోవటంఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోక తప్పదు. ఈ మధ్యకాలంలో జ్యూయిష్ వారి మీద తరచూ ఇలాంటి దాడులు జరగటం, ఆస్ట్రేలియాలో ఇలాంటి ఘటనల వెనుక ఇరాన్ హస్తం ఉందనే అనుమానంతో ఇరానియన్ రాయబారితోసహా మరో ముగ్గురిని దేశం నుంచి బయటకు పంపారు. అక్టోబరు 27, 2023 హమాస్ టెర్రరిస్టు సంస్థ ఇజ్రాయిల్‌పై దాడులు తర్వాత, గాజా పాలస్తీనుల మీద సంఘటనలు 2023-24 మధ్య 2000 కేసులు దాకా రిపోర్టు అయ్యాయి. యాంటీ సెమిటిజం వారి తరపున పోరాడుతున్న వారు ఇచ్చిన సంఖ్యే ఇది. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఈ దుర్ఘటన నేపథ్యంలో సమైక్యంగా ఉండాలని ప్రజలను ఉద్దేశించి ప్రకటన చేయడం గమనార్హం. ఈ తరహా జాతి వ్యతిరేక ఘటనలు ఆస్ట్రేలియాలో ఎక్కువ సంఖ్యలోయూదు జాతివారు ఉండటం వల్ల జరుగుతుండటంతో ఆ దేశానికి పెద్ద సమస్యగా మారింది. ఇజ్రాయిల్ ప్రధాని ఆస్ట్రేలియా ప్రధాని పాలసీల వల్లనే ఈ జాతి పట్ల వ్యతిరేక ఘటనలు జరుగుతున్నాయని విమర్శించటం హమాస్ సంస్థదాడులు, ఇజ్రాయిల్ ప్రతిదాడుల తర్వాత ఈ విమర్శ విద్దూరంగా ఉందని పశ్చిమ దేశాల నిపుణులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని విమర్శలు ప్రతి విమర్శలు పట్టించుకోకుండా, అక్కడున్న యూదు జాతిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోక తప్పదు. లోకల్ సమస్యలు గ్లోబల్ సమస్యలుగా మారుతున్నాయి. దాదాపు అన్ని ముఖ్య దేశాల్లో జాతుల పరస్పర వ్యతిరేక చర్యలు పెరగడం గమనిస్తున్నవారు జాతుల వ్యతిరేక, అనాగరిక చర్యలను గర్హిస్తున్నారు. రాజకీయ నాయకులు తమ స్వలాభం కోసం ఇలాంటి హింసాకాండను రెచ్చగొడుతున్నారని కూడా భావిస్తున్నారు. ఇజ్రాయిల్, గాజా ప్రాంతంలోని పాలస్తీనియన్ల, కాశ్మీర్‌లో హిందువులపై పాకిస్థాన్ ప్రోత్సాహంతో ఉగ్రవాదం చర్యలూ బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లలో జరుగుతున్న సంఘటనలన్నిటికీ రాజకీయ, ఆర్థిక కారణాలే అని నిపుణుల భావన. ఇలాంటి ఘోర సంఘట నల మధ్య కూడా మానవత్వం ఎక్కడో ఒక చోట తళుక్కు న మెరవక మానదు. యూదులపై సిడ్నీలో



జరిగిన దాడి యావత్ప్రపంచాన్ని కుదిపేసింది. కానీ నేనున్నాను ఉగ్రవా దులకు ఎదురొడ్డి బాధితులను కాపాడటానికి అంటూ ఒక హీరో అడ్డుగోడగానిల్చి చరిత్ర సృష్టించాడు. ఉగ్రవాదులను దాడిని ఎదుర్కొంటూ నేను చనిపోవచ్చు, నా కుటుంబానికి తెలియచేయండి, అని అన్నమాటలు అక్కడి వారి గుండెల ను కలిచివేశాయి. ఆ హీరో పేరు అహ్మద్ అల్ అహ్మద్! అహ్మద్ సిరియా నుంచి దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు బతుకు తెరువు నిమిత్తం వచ్చాడు. స్థానికంగా పండ్ల దుకా ణం పెట్టి జీవితాన్ని సాగిస్తున్నాడు. ఉగ్రదాడి నాడుఅహ్మద్ బోండి బీచ్‌లో తన బంధువు డోజీ అల్కాండ్‌తో కలిసి కాఫీ షాపులో ఉన్నాడు. కాల్పుల శబ్దాల తర్వాత అహ్మద్ తేరు కొని ఉగ్రవాదులను ఎలాగైనా అడ్డుకోవాలని తన ప్రాణాలు పోయినా పర్వాలేదు అనుకొని ముందడుగు వేశాడు. నేను ఎదుర్కోవటంలో చనిపోతే ఇతరుల ప్రాణాలు రక్షించడానికి నేను నేలకొరిగాను అని నా కుటుంబానికి చెప్పు అని తన బంధువుతో చెప్పి, కాల్పులు జరుపుతున్న దుండగుడిని అడ్డుకున్నాడు. దీంతో దుండగుడు పారిపోవటంతో ఎందరి ప్రాణాలనో కాపాడగలిగాడు. అడ్డుకుంటున్న సమయంలో అహ్మద్‌గాయపడ్డాడు. కాల్పులు జరిపిన ఇద్దరు దుండ గులలో ఒకనికి సాజిత్ అక్రమ్ (తండ్రి) ఇండియన్ పాస్ పోర్టుతో ఫిలిప్పీన్స్‌కు నవంబరు 1 నాడు కొడుకు నవీన్ (ఇతనికి ఆస్ట్రేలియన్ పాస్‌పోర్టే ఉంది)తో వెళ్లి 28 నవంబరు నాడు తిరిగి వచ్చాడు. ఫిలిప్పీన్స్ మిలటరీ ట్రయినింగ్ కోసం వెళ్లినట్లు ధ్రువపడలేదు. ఫిలిప్పీన్స్‌లో ఇస్లామిక్‌స్టేట్ గ్రూపుతో సంబంధమున్న మిలిటెంట్లు దాడిచేశారని ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటించారు. ఈ మధ్య జరుగుతున్న సంఘటనలు ముఖ్యంగా యూదులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం గన్ కంట్రోల్‌ను పటిష్టం చేసింది. పోర్ట్ ఆర్థర్ ఉదంతం తర్వాత గన్ కంట్రోల్ విషయంలో చట్టాలు కూడా రూపొందించారు. కఠినమైన లైసెన్సింగ్ విధానాన్ని కూడా పాటిస్తున్నారు. అయితే ఈబోండీ బీచ్ దాడి తర్వాత గన్ సేఫ్టీ విషయంలో ఆస్ట్రేలియాలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు ఆస్ట్రేలియా చేయాల్సింది ఒకటే. మరింత కఠినతరంగా ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవడంతోపాటు సైద్ధాంతిక ముసుగులో జరిగేలా దాడులను ఆపేందుకు పటిష్టమైన నిఘా వ్యవస్థతోపాటు దుండగులను ఏరిపారేసి కఠినంగా శిక్షించినప్పుడే ఎక్కువ సంఖ్యలో ఈ దేశంలో ఉన్నయూదులకు ఊరట లభిస్తుంది. కానీ కొన్ని దేశాలు కచ్చితంగా ఇలాంటి ఘటనలు సంభవించినప్పుడల్లా మరిం తగా అలజడులతోపాటు అంతర్జాతీయ సమస్యగా మార్చే ఎత్తుగడలు రాజకీయం చేస్తాయి. ఇజ్రాయిల్ ఇప్పటికీ హమాస్ సంస్థతోపాటు ఇస్లామిక్ దేశాలు ముఖ్యంగాఇరాన్, టర్కీలను వేలెత్తి చూపుతున్నది. ఇరాన్ నిస్సందేహంగా మిలిటెంట్లకు సహకార సంపత్తులు ఇస్తున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. ఇప్పుడిప్పుడే చల్లబడుతున్న ఇజ్రాయిల్, రష్యా, ఉక్రెయిన్ దేశాలు మళ్లీ బరిలోకి దిగి ఏం చేస్తాయో అన్న భయాలు తలెత్తున్నాయి. అమెరికా పెద్దన్న పాత్ర పోషిస్తూ రాజకీయంగా, ఆర్థికంగా లబ్ధి పొందాలనుకోవడం కూడా ఉద్రిక్తతలను పెంచుతున్నాయని కొందరి వాదన. కొత్తగా బంగ్లాదేశ్ అఫ్ఘాన్ దేశాలు అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. తాలిబన్లు ఇదివరకటి దుందుడుకు నడవడికను ప్రభుత్వం హస్తగతమవటంతో తగ్గించుకున్నా పాకిస్థాన్ అఫ్ఘాన్ రాజకీయ ఎత్తుగడలతో ఏకీభవించడం లేదు. భారతదేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని తాలిబన్ల సహాయంతో నడిపించడానికి గండిపడటం తోపాటు అంతంత మాత్రంగా ఉన్న ప్రజాస్వామ్య పాలన మిలటరీ చేతుల్లోకి పరోక్షంగా వెళ్లడంతో ప్రజల దృష్టిని మళ్లించడానికి భారత్‌తో గొడవలు పెట్టుకొనే ఆస్కారం ఉంది. చైనా ఎలాంటి పాత్ర పోషిస్తుందో ఇరుగు, పొరుగు దేశాలు ఏ విధంగా వ్యవహరిస్తాయో భారత్ ఒక కంట కనిపెట్టి ఉండక తప్పదు. ●

# వలసదారుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వివిధ కారణాల వల్ల వలస వెళ్తుంటారు. ఈ వలసలు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గానీ, జీవితాన్ని కాపాడుకోవడానికి గానీ జరుగుతుంటాయి. ఇలాంటి వలసదారుల హక్కులను గుర్తించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం, వారికి సహాయం చేయడం కోసం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ప్రతి సంవత్సరండిసెంబర్ 18న జరుపుకుంటారు. డిసెంబర్ 18ను అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా 2000లో ఐక్యరాజ్యసమితి ప్రధాన అసెంబ్లీ ప్రకటించింది. 1990లో ఇదే తేదీన అంతర్జాతీయ వలసదారుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన కన్వెన్షన్ ఆమోదించబడింది. ఈ నేపథ్యంతో వలసదారుల హక్కులను, వారితో ఉన్న సమస్యలను చర్చించేందుకు ఈ రోజు గుర్తింపును పొందింది. తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాది మంది మెరుగైన జీవనోపాధి కోసం వలస వెళ్లాల్సి వస్తుంది. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు (ఎడతెరిపి లేని వరదలు, కరువులు, అగ్నిపాతాలు) ప్రజలను వలసలకు బలవంతం చేస్తాయి. కొంతమంది జీవితం కోసం శరణార్థులుగా వలస వెళ్తే, మరికొందరు భద్రత కోసం కొత్త ప్రాంతాలను ఆశ్రయిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం యువత వలసలు చెయ్యటం సర్వసాధారణం. వలసదారులు వారి కృషితో అతిథి దేశాలకు ఆర్థికంగా విశేష ప్రయోజనం కలిగిస్తారు. రెమిటెన్సుల రూపంలో స్వదేశాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక మద్దతును అందిస్తారు. వారి సాంస్కృతిక సంపదతో కొత్త ప్రాంతాలను సుసంపన్నం చేస్తారు. సంగీతం, భాష, ఆహారపు అలవాట్లు వంటి అంశాల్లో కొత్త మార్పులను తీసుకురావడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారు. వలసదారులు వారి



మేధస్సు, సాంకేతిక నైపుణ్యాలను అతిధి దేశాలకు అందించడంతో పాటు స్థానిక సమాజ అభివృద్ధికి తోడ్పడతారు. వలస దారులు తరచూ వివక్షకు గురవుతుంటారు. తక్కువ వేతనాలు, నిస్సహాయ పరిస్థితులు, చట్టపరమైన రక్షణల లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారు. భాషా, ధార్మిక భిన్నత్వాలు వలసదారులను ఒంటరితనానికి గురిచేస్తాయి. అనేక దేశాలు వలసదారుల హక్కులను పరిగణలోకి తీసుకోవడం లేదా వారి అవసరాలను సరైన విధంగా సమర్థించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్నిసార్లు వలస దారులు స్థిరమైన ఉపాధి లేకుండా ఆర్థిక అనిశ్చితిలో చిక్కుకుపోతున్నారు. భారతదేశం ప్రాచీన కాలం నుండి వలసదారులను స్వీకరించే సంప్రదాయాన్ని కలిగి ఉంది. ఉపాధి కోసం కార్మిక వలసలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలసపోయే భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. వీరు భారతీయ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన విదేశీ మారక ద్రవ్యాన్ని తెస్తున్నారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అరుణాచల ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన శరణార్థులుభారత ప్రభుత్వం ద్వారా మద్దతు పొందుతున్నారు. వలసదారుల కష్టాలను సమాజం గుర్తించడం, వారిపై ఉన్న అపనమ్మకాల్ని తొలగించడం ఈదినోత్సవం ప్రధాన లక్ష్యం. వలసదారు ల రక్షణ, హక్కులకోసం అంతర్జాతీయ స్థాయిలో పటిష్ఠ మైన విధానాలను రూపొందించేందుకు ఇది ప్రేరణగా పని చేస్తుంది. వలసదారులు స్థానిక సమాజంలో సమగ్ర పరచ బడేందుకు అవసరమైన చర్యలను ప్రోత్సహించడానికి ఈ రోజు దోహదపడుతుంది. వలసదారులు ప్రపంచ ఆర్థిక, సాంస్కృతిక, సామాజికరంగాలకు ఎంతగానో తోడ్పడుతున్నారు. వారి కృషిని గౌరవించడం మన కర్తవ్యం. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఈ అంశంపై మరింత అవగాహన కలిగించి, వారి హక్కులకు శ్రద్ధ వహించే దిశగా సమాజాన్ని ప్రోత్సహిస్తుంది. వలసదారులను అర్థంచేసుకుని, వారికి సహ

# ఉద్యోగ కల్పనలో వెనుకబడుతున్నామా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఒక ఆటవిక సమాజంలో వేటే వృత్తి అయినందువలన వేటాడిన జంతువును సమానంగా పంచుకునేవారు ఆ తర్వాత వచ్చిన బానిస వ్యవస్థలో బానిసలను దోపిడీ చేయడం, తరువాత వచ్చిన భూస్వామ్య వ్యవస్థలో రైతులదోపిడీ, ఇప్పుడున్న పెట్టుబడిదారీవ్యవస్థలో శ్రామికుల దోపిడీ, పెట్టుబడిదారులను తప్ప ఇంకెవరిని బాగుపడనీయని పరిస్థితి. ఉద్యోగ కల్పనలేని ఉత్పత్తులను చేసి మిలియనీర్లు బిలియనీర్లు అయిపోతూ దేశ సంపదను తమ గుప్పెట్లో పెట్టుకుని ప్రిడేటరీ గ్రోత్‌ను కొనసాగిస్తూ ఎల్లప్పుడూ దేశంలో నిరుద్యోగ సమస్యతో యువత, అప్పుల ఊబిలో ప్రభుత్వాలు కూరుకుపోతున్నాయి. మన దేశంతోపాటు స్వాతంత్ర్యం సంపాదించుకున్న చైనాలో ప్రభుత్వ నియంత్రణలో పెట్టుబడిదారులు ఉన్నందువలన ప్రపంచంలో 80 దేశాలకు అప్పులు ఇవ్వగలిగింది. పెట్టుబడిదారులను నియంత్రించిన చైనాలో ప్రిడేటరీ గ్రోత్ కనిపించదు. ఉద్యోగ సమస్యను తీర్చుతూ సంతులిత సమ్మిళిత ఆర్థిక అభివృద్ధిని సాధించగలిగింది. మన దేశం కూడా 2023 నాటికి చైనా నుండి 11.1 బిలియన్ డాలర్లు అప్పుగా తీసుకున్నది. అయితే చైనా మాత్రం అనేక దేశాలకు అప్పులిస్తుంటే మన దేశం మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. 2015లో దేశ విదేశీ అప్పులు 56లక్షల కోట్ల రూపాయలు అయితే 2024 నాటికి 185.94 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. 10 ఏళ్లలో విదేశీ అప్పు రెట్టింపు అయింది. సగటు భారతీయుని తలసరి అప్పు 1.27 లక్ష వరకు ఉన్నది. ఈ నేపథ్యంలో మన నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో పెరిగిన జీడీపీ ఎవరిది? దేశంలో రావలసిన పన్నులు కార్పొరేట్లకు రాయితీల రూపంలో వదులుకోవడంవలన ప్రభుత్వం అప్పు చేయవలసి వస్తున్నది. కార్పొరేట్లకు పన్ను రాయితీలో ఎన్‌డిఏ వన్ హయాంలో 4.3 లక్షల కోట్ల రూపాయలు. 2019-21 మధ్యన 1.85 లక్షల కోట్ల రూపాయలు పన్నుల ఆదాయాలు ప్రభుత్వానికి తగ్గిపోయాయి. ఇలా ప్రభుత్వ ఆదాయాలు తగ్గిపోవడం వలన అప్పులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. మరొకవైపు ప్రజలు ద్రవ్యోల్బణానికి గురై జీవన ప్రమాణాన్ని కోల్పోతుండగా ఉపాధి కల్పనకు చేసే ప్రభుత్వ వ్యయం గణనీయంగా పడిపోతున్నది. ఉదాహరణకు 27 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాం కింద 2024-25 సంవత్సరానికి 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్లో కేటాయించడం జరిగింది. పేదలను కూలీలను ఒకరకంగా ధనికులను మరొక రకంగా చూస్తున్న ప్రభుత్వం ఓట్ల కోసం ఉచితాలను కల్పిస్తూ ఉపాధి కల్పన లేకుండా చేస్తున్నది. 1980లో జాతీయ ఆదాయంలో పెట్టుబడి శ్రామిక వాటా నిష్పత్తి 75 శాతం ఉండగా 2024 నాటికి 29 శాతానికి



పడిపోయింది. ఫలితంగా ప్రజల్లో ఆదాయాలు లేక కొనుగోలు శక్తి లేక వినియోగం తగ్గిపోయి ప్రపంచ దేశాలలో మానవాభివృద్ధిలో అత్యంత అల్ప స్థాయిలో భారతీయులు ఉన్నారు. 77వ నేషనల్ శాంపుల్ సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో 35శాతం కుటుంబాలు సగటున సుమారు 60వేల రూపాయల వరకు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ముఖ్యంగా ఈ రుణగ్రస్థత 2016 నుంచి 2022 మధ్యకాలంలో పెరిగిపోయింది. వీరు ముఖ్యంగా 40శాతం రైతులు, 30శాతం ఇతరులు ఉన్నారు. సంస్థాగత రుణాలు అంటే బ్యాంకులు తదితర వాటి నుంచి గ్రామీణ వాసులకు లభించిన రుణగ్రస్థత 18 శాతం కూడా లేదు. ఈ గ్రామీణ రుణగ్రస్తుతను పెరుగుదలను నాబార్డ్‌ధ్రువీకరించింది. ఇప్పుడు దేశంలో అందరికీ అందని అభివృద్ధి జరుగుతున్నది. అందువలన ఆదాయ అసమానతలు పెరిగిపోతున్నాయి. దేశ సంపదలో 58శాతం కేవలం 10శాతం మందికే చేరుతోందని వరల్డ్ యూనిక్వాలిటీ నివేదిక వెల్లడించింది దేశం ఆర్థికంగా ఎంతో వృద్ధి చెందినా అభివృద్ధి ఫలాలు అందరికీ అందడం లేదన్న ఆరోపణల్లో అసత్యం లేదని ఈ వినేదిక తెలియజేస్తోంది. గరిష్ట కనిష్ట ఆదాయాల మధ్య వ్యత్యాసం బాగా పెరిగిందని ఈ నివేదిక వివరించింది. సంక్షేమ పథకాలను గురించి పదేపదే చెబుతూ సంబంధిత అభివృద్ధికోసమే వీటిని అమలు చేస్తున్నామని చెబుతున్నారు. సంక్షేమ పథకాల ఫలాలు ఎవరికి చెందాలో వారికి చేరకపోవడం వల్ల సమ్మిళిత అభివృద్ధి జరగడం లేదు. అగ్రశ్రేణిలో ఉన్న పది శాతం ధనవంతులకు అట్టడుగున ఉన్న 50 శాతం మంది పేదల మధ్య 2014 నుంచి 2024 వరకు ఆదాయంలో అంతరాల స్థిరంగా కొనసాగుతున్నాయని ఆ నివేదిక సూచించింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 2014నాటి నుంచి మొదటి 10 సంవత్సరాలలో వ్యత్యాసాలు బాగా పెరిగాయి. అంతరాలను తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రతి సందర్భంలోనూ పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం చేపట్టే పథకాల నిధులన్నీ అగ్రశ్రేణిలో ఉన్న పది శాతం మందికే చేరుతుందని అసమానతల నివేదిక పేర్కొంటుంది. అలాగే దేశంలో కుబేరుల సంఖ్య బాగా పెరుగుతోందని గడిచిన పదేళ్లలో కొత్త కుబేరులు తయారయ్యారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ ఏడిఆర్ ఎన్నికల సందర్భంగా విడుదలచేసే నివేదికలో పేర్కొంటుంది. గతంలో బిలియనీర్ల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు అలాంటి బిలినియర్లసంఖ్య గణనీయంగాపెరిగింది. రాష్ట్రాల్లో పెట్టుబడుల కోసం విదేశాల్లో పర్యటించేమంత్రులు ముఖ్యమంత్రుల సంఖ్య గతంలో కన్నా బాగాపెరుగుతుంది. అయినా మన పాలకులు దేశంలో దోపిడీతో జరుగుతున్న వృద్ధినే ప్రిడేటరీ గ్రోత్ పాలకులు కంపెనీలకు అనేక రాయితీలు కల్పించుతున్నారు. ఎన్నో లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతున్నామని కార్పొరేట్లు చెబుతున్నారు. అయితే వారు ఆటోమేటిక్ యంత్రాలు లేదా కృత్రిమ మేధాతో పనులు చేపట్టి ఉత్పత్తి కార్యక్రమాలు చేయడం వలన ఉద్యోగకల్పన అంతంతమాత్రంగానే ఉంది. దీనికి తోడు ఒక్క 2024లోనే ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్వేర్ కంపెనీలో ఒక లక్ష యాభైవేల ఉద్యోగస్తులను తీసేశారు. ఇంకో 5ఏళ్లలో తొమ్మిది లక్షల 20 వేల ఉద్యోగాలు పోతాయని తెలుస్తున్నది. ఈపరిస్థితులలో కంపెనీలుంటే మనపాలకులు మాత్రం వారికి అనేక రాయితీలు అందిస్తున్నారు. మనదేశంలో నూతన ఆర్థికవిధానాలు లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్ చేపట్టిన తర్వాత ప్రభుత్వం. పెట్టుబడుల విధానాలే మారిపోయాయి. ఇలాంటి పెట్టుబడిదారీ విధానాన్ని అధిగమించి ప్రిడేటరీఎకానమీని నియంత్రించే విధానాన్ని రూపొందించుకోవాలి. ●



# ప్రధాని మోడీకి ఇథియోపియా అత్యున్నత పురస్కారం!

## 'ది గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' ప్రదానం

**అడ్డిస్ అబాబా, డిసెంబరు 17:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. ఆఫ్రికా దేశమైన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారం "ది గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా"ను ఆయనకు ప్రదానం చేసింది. మంగళవారం అడ్డిస్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్ అలీ చేతుల మీదుగా మోడీ ఈ అవార్డును అందుకున్నారు. భారత‌ఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికి, ప్రపంచ నేతగా ఆయన దార్శనిక నాయకత్వానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందించినట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న తొలి ప్రపంచ దేశాధినేత లేదా ప్రభుత్వాధినేత ప్రధాని కావడం విశేషం. ఈ గౌరవాన్ని తాను 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. "ప్రపంచంలోని పురాతన నాగరికతలలో ఒకటైన ఇథియోపియా నుంచి ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది. ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారత ప్రజలకు అంకితం చేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. 'స్నేహితుడు, సోదరుడు' అయిన ప్రధాని అబీ అహ్మద్ ఆహ్వానం మేరకు తాను ఇథియోపియా పర్యటనకు వచ్చానని మోడీ గుర్తు చేసుకున్నారు.

ఈ పర్యటన సందర్భంగా భారత ఇథియోపియా ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుతున్నట్లు ఇరు దేశాలు ప్రకటించాయి. వందేళ్లకు పైగా భారతీయ ఉపాధ్యాయులు ఇథియోపియా అభివృద్ధిలో భాగమయ్యారని, ఇరు దేశాల మధ్య బలమైన బంధానికి విద్య పునాది వేసిందని మోడీ అన్నారు. కాగా, ప్రధాని మోడీకి లభించిన 28వ అత్యున్నత విదేశీ పురస్కారం ఇది.

## వ్యూహాత్మక భాగస్వామ్యంగా ద్వైపాక్షిక బంధం

## ఇథియోపియా పార్లమెంటులో ప్రధాని మోడీ

**అడ్డిస్ అబాబా, డిసెంబరు 17:** ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇథియోపియాతో ఉన్న ద్వైపాక్షిక బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్య బంధంగా వృద్ధిచేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రశంసించిన ఆయన 140 కోట్ల భారతీయ ప్రజల తరఫున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ గీతాలు ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ప్రధాని మోడీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం. భారత జాతీయ గేయమైన వందేమాతరం , ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోడీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనకు ప్రేరణ ఇస్తాయని మోడీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు.

భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోడీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోడీ తెలిపారు.

# వంతారా సందర్శించిన మెస్సీకి అనంత్ అంబానీ భారీ గిఫ్ట్

**జామ్‌నగర్, డిసెంబరు 17:** తన గోట్ ఇండియా టూర్ లో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి గుజరాత్‌లోని జామ్‌నగర్‌ను సందర్శించిన విషయం తెలిసిందే. ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ స్థాపించిన వన్యప్రాణుల సంరక్షణ, పునరావాసం, పరిరక్షణ కేంద్రం అయిన వంతారా ను విజిట్ చేశారు. అక్కడ జంతువులతో మెస్సి సరదాగా సమయాన్ని గడిపారు. వంతారాను విజిట్ చేసిన మెస్సికి అనంత్ అంబానీ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. తన గుర్తుగా రిచర్డ్ మిల్లె వాచ్‌ని ఫుట్‌బాల్ స్టార్‌కు బహుమతిగా ఇచ్చారు.



వంతారా సందర్శనకు వెళ్లేటప్పుడు మెస్సి చేతికి ఎలాంటి వాచ్ లేదు. అనంత్‌తో మీటింగ్ తర్వాత అతడి చేతిపై ఓ అరుదైన, అత్యంత ఖరీదైన గడియారం దర్శనమిచ్చింది. ఆ వాచ్ రిచర్డ్ మిల్లె టూర్‌బిల్లాన్ ఆసియా ఎడిషన్. ఇలాంటివి ప్రపంచంలో కేవలం 12 పీస్‌లు మాత్రమే ఉంటాయి. దీని ధర దాదాపు 1.2 మిలియన్ డాలర్లుగా నివేదికలు పేర్కొంటున్నాయి.

అంటే మన భారత కరెన్సీలో దాదాపు రూ. 10.91 కోట్లు అన్నమాట. ఈ గడియారాన్ని అనంత్ అంబానీ మెస్సికి బహుమతిగా ఇచ్చినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇక అనంత్ అంబానీ సైతం ఇలాంటి మరోవాచ్‌ను ధరించడం విశేషం. రిచర్డ్ మిల్లె 056 సఫైర్ టూర్‌బిల్లాన్ అనంత్ చేతికి కనిపించింది. దీని విలువ దాదాపు దాదాపు 5 మిలియన్ డాలర్లుగా తెలుస్తోంది. అంటే రూ.45.59 కోట్లన్నమాట. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# మరో 15 దేశాలపై ఆంక్షలు విధించిన అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 17:** అమెరికా తన ప్రయాణ ఆంక్షలున్న దేశాల జాబితాను మరింత పొడిగించింది. జాతీయ భద్రత, వీసా నిబంధనల ఉల్లంఘనలను కారణంగా చూపుతూ మరో 7 దేశాలతో పాటు, పాలస్తీనియన్లపై పూర్తిస్థాయి ప్రయాణ నిషేధం విధించింది. మరో 15 దేశాలపై పాక్షిక ఆంక్షలు విధిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఈ కొత్త నిబంధనలు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ తాజా నిర్ణయంతో అమెరికా ప్రయాణ ఆంక్షలు విధించిన దేశాల సంఖ్య మొత్తం 39కి చేరింది. కొత్తగా పూర్తి నిషేధం ఎదుర్కొంటున్న దేశాల్లో బుర్కినా ఫాసో, మాలి, నైగర్, దక్షిణ సూడాన్, సిరియా ఉన్నాయి. వీటితో పాటు పాలస్తీనా అథారిటీ జారీ చేసిన ప్రయాణ పత్రాలు ఉన్నవారిని కూడా ఈ జాబితాలో చేర్చారు. గతంలో పాక్షిక ఆంక్షలు ఎదుర్కొన్న లావోస్, సియెర్రా లియోన్‌లపై ఇప్పుడు పూర్తి నిషేధం విధించారు. ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను ఆఫ్ఘన్ జాతీయుడు హత్య చేయడం, సిరియాలో ఇస్లామిక్ స్టేట్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు, ఒక పౌర ఉద్యోగి మరణించడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్ సర్కార్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వలస విధానాలను కఠినతరం చేయాలనే తమ వాదనకు ఈ ఘటనలు బలం చేకూర్చాయని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక పాక్షిక ఆంక్షలు విధించిన 15 దేశాల జాబితాలో అంగోలా, నైజీరియా, సెనగల్, టాంజానియా, జింబాబ్వే వంటి దేశాలు ఉన్నాయి. క్రియాశీల ఉగ్రవాద ముప్పు, అంతర్గత ఘర్షణలు, వీసా గడువు ముగిసినా దేశం విడిచి వెళ్లని వారి సంఖ్య ఎక్కువగా ఉండటం.

# 'అణుశక్తి'లోకి ఎఫ్‌డిఐలు

- లోక్‌సభ ముందుకు బిల్లు..
తప్పుపట్టిన ప్రతిపక్షాలు
- స్టాండింగ్ కమిటీకి పంపాలని నిర్ణయం
- బీమాలో వందశాతం
ఎఫ్‌డిఐలు.. బిల్లుకు ఆమోదం
- వాడుకలో లేని, కాలం చెల్లిన 71 చట్టాలు రద్దు
- దర్యాప్తు సంస్థల తీరుపై ప్రతిపక్షాల నిరసనలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** న్యూక్లియర్ ఎనర్జీ రంగంలోకి ప్రైవేటు కంపెనీలకు భాగస్వామ్యం కల్పిస్తూ ప్రతిపాదించిన 'శాంతి' (సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా) బిల్లు 2025ను బుధవారం కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇది అమల్లోకి వస్తే.. భారత ఇంధన రంగంలో సరికొత్త శకానికి నాంది పలుకుతుందని పేర్కొంది. 2070నాటికి నెట్ జీరో ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం దేశంలో అణు విద్యుత్ సామర్థ్యం 8.2 గిగావాట్లు మాత్రమే. దీనిని 2047నాటికి 100గిగావాట్లకు పెంచడమే తాజా బిల్లు లక్ష్యం. ఈ చట్టం ద్వారా న్యూక్లియర్ ఎనర్జీ కేవలం విద్యుత్ రంగానికే కాకుండా వైద్యం, వ్యవసాయం, పరిశోధన రంగాల్లో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. దశాబ్దాలుగా ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న న్యూక్లియర్ ఎనర్జీ రంగాన్ని ప్రైవేటు సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ బిల్లు చట్టంగా మారితే పాతబడిన అటామిక్ ఎనర్జీ యాక్ట్ 1962, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్ 2010 రద్దవుతాయి. విదేశీ పెట్టుబడులకు ఆటంకంగా మారిన నిబంధనలు తొలగించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కొత్త నిబంధనలను కేంద్రం రూపొందించింది. అణుశక్తి నియంత్రణ మండలికి తాజా బిల్లు ద్వారా చట్టబద్ధమైన అధికారాలు లభిస్తాయి. ఈబిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ప్రజా భద్రతతోపాటు జాతీయ భద్రతను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. తక్షణమే ఈ బిల్లును సమగ్ర పరిశీలన కోసం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి నివేదించాలని డిమాండ్ చేశారు. ఎంపి శశిథరూర్ మాట్లాడుతూ, జవాబుదారీతనం నిబంధనలు లేకుండా ప్రైవేటు సంస్థలకు మొత్తం అణు ఇంధన చక్రాన్ని అప్పగించడం మంచిది కాదన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే భవిష్యత్తు తరాల భద్రతను దృష్టిలో ఉంచుకుని బిల్లును జాగ్రత్తగా, నిష్పక్షపాతంగా పునఃపరిశీలించాలని థరూర్ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐలకు అనుమతినిస్తూ ప్రతిపాదించిన బిల్లును లోక్‌సభ మూజువాణితో ఆమోదించింది. అయితే, ఈ బిల్లుపై బుధవారం రాజ్యసభలో వాడివేడిగా చర్చ సాగింది. ఇదిలా ఉండగానే పౌరుల జీవన సౌలభ్యాన్ని పెంచే ఉద్దేశ్యంతో వాడుకలో లేని, కాలం చెల్లిన 71 చట్టాలను రద్దు చేస్తూ ప్రతిపాదించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, మూజువాణితో ఆమోదించింది.

**దర్యాప్తు సంస్థల తీరుపై కాంగ్రెస్ మండిపాటు:** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు కోర్టు ఉపశమనం ఇచ్చిన నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)ని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపిలు బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన తెలిపారు. "సత్యమేవ జయతే, జత్యం గెలుస్తుంది" అని రాసి ఉన్న బ్యానర్ చేతబూని మకర ద్వార్ మెట్ల ముందు ఎంపిలు నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**మోడీ, అమిత్ షా రాజీనామా చేయాలి:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఎట్టకేలకు న్యాయమే గెలిచిందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బుధవారం ఉదయం అభిషేక్ మను సింఘ్వి, కెసి వేణుగోపాల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాజకీయంగా ప్రతీకారం తీర్చుకోవడానికి, గాంధీల కుటుంబాన్ని వేధింపులకు గురిచేయడానికే సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు బనాయించారని ఆరోపించారు. హెరాల్డ్ కేసు విషయంలో కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం, నిజమే ఎల్లప్పుడూ గెలుస్తుందని మరోసారి రుజువైందన్నారు. అక్రమ కేసులు బనాయింపజేసిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తాము పార్లమెంట్ లోపల, వెలుపల వారితో పోరాడుతూనే ఉంటాం. వారికి తగిన గుణపాఠం నేర్పుతామని స్పష్టం చేశారు.



# ప్రమాదకరస్థాయికి వాయుకాలుష్యం

## ఇంటినుంచే పనివిధానంన- బయటి వాహనాలకు నో ఎంట్రీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రభుత్వం కఠినమైన గ్రాప్4 ఆంక్షలను కొనసాగిస్తోంది. కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలన్నీ తప్పనిసరిగా 50 శాతం సిబ్బందితో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనను ఉల్లంఘించిన కంపెనీలపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది. గ్రాప్4 ఆంక్షల కింద బీఎస్6 ప్రమాణాల కంటే తక్కువ ఉన్న ఇతర రాష్ట్రాల వాహనాలు ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. అలాగే పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపరు. 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో తరగతులు నిర్వహించాలని పాఠశాలలను ఆదేశించారు. ఈ నెల 15న ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 498కి చేరి అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు కనిపించక అనేక ప్రమాదాలు జరిగాయి. విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రస్తుత ఆంక్షల వల్ల ఉపాధి కోల్పోయిన నమోదిత నిర్మాణ కార్మికులకు రూ.10,000 పరిహారం అందిస్తామని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంక్షోభంపై స్పందించిన ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా తొమ్మిది పదినెలల్లో ఏ ప్రభుత్వమూ కాలుష్యాన్ని పూర్తిగా నిర్మూలించలేదని వ్యాఖ్యలుచేయడంతో ఆప్, కాంగ్రెస్ పార్టీలచేతికి విమర్శనాస్త్రాలు లభించినట్లయింది.

# మహిళల ఖాతాల్లోకి చేరాల్సిన నగదు పురుషుల ఖాతాల్లోకి..

## డబ్బును తిరిగి చెల్లించాలంటూ నోటీసులు..

## బీహార్‌లో చోటు చేసుకున్న ఘటన!

**పాట్నా, డిసెంబర్ 17:** బీహార్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకంలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రాష్ట్రంలోని 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో కొంతమంది పురుషుల ఖాతాల్లోకి కూడా డబ్బులు బదిలీ అయినట్లు గుర్తించిన అధికారులు వాటిని రాబట్టేందుకు అపసోపాలు పడుతున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్‌యోజన పథకంలో భాగంగా అక్కడి ప్రభుత్వం మహిళలకు ఒక్కొక్కరి ఖాతాలకు రూ.10వేలు బదిలీ చేసింది. ఆ సమయంలో సాంకేతిక లోపం కారణంగా దర్భంగా జిల్లాలోని అహియారి గ్రామంలోని పలువురు పురుషుల ఖాతాల్లోకి రూ.10 వేలు బదిలీ అయ్యాయి. అనంతరం ఈ పొరపాటును గుర్తించిన జిల్లా అధికారులు ఖాతాల్లో జమ అయిన డబ్బును తిరిగి చెల్లించాల్సిందిగా గ్రామంలోని పలువురు పురుషులకు నోటీసులు జారీ చేశారు. అయితే ప్రభుత్వం తమ ఖాతాలలో వేసిన పదివేలు ఖర్చు అయినట్లు వారు చెబుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఆ డబ్బుతో బాతులు, మేకలు కొనుగోలు చేశామని, ఇప్పుడు ఆ నగదు తిరిగివ్వడానికి కుదరదని వారు తేల్చి చెబుతున్నారన్నారు. దీంతో గ్రామంలోని పురుషుల నుంచి డబ్బు తిరిగి రాబట్టడం ఇబ్బందికరంగా మారిందన్నారు. మరో వైపు తమ వద్ద అంత మొత్తంలో డబ్బు లేదని, అధికారులు చేసిన తప్పిదం వల్ల ఇలా జరిగింది కాబట్టి తమ ఖాతాల్లో పడిన మొత్తం నగదును మాఫీ చేయాలని అహియారి గ్రామంలోని పురుషులు ముఖ్యమంత్రి నితీష్‌ను కోరుతున్నారు.

# సెవెన్ సిస్టర్స్ వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అసహనం

## బంగ్లాదేశ్ హైకమిషన్‌కు సమన్లు..



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు, భారత్‌కు వ్యతిరేకంగా వినిపిస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ హైకమిషనర్ మహమ్మద్ రిజాజ్ హామీదుల్లాకు విదేశాంగ శాఖ అత్యవసర సమన్లు జారీ చేసింది. ఢాకాలోని భారత దౌత్య కార్యాలయానికి వస్తున్న బెదిరింపులు, అలాగే బంగ్లా రాజకీయ నాయకుల నుంచి వస్తున్న విద్వేషపూరిత ప్రకటనలపై భారత్ తన నిరసనను గళమెత్తింది. బంగ్లాదేశ్‌లో నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు హస్నత్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారాయి. బంగ్లాదేశ్ 55వ విజయ్ దివస్ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఈశాన్య రాష్ట్రాలైన సెవెన్ సిస్టర్స్ ను భారత్ నుంచి వేరు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢాకాలో నిర్వహించిన ఒక నిరసన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న శక్తులకు బంగ్లాదేశ్ ఆశ్రయం ఇస్తుందని, ఈశాన్య రాష్ట్రాలను విడగొట్టేందుకు తాము సహకరిస్తామంటూ రెచ్చగొట్టేలా మాట్లాడారు. నేపాల్‌తో భేటీలో యూనస్ వివాదాస్పద వ్యాఖ్యలు ఇందుకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించింది. మరోవైపు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు లేదా ఉగ్రవాద శక్తుల కదలికలు ఉండవచ్చనే అనుమానంతో అస్సాంలోని కాచర్ జిల్లా సరిహద్దుల్లో ప్రభుత్వం నిషేధాజ్ఞలు విధించింది. అక్రమ రవాణా, సరిహద్దు దాటే కార్యకలాపాలను అరికట్టేందుకు అధికారులు హై అలర్ట్ ప్రకటించారు.

షేక్ హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత బంగ్లాదేశ్‌లో మత ఛాందసవాదం పెరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1971 విముక్తి యుద్ధ వారసత్వాన్ని చెరిపివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, భారత్‌తో సంబంధాలను తెంచుకుని పాకిస్థాన్ వైపు మొగ్గు చూపే ధోరణి కనిపిస్తోందని విశ్లేషిస్తున్నారు.

మైనారిటీలపై దాడులు, భారత దౌత్యవేత్తలకు బెదిరింపులు వంటివి రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను క్లిష్టతరం చేస్తున్నాయి. ప్రస్తుతం భారత్ ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుంది.

# ఆ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పను

- మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్
- సైన్యాన్ని అవమానించడమే: బిజెపి ఫైర్




**పుణె,న్యూఢిల్లీ, డిసెంబరు 17:** ఆపరేషన్ సిందూర్‌పై తను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పనని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ పునరుద్ఘాటించారు. తాను తప్పుగా ఏమీ మాట్లాడలేదని, కాబట్టి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. దీంతో, బీజేపీ నేతలు ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ సైనాన్ని అవమానించే,

సైనికుల పరాక్రమాన్ని కించపరిచే హక్కు లేదని, ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి దేశ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి మన బలగాలను అవమానించడం అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా నేరుగా సీనియర్ నేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తన పార్టీ సభ్యుడి వ్యాఖ్యలను ఖండించకపోవడం రాహుల్ గాంధీ మైండ్ సెట్‌ను తెలియజేస్తోందని అన్నారు. సైన్యాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీ తీరని ఆగ్రహం వ్యక్తం చేశారు. చవాన్‌తో పాటు రాహుల్ గాంధీ కూడా గతంలో ఇలాంటి వ్యాఖ్యలు చేశారని గుర్తుచేశారు.

# సంక్షిప్తంగా..

## 'వందేమాతరం' ఆలపించిన ఇథియోపియన్ సింగర్లు!



**ఆదిస్ అబాబా, డిసెంబర్ 17:** ఇథియోపియన్ సింగర్లు భారత జాతీయ గేయం 'వందేమాతరం' పాడుతున్న వీడియోను ప్రధాని నరేంద్రమోడీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జాతీయ గేయం 150 యేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో వారు వందేమాతరం గేయాన్ని ఆలపించడం తనను కదిలించిందని రాసుకొచ్చారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా మోడీ ఇథియోపియాకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ మోడీకి విందు ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో ఇథియోపియన్ సింగర్లు వందేమాతరం గీతాన్ని ఆలపించగా వీడియోను ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. వీడియోలో సింగర్లు జాతీయగేయాన్ని ఆలపిస్తుండగా మోడీ చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా కనిపించారు.

## ఓటర్ జాబితాలో చంపేసారు.. అంత్యక్రియలు చేయాలంటూ వార్డు కౌన్సిలర్ నిరసన



**కోల్‌కత్తా, డిసెంబరు 17:** పశ్చిమ బెంగాల్ లో ఎన్నికల సంఘం నిర్వహించిన ఓటర్ జాబితా సమగ్ర సర్వే (సర్) పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బతికి ఉన్న వారి పేర్లనూ అధికారులు తొలగించారంటూ టీఎంసీ నేతలు మండిపడుతున్నారు. అధికారుల తీరుకు నిరసనగా దాంకుని మున్సిపాలిటీ 18 వార్డు కౌన్సిలర్ సూర్య డే శ్మశానంలో ఆందోళన చేపట్టారు. సమగ్ర సర్వే తర్వాత ఎన్నికల సంఘం ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితాలో తన పేరు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మరణించానని పేర్కొంటూ ఓటర్ జాబితాలో నుంచి తన పేరును అధికారులు తొలగించారని ఆరోపించారు. ఓటర్ జాబితాలో తనను చంపేసిన ఎన్నికల సంఘం అధికారులు వెంటనే వచ్చి తన అంత్యక్రియలు చేయాలంటూ అనుచరులతో కలిసి శ్మశానంలో బైఠాయించారు.

## అహ్మదాబాద్‌లో పది స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**అహ్మదాబాద్, డిసెంబరు 17:** నగరంలోని 10 స్కూళ్లకు బుధవారం ఉదయం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దాంతో ఆయా స్కూళ్ల పరిధిలోని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ స్కూళ్ల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి బాంబులు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. థాల్టేలోని జెబర్ స్కూల్, ఉద్గమ్ స్కూల్, గురుకుల్ రోడ్‌లోని మహారాజ అగ్రసేన్ స్కూల్, మకర్బాలోని దీతిజు ఇంటర్నేషనల్ స్కూల్, వస్త్రపూర్‌లోని నిర్మాణ్ స్కూల్, విజాల్‌పూర్‌లోని జైదల్ స్కూల్, అదలాజ్‌లోని డివైన్ స్కూల్, డివైన్ చైల్డ్ స్కూల్, కాలోల్‌లోని ఆవిష్కార్ స్కూల్, బోడక్దేవ్‌లోని అహ్మదాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్, బోపాల్‌లోని న్యూ తులిప్ స్కూళ్లకు ఇవాళ ఉదయం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి.

## పెంపుడు జాగిలాన్ని డిపెండెంట్‌గా గుర్తించాలంటూ కేసు

**వాషింగ్టన్, డిసెంబరు 17:** పెంపుడు కుక్కను చట్టపరంగా తనపై ఆధారపడిన డిపెండెంట్‌గా గుర్తించాలని కోరుతూ అమెరికాలోని అమండా రేనాల్డ్స్ అనే మహిళ అక్కడి పన్నుల విభాగం (ఐఆర్‌ఎస్)పై దావా వేశారు. తన ఎనిమిదేళ్ల గోల్డెన్ రిట్రీవర్ జాతి కుక్క "ఫిన్నెగన్ మేరీ రేనాల్డ్స్" కు ఆహారం, నివాసం, వైద్య సంరక్షణ వంటి అన్ని అవసరాలను తానే చూసుకుంటున్నానని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం తన కుక్క కోసం ఏటా 5,000 డాలర్లకు పైగా (సుమారు రూ. 4.5 లక్షలు) ఖర్చు చేస్తున్నానని, ఇది ఇంటర్నల్ రెవెన్యూ కోడ్ సెక్షన్ 152 ప్రకారం డిపెండెంట్ నిర్వచనానికి సరిపోతుందని ఆమె వాదిస్తున్నారు. పెంపుడు జంతువులను ఆస్తిగా పరిగణించే ప్రస్తుత చట్టాలు వాటిని పిల్లల మాదిరిగా పెంచుకుంటున్న యజమానుల వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించడం లేదని అమండా తెలిపారు.

## అండమాన్ నికోబార్ దీవులకు ఎవరైనా పేర్లు పెట్టొచ్చు..

**పోర్ట్‌బ్లెయిర్, డిసెంబర్ 17:** అండమాన్ నికోబార్‌లోని వందలాది దీవులకు పేర్లు పెట్టే అవకాశాన్ని అక్కడి యంత్రాంగం కల్పించింది. ముఖ్యంగా జనావాసాలు లేని 586 దీవులకు పేర్లు సూచించాలని సామాన్యులకు విజ్ఞప్తి చేసింది. స్థానిక ఆదివాసీ వారసత్వం, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ వ్యక్తులు, అమరులు, ప్రత్యేకమైన వృక్ష, జంతుజాలం, జాతీయ ప్రాముఖ్యత కలిగిన చారిత్రక సంఘటనలు, భౌగోళిక లక్షణాలు కలిగిన పేర్లను సూచించవచ్చని తెలిపింది. కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవుల భూభాగం 8249 చదరపు కిలోమీటర్లు. ఇక్కడ మొత్తం 836 దీవులు ఉన్నాయి. వీటిలో 31 ద్వీపాలు మాత్రం నివాసయోగ్యంగా ఉన్నాయి. ప్రస్తుతం 586 దీవులకు పేర్లు లేవు.

# ఉద్యాన పంటలే ఊతం

**● 15 జిల్లాల నుంచి 80 శాతం జివిఎ ● అరటి రాబడిదే అగ్రస్థానం.. తర్వాత స్థానాల్లో మిరప, మామిడి, మల్లి, టమాట ● వ్యవసాయరంగంలో లక్ష్యాల సాధనకు 6 వ్యూహాత్మక సాధనాలు ● రైతన్నా మీ కోసం ద్వారా సత్ఫలితాలు ● వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్**



విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ఆర్థిక వృద్ధికి వ్యవసాయ రంగంలో ప్రధానంగా ఉద్యానవన పంటలే ఊతమిస్తున్నాయని, జిల్లా కలెక్టర్లందరూ తమ జిల్లాలో ఈ రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం వ్యవసాయ రంగంలో 16.47 శాతం వృద్ధి రేటుతో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రూ.6,02,728 కోట్లతో 35.19 శాతం స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్ జీవీఏ) లక్ష్యమన్నారు. ఈ దిశగా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్మాణాత్మకంగా చేపట్టామన్నారు. దీని ద్వారా ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో జీవీఏ సాధించడానికి చేపట్టాల్సిన ప్రణాళికను క్షేత్ర స్థాయిలో చేపట్టామన్నారు. దీనిద్వారా సత్ఫలితాలు సాధించబోతున్నా మ న్నారు. ఆయా ప్రాంతంలో జీవీఏకి ఊతమిచ్చే పంటలేవి, వాటిని సాధించ డానికి చేపట్టాల్సిన చర్యలు ఏంటీ అనేది కూడా విపులంగా రూపొందించా మన్నారు. ఒకేసారి మూడు సీజన్లకు సంబంధించి ఈ రబీ సీజన్ రేపు రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

### ఉద్యాన పంటలే కీలకం

ప్రాథమికరంగమైన వ్యవసాయ రంగంలో ఐదు ఉప రంగాలున్నాయని, వాటిలో ఉద్యానవన రంగం నుంచే జీవీఏ ఎక్కువగా వస్తోందన్నారు. 16శాతం వృద్ధి రేటు ఈ రంగం నుంచి సాధించాలనేది లక్ష్యమన్నారు. ఉద్యానవన రంగం అందించే జీవీఏలోనూ 15 జిల్లాల నుంచే రూ.1,41,498 కోట్లతో 80 శాతం జీవీఏ సాధిస్తున్నామని చెప్పారు. ఇందులో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, కడప, ఏఎస్ ఆర్ జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన 15 జిల్లాలు కూడా జీవీఏ వృద్ధి సాధనలో పురోగతి సాధించే దిశగా పనిచేయాలన్నారు.

### 22 పంటల నుంచే అత్యధిక జివిఎ

ఉద్యానవన రంగంలో 22 రకాల ప్రధాన పంటల నుంచే అత్యధికంగా జీవీఏ వస్తోందని తెలిపారు. వీటిలో అరటి, మిరప, మామిడి, మల్లి, టమాటాల అగ్రస్థానంలో ఉన్నాయని తెలిపారు. ఒక్క అరటి పంట రూ.31,656 కోట్లతో 17.84 శాతం జీవీఏ అందిస్తోందన్నారు. తర్వాత ఎండుమిర్చి రూ.22,474 కోట్లతో 12.67 శాతం, మామిడి రూ.14,641 కోట్లతో 8.25 శాతం, మల్లె 10,749 కోట్లతో 6.06 శాతం, టమాట రూ.9,573 కోట్లతో 5.4శాతం జీవీఏ సాధిస్తున్నాయని చెప్పారు. మల్లెపూల సాగు ద్వారా కూడా రాష్ట్రం జీవీఏ గణనీయంగా సాధిస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లాలో ఈ పూల సాగు ఎక్కువగా ఉందని, గుండుమల్లె మన రాష్ట్ర పుష్పమని, ఈ సాగును కూడా ఆయా జిల్లాల్లో ప్రోత్సహించడం ద్వారా అధిక జీవీఏ సాధించవచ్చన్నారు. అలాగే మామిడి రైతులకు మామిడి కవర్లు అందించి, నాణ్యత బాగుండేలా రైతులను ప్రోత్సహిస్తే ఇందులో మరింత ఎక్కువ జీవీఏ సాధించవచ్చన్నారు. ప్రాథమిక రంగంలో జీవీఏ వృద్ధి లక్ష్యాలు సాధించడానికి 6 వ్యూహాత్మక సాధనాలు (స్ట్రాటజిక్ లీవర్స్ ) రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్లు తమ తమ జిల్లాలో ఈ రంగంలో ఎక్కడెక్కడున్నాము, ఎక్కడ వెనుకబడ్డాము అనేది ఎప్పటికప్పుడు సమీక్షించుకుని, జీవీఏ వృద్ధి లక్ష్యాలు సాధించాలన్నారు. పాలు, మాంసం, గుడ్డు ఉత్పత్తిలో కూడా జిల్లాలు గణనీయమైన వృద్ధి సాధించాలని దానికి తగ్గట్లు వ్యూహాత్మకంగా పనిచేయాలని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ చెప్పారు..

# కలువాయిని తిరుపతిలో ఎందుకు కలపాలి?

**- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



కలువాయి (నెల్లూరు), డిసెంబరు 17 ప్రభాతవార్త: కలువాయి మండలానికి అన్ని విధాల సౌకర్యంగా ఉండే నెల్లూరు జిల్లాను వదలి తిరుపతి జిల్లాలో కలపవల్సిన అవసరం ఏమి వచ్చిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ కలువాయి మండల వాసి ఎస్ఎస్ఆర్ నాయుడు ఆద్వర్యంలో తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు జిల్లా ముద్దు ఉద్యమ కలువాయి జెఏసి, టిడిపి సీనియర్ నాయకులు, బిజెపి నాయకులు కలిసి విజయవాడ దగ్గర స్వర్ణభారత్ ట్రస్టులో బుధవారం మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడ్ని కలిసి వినతి పత్రం అందజేశారు. మా ప్రాంత వాసుల మొర ఆలకించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేయాలని ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతిని కోరారు. టిడిపి నాయకులు నాగిరెడ్డి రాజారెడ్డి, పెరంకొండ వేణునాయుడు, మజ్జిగ పెంచలరెడ్డి, రాపూరు దశరదరామిరెడ్డి, సుల్తాన్, బిజెపి సీనియర్ నాయకులు, సన్నపనేని వేణు గోపాల్ నాయుడు, రాపూరు ఎఎంసి డైరక్టర్ దండు పెంచలయ్య, కలువాయి బిజెపి అధ్యక్షులు జి.మల్లికార్జున నాయుడు, రాపూరు బిజెపి అధ్యక్షులు దూడల పెంచలయ్య, తదితరులున్నారు.

## 'సేవ్ కలువాయి అంటూ' జలదీక్ష



కలువాయి (నెల్లూరు), డిసెంబరు 17 ప్రభాతవార్త: "సేవ్ కలువాయి అంటూ" కలువాయి మండలం ప్రజలు వినూత్న తరహాలో పెన్నానదిలో దిగి నిరసన తెలిపారు. నదిలో దిగి జలదీక్ష చేశారు. కలువాయిని నెల్లూరులో కలిపే వరకు తమ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఏప్రాతిపదికన కలువాయిని తిరుపతిలో కలుపుతారని వారు ప్రశ్నించారు. రాజకీయ స్వార్ధంతో కలువాయిని తిరుపతిలో కలిపితే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. 9వ రోజు రిలే నిరాహార దీక్షలో గ్రామ మాజీ సర్పంచ్ విశ్రాంత ఉపాధ్యాయులు గుడిగుంట శ్రీనివాసులతోపాటు ఉయ్యాలపల్లి ప్రజలు దీక్షలో పాల్గొనగా యుటిఎఫ్, విఐఎలు ఆశా, పొదుపు మహిలు సంఘీబావం తెలిపారు 'గురువారం స్వచ్చంద" బంద్‌కు జెఏసి పిలుపునిచ్చింది. వ్యాపాం సంస్దలు, విద్యాసంస్దలు, ప్రవేటు కార్యాలయాలు స్వచ్చంధంగా మూసివేయనున్నట్లు ఆందోళన కారులు తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు మూపిస్తామని వారు పేర్కొన్నారు.

# హోంమంత్రి అనితకు లోకేష్ ప్రశంస



విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి: కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను యజ్ఞంలా పూర్తి చేశారని హోం మంత్రి అనితను మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. పోస్టుల భర్తీని అడ్డుకునే కుట్రలను అనిత సమర్థంగా ఎదుర్కొన్నారని కితాబు ఇచ్చారు. హోంమంత్రితో పాటు అధికార యంత్రాంగానికి లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. తాను యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను హోంమంత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను ఒక యజ్ఞంలా పూర్తి చేశారంటూ మంత్రి అనితకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాను. కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నా హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన గౌరవ హోం మంత్రి వంగలపూడి అనితకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హోంమంత్రి పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హోం మంత్రికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

# యూరియా కొరతతో రైతులకు చుక్కలు

**- ఎక్కడా లభ్యం కాకపోవడంతో ఇబ్బందుల్లో అన్నదాత**

చిత్తూరు, డిసెంబరు 17 ప్రభాతవార్త: యూరియా కొరత తీవ్రంగా వుండటంతో పంటలు సాగు చేస్తున్న రైతులకు చుక్కలు కన్పిస్తున్నాయి. యూరియా కోసం ఆర్‌బికెలు, మండల కేంద్రాల్లోని ఎరువుల ఏజెన్సీలు, సహకార సంఘాల వద్దకు వెళ్తున్నప్పటికీ ఎక్కడా యూరియా లభ్యం కాని పరిస్థితి నెలకొంది. పంటల సాగుకు ప్రస్తుతం నీరు సమృద్ధిగా వున్నప్పటికీ యూరియా లేకపోవడంతో పైర్లు ఏపుగా పెరగక పోవడంతో ఈసారి దిగుబడి తక్కువ అవుతుందని రైతులు విలపిస్తున్నారు. ఓ వైపు జిల్లాలో ఒక్క బస్తా యూరియా లభించక రైతులు అల్లాడుతుంటే వ్యవసాయ శాఖ మాత్రం ఇందుకు విరుద్ధంగా రైతులకు సరిపడ యూరియా నిల్వలు వున్నాయని, జిల్లాలో ఎక్కడా యూరియా కొరత అనే మాట లేదని ప్రకటనలు ఇస్తుండటంతో రైతులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. గత పది రోజులుగా జిల్లా కేంద్రం చిత్తూరుతో పాటు పరిసర మండలాలైన బంగారుపాళ్యం, పూతలపట్టు, యాదమరి, జిడినెల్లూరు, గుడిపాల తదితర మండలాల్లో యూరియా కొరత తీవ్రంగా వుంది. ఈ మండలాల్లో వ్యవసాయ శాఖ అధికారుల వద్దకు వెళ్ళి యూరియా పరిస్థితిని రైతులు అడిగితే మండలానికి అవసరం కంటే ఎక్కువ యూరియా పంపిణీ చేశామని, రైతులు ఇబ్బంది పడకుండా వుండటానికి యూరియా తెప్పిస్తున్నామని, వారం రోజుల్లో రావచ్చునని, వచ్చిన వెంటనే ఆర్‌బికెల ద్వారా రైతులకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామనే సమాధానం వస్తోంది.



### రబీకి సరిపడ యూరియా

**- 20,183 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక**

జిల్లాలో రబీ సీజన్‌లో పంటల సాగుకు అవసరం అయ్యే యూరియాను పంపిణీ చేయడానికి వ్యవసాయశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు చిత్తూరు జిల్లా పరిధిలో 2025-26 రబీ సీజన్‌లో అన్ని రకాల పంటల సాగు చేయడానికి 20,183 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని గుర్తించి ఆ మేరకు వ్యవసాయ శాఖ ప్రణాళికను తయారు చేసింది. జిల్లాలో ఈ ఏడాది అక్టోబర్ 1నాటికి 2,047 మెట్రిక్ టన్నుల యూనియా ప్రారంభ నిల్వలు అందుబాటులో వున్నాయి. డిసెంబర్ 31వ తేదీ వరకు రైతులకు మొత్తం 5,747 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 6,617 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో వుంచారు. అలాగే డిసెంబర్ నెలాఖరు నాటికి జిల్లాకు మరో 600 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులోకి రానుంది. జిల్లాలో ఇప్పటి వరకు 4,217 మెట్రక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి. ఈ నెల 11వ తేదీ నుండి డిసెంబర్ నెలాఖరు వరకు రైతులకు 1,247 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం 2007 మెట్రిక్ టన్నుల యూరియా ఆర్ఎస్‌కెలు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్, హోల్‌సేల్ డీలర్లు, కో-ఆపరేటివ్ సొసైటీలు, కంపెనీ గోడౌన్లలో అందుబాటులో వుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎరువుల కొరత లేదని వ్యవసాయ శాఖ పేర్కొంది. అలాగే నానో యూరియా, నానో డిఎపిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఇవి సాంప్రదాయక ఎరువులకు వంద శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయి.

# వైసిపి నేతల అక్రమాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు వెల్లువ

**● వారసత్వ భూమిపై మోసపూరిత రిజిస్ట్రేషన్.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి ● ఇంటి తనఖా పేరు మోసం.. డబ్బులు చెల్లించమని అడిగితే చంపుతామని బెదిరింపులు ● అర్జీలు స్వీకరించిన గుంటూరు కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి నాని, ఎపి స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు**

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామానికి చెందిన జయరాం అఖండ నాయక్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ తమ గ్రామ పరిధిలో వృత్తిరీత్యా కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాను. 2019-20 సంవత్సరంలో ఆర్‌అండ్‌బి డిపార్ట్మెంట్ పరిధిలో గుట్టపల్లె-కోన నుంచి సంబేపల్లె వరకు (వయా శెట్టిపల్లె) సుమారు 20 కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మత్తుల పనులకు సంబంధించిన టెండర్ తనకు లభించింది సదరు పనిని పూర్తిగా నిర్వహించాను. అయితే అప్పటి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యం. చిదంబర్ రెడ్డి అనే వ్యక్తి అన్యాయంగా జోక్యం చేసుకుని సదరు పనులకు సంబంధించిన బిల్లుల మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఈ ఘటన వల్ల తనకు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు కలిగాయి. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు గుంటూరు కార్పొరేషన్ మేయర్ కోవెలమూడి నాని, ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘు రామరాజులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం ఎంసీ కొత్తూరు గ్రామానికి చెందిన బాలాజీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబానికి చెందిన సర్వే నెంబర్ 302/2, విస్తీర్ణం 2.45 సెంట్లు గల పిత్రార్జిత భూమిని ఇప్పటికీ తామే అనుభవంలో ఉంచుకుని సాగు చేసుకుంటున్నాం. అయితే శ్రీహరి కుమార్ రాజు అనే వ్యక్తి 1407 2008 తేదీన తమకు తెలియకుండా తమ తండ్రిని మోసం చేసి ఆ భూమిని తన పేరున రాసించుకున్నాడు. ఆ సమయంలో తాము అందరం మైనర్లుగా ఉండటంతో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ విషయం తెలియకపోయింది. ఇప్పుడు విషయం తెలిసిన తరువాత సంబంధిత అధికారులను ఆశ్రయించినా ఇప్పటి వరకు న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకోని ఈ వ్యవహారాన్ని సమగ్రంగా విచారించి మోసపూరితంగా రాసుకున్న రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తమ పిత్రార్జిత భూమిని తిరిగి తమకు అప్పగించాలని కోరారు.

కృష్ణా జిల్లా గుడివాడ మండలం లింగవరం గ్రామానికి చెందిన సురేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పెదపాడు మండలం వసంతవాడ గ్రామానికి చెందిన వెంకట శ్రీరామ మూర్తి, జ్యోతి రవితేజ, నవ్యశ్రీ అనే వ్యక్తులు తమ ఇంటిని తనఖా పెట్టి 21122022 తేదీన తన వద్ద నుంచి రూ.5,00,000/ (అక్షరాలా ఐదు లక్షల రూపాయలు) తీసుకున్నారు. ఒక సంవత్సరంలో మొత్తం సొమ్మును తిరిగి చెల్లిస్తామని నమ్మబలికారు. అయితే ఒక సంవత్సరం గడిచి రెండు నెలలు అయినప్పటికీ సొమ్ము తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పలుమార్లు డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే "మేము ఇవ్వము, మాకు రాజకీయంగా బలమైన వ్యక్తుల మద్దతు ఉంది అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల మరలా డబ్బులు అడిగిన సందర్భంలో తమ వద్దకు వస్తే చంపుతామని బెదిరింపులు చేశారు. తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ప్రకాశం జిల్లా త్రిపురాంతకము గ్రామానికి చెందిన రమేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 134 1ఏ1 లో భూమి కలదు. ఆ భూమి నిషేదిత జాబితలో ఉన్నది. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ సంప్రదించగా ఆ భూమి పట్టా భూమి అని చెప్పారు. నిషేధిత జాబితాలో కొనసాగుతుండ టంతో ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి నెలకొంది. తాను ముడివేముల గ్రామానికి చెందిన అన్నసూయ వద్ద నుండి సదరు స్థలాన్ని కొనుగోలు చేసి స్వాధీనం చేసుకున్నాను. కావున సంబంధిత అధికారుల చేత సదరు భూమిని సమగ్రంగా పరిశీలించి నిషేధిత జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరాడు.

అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం మజాకోరువువారిపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 12413లో ఉన్న భూమిని తమ తాత ఆకుల వెంకటస్వామి, తమ తండ్రి నారాయణప్పలు 1955 సంవత్సరం నుంచే సుమారు 50 ఏళ్లుగా సాగు చేసుకుంటూ వచ్చారు. అయితే అదే గ్రామానికి చెందిన మునిరెడ్డి, అమ్మిరెడ్డి, రవీంద్రరెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు కలిసి తాము సాగు చేస్తున్న భూమికి సంబంధించి తనకు తెలియకుండా ప్రభుత్వానికి తప్పుడు రికార్డులు సమర్పించి భూమిని అక్రమంగా తమ పేర్లపై నమోదు చేసుకుని తరువాత ఇతరులకు విక్రయించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినప్పటికి ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంకు చెందిన మందమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం వేలుబండ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 500 చదరపు గజాల స్థలం ఉంది. సదరు స్థలం చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయింది. అయితే తమ స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించారు. కావున తమ స్థలాన్ని గుర్తించి తమ న్యాయం చేయాలని కోరారు.

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం దేవలం కురవపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ముష్టూరులో సర్వే నంబర్లు 179, 182లలో విస్తీర్ణం 4.39 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి తన, నారాయణ అనే వారిపై పేరుపై పట్టా మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం, ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



## పోష్‌పై అవగాహన ఉండాలి

**● ఇబ్బంది పెడితే భయపడకుండా వెంటనే తెలియజేయాలి ● విద్యార్థినులతో మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ శైలజ**

శ్రీకాకుళం, డిసెంబరు 17 ప్రభాతవార్త: లైంగిక వేధింపులను ఎదుర్కొనేందుకు మహిళలకు చట్టాలపై అవగాహన అత్యంత కీలకం, భయం వల్ల మౌనం పాటించకుండా ధైర్యంగా ముందుకు రావాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు గౌరవం, భద్రతతో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిన మౌళిక హక్కు అని అన్నారు. ఎచ్చెర్ల ఐఐఐటి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోష్, లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లైంగిక వేధింపులు అనేవి కేవలం శారీరకమే కాకుండా, మాటలు, సంకేతాలు, అసభ్య వ్యాఖ్యలు, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా కూడా జరుగుతాయని విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. పని చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించేందుకు 2013లో పిఓఎస్‌హెచ్ చట్టం అమలులోకి వచ్చింది, ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరి. కమిటీలు బలంగా పనిచేస్తేనే భయరహిత వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన మహిళపై ఒత్తిడి, బెదిరింపులు, ప్రతీకార చర్యలు తీసుకోవడం చట్టరీత్యా నేరమని, మహిళా కమిషన్ ఫిర్యాదుదారుల గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు అవగాహన పొందేలా సెమినార్లు, వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇబ్బంది ఏదైనా ఉంటే తప్పకుండా తెలియజేయాలని, మహిళా కమిషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్, ఎచ్చెర్ల ఐఐఐటి ఛాన్సలర్ ప్రొఫెసర్ కొత్తా మధుమూర్తి, ఐఐఐటి డైరెక్టర్ కె. బాలాజీ, పరిపాలనాధికారి రామకృష్ణ, డీన్ డా. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో మెరిసిన అనంత ఆణిముత్యం

**హరికృష్ణ ప్రసాద్‌కు 22వ ర్యాంకు**



అనంతపురం, డిసెంబరు 17 ప్రభాతవార్త బ్యూరో: సివిల్ సర్వీస్ ఫలితాల్లో అనంతపురం జిల్లా కుర్రాడు అత్యుత్తమ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారు. ఆత్మకూరు మండలం సిద్ధిరాంపురం గ్రామానికి చెందిన తాళ్లూరు హరికృష్ణ ఈ ఏడాది సివిల్ సర్వీస్ పరీక్ష ఫలితాల్లో 22వ ర్యాంక్ సాధించడం విశేషం. హరికృష్ణ ప్రసాద్ ఐఈఎస్‌లో మంచి ర్యాంకు సాధించడం పట్ల ప్రజల్లో వ్యక్తం అవుతోంది. సామాన్య రైతు కుటుంబం తల్లూరు నిర్మల, తల్లూరు వెంకటేశ్వర ప్రసాద్ దంపతులకు హరికృష్ణ ప్రసాద్ జన్మించారు. చిన్నప్పుడు నుంచి కష్టపడి చదివి రాణించారు. ఢిల్లీ ఐఐటి నుంచి గ్రాడ్యుయేషన్ తీసుకున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా కుప్పంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. హరికృష్ణ ప్రసాద్‌కు సివిల్ సర్వీస్ పరీక్షల్లో మంచి ర్యాంకు రావడం పట్ల అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సంబంధించి అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హర్షం వ్యక్తం చేయడంతో పాటు హరికృష్ణ ప్రసాద్‌కు ఫోన్ చేసి అభినందించారు.

## పరకామణి చోరీ: జగన్ వ్యాఖ్యలపై సాధుపరిషత్ ఫైర్



విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: పరకామణి చోరీని చిన్న కేసు అని మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యానించడంపై సాధుపరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. హిందువులంటే వైఎస్సార్సీపీ నేతలకు అంత హీనంగా కనిపిస్తున్నారా అని ఏపీ సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆగ్రహించారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామిని కించపరిచేలా జగన్ మాట్లాడతారా అని, ఆయన వ్యాఖ్యలు వింటుంటే గుండె పగిలిపోతోందని మండిపడ్డారు. వేంకటేశ్వరస్వామి గురించి మాట్లాడేటప్పుడు ఎంతో భక్తిభావంతో ఉండాలని హైకోర్టు మొట్టికాయలు వేసినా జగన్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. హిందూ మతం, దేవాలయాలపై దాడి చేయడమే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుందని అన్నారు. ఆ పార్టీ నేతలు హిందువుల పక్షాన ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలని శ్రీనివాసానంద సరస్వతి నిలదీశారు. "హిందువులంటే వైఎస్సార్సీపీ నేతలకు అంత హీనంగా కనబడుతున్నారా. వెంకటేశ్వరస్వామిని కించపరిచేలా మాజీ సీఎం జగన్ మాట్లాడతారా. మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు చూస్తే గుండె పగిలిపోతుంది. వెంకటేశ్వరస్వామి గురించి మాట్లాడేటప్పుడు ఎంత భక్తిభావంతో మాట్లాడాలి. హైకోర్టు మెట్టికాయలు వేసినా జగన్‌కు బుద్ధి రాకపోతే ఏం చేయలేం. హిందూ మతం, దేవాలయాలపై దాడి చేయడమే వైఎస్సార్సీపీ పనిగా పెట్టుకుంది. హిందువులకు చేసిన మంచిపని ఒక్కటైనా వైఎస్సార్సీపీ నేతలు చెప్పగలరా. వైఎస్సార్సీపీ నేతలు ఏ రోజు హిందువుల పక్షాన నిలబడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## షర్మిలకు బర్త్‌డే విషెస్ చెప్పిన సిఎం, డిసిఎం

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం తన 51వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా షర్మిలకు సిఎంతోపాటు వివిధ పార్టీల నేతలు రాజకీయ పార్టీలకు అతీతంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా షర్మిలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి జన్మదిన శుభాకాంక్షలు. ఆమెకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అని చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు ఆమెకు చిరాయువు, సుఖ సంతోషాలు అందించాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. అయితే, షర్మిల సోదరుడు, వైసీపీ అధినేత జగన్ మాత్రం ఆమెకు బహిరంగంగా శుభాకాంక్షలు తెలుపలేదు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న రాజకీయ విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం మరోసారి వారి మధ్య దూరాన్ని స్పష్టం చేస్తోంది.

18-12P g7exHMNWJQE.qxd:18-12P g7exHMNWJQE.qxd 1/1/02 6:28 AM Page 1





# దుర్గమ్మవారి ఆలయంలో అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే

- చైర్మన్ రాధాకృష్ణ, ఇఓ శ్రీనానాయక్ వెల్లడి
- రూ.10లక్షల విలువైన పరికరాల విరాళం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 17 ప్రభాతవార్త: శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో ఇకపై అన్ని సేవలు ఆన్‌లైన్లో సులభంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ఆలయ ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణలు వెల్లడించారు. బుధవారం ఆలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మాత భక్తులకు అన్ని సేవలు అందుబాటులోకి తేవడానికి అవసరమైన కంప్యూటర్ పరికరాలను దాతలు అందించారని తెలిపారు. ఇఓ మాట్లాడుతూ 300 సిసి కెమేరాలతో కూడిన కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే భవానీ దీక్షల్లో ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 5.27లక్షల మంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నారన్నారు.ఈ సందర్భంగా దీక్షల విరమణ ఉత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

### ఆన్‌లైన్ కోసం విరాళం

బుదవారం రు.10,13,000ల విలువైన కంప్యూటర్లు, ప్రింటర్లు, యుపిఎస్ తదితర పరికరాలను దాతలు లక్ష్మీనరసయ్య చౌదరి, బార్య నాగేశ్వరి, వారి కుటుంబసభ్యులు అశోక్‌చౌదరి, అలేఖ్య, అంజలి, అద్వీక, అవినాష్‌చౌదరి, లీల, సర్వచౌదరి, అర్జున్‌చౌదరి లు ఇఓ, చైర్మన్లకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

### హుండీ లెక్కింపుల్లో రు.1,27,90,645లు

దుర్గమ్మవారికి శ్రీ భవానీ దీక్షల విరమణల ఉత్సవాల్లో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా రు.1,27,90,645లు లభించినట్లు ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. బంగారం 18 గ్రాములు, వెండి 2 కెజిల 474గ్రాములు లభించాయన్నారు. గురువారం కూడా లెక్కింపులు కొనసాగుతాయని ఇఓ తెలిపారు.



# రైళ్లలో పరిమితి మించిన లగేజికి అదనపు ఛార్జీలు

ఇకపై 10 గంటల ముందే రిజర్వేషన్ చార్టు తయారీ




న్యూఢిల్లీ, డిసెంబరు 17: పరిమితికి మించి రైల్వేల్లో లగేజిని తీసుకెళుతున్న సంఘటనలపై రైల్వేశాఖ దృష్టిసారించింది. అధిక లగేజిపై అదనపు ఛార్జిలు వసూలు చేసేందుకు నిర్ణయించింది. ఎసి మొదటి తరగతిలో 70 కిలోలవరకూ లగేజికి అనుమతి ఉంటే ఎసి టూటైర్‌లో 50 కిలోలవరకూ లగేజికి అనుమతి ఉంది. అలాగే ఏసీ త్రీటైర్‌లో 40 కిలోల లగేజివరకే అనుమతి ఉంది.జనరల్ బోగీలో 35 కిలోల లగేజివరకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఆపై లగేజిలకు రైల్వే రవాణా నిబంధనలను అనుసరించి అదనపు ఛార్జిలు వసూలు చేస్తారని రైల్వేశాఖప్రకటించింది. అలాగే పరిమితికి మించిన సైజులో ఉన్న బ్యాగ్‌లపైనా జరిమానా ఉంటుందని రైల్వే శాఖ వెల్లడించింది.

**10 గంటలకు ముందే చార్ట్ తయారీ**

అలాగే రైలు ప్రయాణాల్లో అనిశ్చితిని తొలగించేందుకు రిజర్వేషన్ చార్టులను మరింత ముందుగానేప్రకటించాలనినిర్ణయించింది. ఇప్పటివరకూ రైలు బయలుదేరడానికి నాలుగు గంటలముందు తయారుచేసే రిజర్వేషన్ చార్టును ఇకపై 10గంటలముందుగానే ఖరారుచేయనున్నది. ఇందుకు సంబంధించి చార్ట్ తయారీ షెడ్యూలును రైల్వేబోర్డు అప్‌డేట్‌చేసింది. సుమారు 10 గంటలముందే టికెట్‌స్టేటస్‌ను చెక్‌చేసుకోవడం ద్వారా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లుచేసుకోడానికి వీలుంటుందని రైల్వేశాఖ భరోసా ఇస్తోంది. ఉదయం ఐదునుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు బయలుదేరే రైళ్లకు తొలిచార్టు ముందురోజు రాత్రి 8 గంటలకే రూపొందిస్తారు. మధ్యాహ్నం రెండునుంచి రాత్రి 11.59 గంటలవరకూ అర్ధరాత్రి 12 గంటలనుంచి ఉదయం ఐదు గంటలవరకూ బయలుదేరే రైళ్ల తొలిచార్టునుకనీసం పదిగంటలముందు రూపొందించాలనిరైల్వేబోర్డు నిర్ణయించింది. అన్ని జోనల్ కార్యాలయాలకు లేఖలు రాసింది.

# ఢిల్లీలో భారీగా నకిలీ మందుల పట్టివేత

## ఇద్దరి అరెస్టు, కల్తీ ఆయింట్‌మెంట్ల బాక్స్‌లు, ఇతర ఔషధాలు జప్తు

**హైదరాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో భారీగా నకిలీ మందులు పట్టుబడ్డాయి. ఢిల్లీ పోలీసులు, డ్రగ్స్ అధికారులు సం యుక్తంగా చేబట్టిన దాడుల్లో ఐదు కోట్ల రూపాయల విలువ చేసే ఔషధాలు, రా మెటీరియల్, కల్తీ ఆయింట్‌మెంట్ల బాక్స్‌లు లభ్యమయ్యాయి. ఈ సందర్భంగా ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా మరికొందరు పారిపోయారు. ఢిల్లీ సమీపంలోని ఘజీయాబాద్‌లో నకిలీమందుల కార్ఖానా వున్నట్లు అందిన సమాచారంపై ఢిల్లీ పోలీసులు, డ్రగ్స్ అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో బెట్నోవెట్ సి, క్లోబ్ జి ఆయింట్‌మెం ట్ల బాక్స్‌లు నకిలీవి పెద్ద సంఖ్యలో లభ్యమయ్యాయి. ఘజీయాబాద్‌లో దాడులు చేశాక ఢిల్లీ లోని తెలివారలో గల ఓ గోదాములో నకిలీ మందులు వున్నాయన్న సమాచారంపై దాడులు చేయగా అక్కడ కూడా భారీగా కల్తీ సరుకు పట్టుబడింది. దీంతో తపాటు 3700 కిలోల రా మెటీరియల్ దొరి కింది. దీనిని నకిలీ మందుల తయారీకి వాడుతున్నట్లు తేలింది. చర్మ సంబంధ వ్యాధులకు వాడే ఆయింట్‌మెంట్లను ఈ ముఠా కల్తీ చేస్తున్నట్లు తేలింది. ఇక్కడ విశాల్ గుప్తా. గౌరవ్ భగత్ అనే ఇద్దరిని అరెస్టు చేశారు. 2019 నుంచి వీరు నకిలీ ఔషధాలు అమ్ముతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఢిల్లీ డిసిపి (క్రైం) ఆదిత్య గౌతం ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.

ఉద్గం పథకం పేరిట సైబర్ నేరగాళ్ల కొత్త మోసాలు

# లింకులు పంపి దోచేస్తున్న కేడీలు

## అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసుల సూచన

**హైదరాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల బరితెగింపు కొత్త రూపం సంతరిం చుకుంది. ఇప్పటి వరకు ట్రేడింగ్, డిజిటల్ అరెస్టు, మాట్రిమోనియల్ వంటి నేరాలతో అమాయకులను నిండా ముంచిన నేరగాళ్లు ఇప్పుడు ఆర్‌బిఐ కొత్తగా ప్రవేశపెట్టిన ఉద్గం పథకాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని మోసాలకు దిగసాగారు. ఈ మోసాలను ఓసారి పరిశీలిస్తే దేశ వ్యాప్తంగా కోట్లాది మంది తమ బ్యాంకులోని ఖాతాలలో చిన్న మొత్తాలను అలాగే వదిలేసి ఖాతాలను నిర్వహించడం లేదు. ఇలాంటి ఖాతాలు కోట్ల సంఖ్యలో వున్నట్లు దీనివల్ల 30 వేల కోట్ల రూపాయలు బ్యా ంకుల్లో నిర్వహణ లేకుండా వున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. బ్యాంకుల ఖాతాలతో పాటు చిన్నా చితక ఎఫ్‌డిలు, డెవిడెండ్లు, షేర్లు, మ్యూచువల్స్ ఫండ్స్ కూడా లక్షల సంఖ్యలో వుండి పోయాయి. ఏళ్ల తరబడి వీటి నిర్వహణ చూడని ఖాతాదారులు వాటిని వెంటనే మూసివేయడం లేదా సవ్యంగా నిర్వహించి అందులోని డబ్బులను తీసుకోవాలని ఆర్‌బిఐ కోరింది. ఇందు కోసం ఉద్గం పేరిట ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది. మీ ధనం... మీ హక్కు పేరిట ఆర్థిక శాఖ ఈ పథకం అమలు చేసింది. ఈ పథకం వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు వుంటుంది. రెండు నుంచి పదేళ్ల వరకు నిర్వహణలో లేని ఖాతాల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే ఈ పథకాన్ని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటు న్నారు. ఆర్‌బిఐ పేరిట ఎస్‌ఎం ఎస్‌లు లేదా లింకులు పంపుతూ అనేక మందిని మోసం చేస్తున్నారు. నిర్వహణ చూడని ఖాతాదారులు వీటిని పట్టించుకోవడం లేదు.

బ్యాంకు ఖాతాలు కలిగి నిర్వహణ చూడని వారు తమకు వచ్చిన మెసేజ్‌లు, లింకులు నిజమైనవి గా భావిస్తూ సైబర్ నేరగాళ్ల లింకులను ఓ పెన్ చేస్తే అంతే సంగతులు. ఇలా లింకులను క్లిక్ చేసిన ఢిల్లీ, హరియాణా, తమిళనాడుకు చెందిన కొందరు తమ బ్యాంకుల్లో వున్న లక్షలాది రూ పాయలు పోగొట్టుకున్నారు. ఐడి, పాస్ వర్డ్‌లు, ఓటిపిలు పంపుతూ నిమిషాల వ్యవధిలో ఖా తాలను ఈ నేరగాళ్లు ఖాళీ చేస్తున్నారు. ఈ తరహా మోసాలపట్ల అందరు అప్రమత్తంగా వుండాలని, ఫోన్‌లలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిటిలు, పాస్ వర్డ్‌లు ఎవరికీ చెప్పవద్దన సైబర్ క్రైం పోర్టల్ అధికారులు, సైబర్ క్రైం పోలీసులుకోరుతున్నారు. ఎలాంటి అను మానం వున్నా 1930 లేదా సమీప పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు కోరుతున్నారు.

# చైనా నేరగాడితో దోస్తీ చేసిన ముంబయి సైబర్ నేరస్థుడి అరెస్టు

**హైదరాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఆదిత్యా బిర్లా గ్రూపు కంపెనీ పేరుతో సోషల్ మీడియాలో నకిలీ ప్రకటన వుంచి ట్రేడింగ్‌లో భారీ లాభాలు ఇస్తామని నమ్మించి అమాయకులను మోసం చేసిన ఓ నేరగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ నేరగాడు చైనా సైబర్ నేరగాడితో దోస్తీ చేసినట్లు తేలింది. పట్టుబడ్డ నేరగాడు హైదరాబాద్‌లో ఓ వ్యాపారిని 32 లక్షల రూపాయలు మోసం చేసినట్లు తేలింది. నెల రోజుల క్రితం సో షల్ మీడియాలో వచ్చిన ప్రకటనను నమ్మిన వ్యాపారి దీనిని క్లిక్ చేయగా సదరు నేరగాడు ఫోన్‌లో మాట్లాడాడు. అనంతరం సైబర్ నేరగాడు వ్యా పారిని మాటల్లో ముంచెత్తి ట్రేడింగ్‌లో లాభాలుంటాయని చెబుతూ తాను సూచించిన వాటిలో పెట్టుబడులు పెట్టాలని సూచించి 32 లక్షల రూపా యలు కాజేశాడు. దీని తరువాత సైబర్ నేరగాడు పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా వి చారించగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది ముంబాయికి చెందిన ఒమర్‌గా తేలింది. అతను చైనా సైబర్ నేరగాడితో కలిసి కొంతకాలంగా భారత్‌లో గో ల్‌మాల్ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఇతని ముఠాలో గుజరాత్‌కు చెందిన రిషీ తుషార్, వినాయక్ రాజేందర్‌లు వున్నారని తేలింది. వీరంతా చైనా నేరగాడికి మ్యూల్ ఖాతాలు ఇస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

దేశ వ్యాప్తంగా 12 కేసుల్లో వీరు నిందితులుగా తేలింది. ఈ క్రమంలో చైనా నేరగాడికి 50 లక్షల రూపాయలు క్రిప్టో కరెన్సీ ద్వారా ఇచ్చినట్లు తేలింది. పట్టుబడ్డ ఒమర్ నుంచి లాప్‌టాప్‌తో పాటు సెల్‌ఫోన్‌ను ఇం కొన్ని వస్తువులను జప్తు చేశారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్ల పట్టివేత

## 44 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గంజాయితో పాటు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడుతున్న ఈగల్ (పూర్వపు టి. నాబ్) పోలీసులు బుధవారం నాడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించగా ఇద్దరు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 22 లక్షల రూపాయల విలువచేసే 44 కిలోల గంజాయి జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో ఈగల్ పోలీసులు, రైల్వే పోలీసులు తరచూ దాడులు నిర్వహిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం ఉదయం ఈగల్ పోలీసులు, రైల్వే పోలీసులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై దాడులు చేబట్టారు. ఇక్కడ అను మానిత ప్రయాణీకులను తనిఖీ చేయగా ఇద్దరువ్యక్తుల వద్ద సంచుల్లో వున్న 44 కిలోల గంజాయి పట్టుబ డింది. గంజాయితో పట్టుబడ్డ వ్యక్తుల ను ఢిల్లీకి చెందిన మింటూ, నూర్ ఆలంగా గుర్తించారు. వీరిద్దరు ఢిల్లీకి చెందిన బడా డ్రగ్స్ స్మగ్లర్ రహమాన్ కోసం దందా చేస్తున్నట్లు తేలింది. విజయనగరం నుంచి సికింద్రాబాద్‌కు గంజాయితో వచ్చిన వీరు ఇక్కడినుంచి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఢిల్లీకి గంజాయి తరలించాలని పథకం పన్నారు. పట్టుబడ్డ ఇద్దరిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

# సోనూసూద్ ఉదారం

500 మంది మహిళలకు ఉచిత రొమ్ముకేన్సర్ చికిత్స



**ముంబయి, డిసెంబరు 17:** బాలీవుడ్ నటుడు, రియల్ హీరో గా పేరొందిన సోనూసూద్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది మహిళలకు చికిత్స చేయించా రు. తన ఫౌండేషన్ ద్వారా ఈ చికిత్సలకు అయిన ఖర్చును భరించా మని సోనూసూద్ తెలిపారు. ఇది ప్రారంభమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపడ తామని వివరించారు. మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపైన మరింత దృష్టి సారించినట్లు సోనూసూద్ పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్ బాధిత మహిళలు 500 మందిని మేం కాపాడగలిగాం. శస్త్రచికిత్సతో వారందరికీ కొత్త జీవితం లభించింది. 500 కుటుంబాలలో ఆనందం నింపినందుకు సంతోషంగా ఉందన్నారు.

# వడివడిగా తెలంగాణ కొత్త హైకోర్టు

- రాజేంద్రనగర్‌లో నిర్మాణంలో ఉన్న హైకోర్టు భవన సముదాయం
- రూ.2,583 కోట్లతో కట్టడాలు
- పనులను పరిశీలించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్



హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: రాజేంద్రనగర్‌లో నిర్మాణంలో ఉన్న కొత్త హైకోర్టు భవన సముదాయం పనుల పురోగతిని రవాణా, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ బుధవారం పరిశీలించారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్లు (బిల్డింగ్స్, ఎలక్ట్రికల్), ఆర్‌అండ్‌బీ ఫీల్డ్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్ సంస్థ డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు, కన్సల్టెంట్లు టీమ్ వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు పాల్గొన్నారు. పనుల వేగం, క్రమబద్ధత, నాణ్యతను వికాస్ రాజ్ సమీక్షి ంచి, వివిధ దశల పూర్తి కాలపట్టి కలను ఖరారు చేశారు.తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక న్యాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా చేపట్టిన ఈ కొత్త హైకోర్టు భవన సముదాయానికి రూ.2,583 కోట్ల పరిపాలనా అనుమతి ఉంది. మొత్తం 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం సాగుతోంది. ఇందులో సివిల్, ఎలక్ట్రికల్, ఎంఈపీ పనులకు రూ.1,980 కోట్లు, ఫర్నిచర్,ఆపరేటివ్ పరికరాలకు రూ.603 కోట్లు కేటాయించారు. 2024 డిసెంబర్ 7న జారీ చేసిన జీఓ ఆర్‌టీ నెం.827 ద్వారా పరిపాలనా ఆమోదం లభించింది.పనుల సమీక్షలో భాగంగా, డ్రాయింగ్‌లను ముందుగానే సమర్పిం చాలని కన్సల్టెంట్లను వికాస్ రాజ్ ఆదేశించారు. తద్వారా కార్మికులు, సామగ్రి, యంత్రాల సమర్థ వినియోగం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. పనుల పూర్తి కార్యక్రమాన్ని చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్), కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్ కలిసి రూపొందించాలని, దానిపై తరచూ సమీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశిం చారు. ఒప్పందంలో పేర్కొన్న మైలురాళ్ల ప్రకారం పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. న్యాయ అధికారుల సూచనలకు అనుగుణంగా మార్పు చేసిన నమూనాలను ఆలస్యం లేకుండా సిద్ధం చేసి, అనుమతులు పొందాలని కన్సల్టెంట్లకు ఆదేశించారు. జోన్2కు సంబంధించిన అటవీ అనుమతులు సహా అన్ని క్లియరెన్సులను త్వరితగతిన పూర్తిచేయాలని చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు సూచించారు.డిజైన్ మార్పుల వల్ల ఏర్పడిన ఆలస్యాలను అధిగమించేందుకు ఆర్ అండ్ బి శాఖ, కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్ సమన్వ యంతో పనిచేయాలని, ప్రాజెక్టును సమయానికి పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ స్పష్టం చేశారు.



# ప్రభాకర్ రావు కస్టడీ నేటితో పూర్తి

## సుప్రీంకోర్టుకు నివేదిక ఇవ్వనున్న సిట్ బృందం

హైదరాబాద్, డిసెంబరు 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి ముద్దాయిగా వుండి ఆరు రోజులుగా పోలీ సు కస్టడీలో వున్న ఎస్‌ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు భవితవ్యం సుప్రీం కోర్టు నిర్ణయంపై ఆధారపడి వుంది. ప్రభాకర్ రావు సాధారణ విచారణలో ఏమీ చెప్పడం లేదని, కస్టడీకి ఇవ్వాలని పోలీసు శాఖ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసి మరీ ఆయనను కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. గత శుక్ర వారం నాడు ప్రభాకర్ రావు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిట్ ఎసిపి వెంకటగిరి ఎదుట లొంగిపోవడం విదితమే. అంతకు ముందు ఆయనకు ఏ డాది పాటు పోలీసుల అరెస్టు నుంచి మధ్యంతర ఉత్తర్వుల రక్షణ వుండింది. అయితే బుధవారంతో ప్రభాకర్ రావు కస్టడీ విచారణ ఆరవ రోజుకు చేరింది. ఆరు రోజుల విచారణలో ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎలాంటి విషయాలు చెప్పాడనేది పోలీసులు వెల్లడించడం లేదు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రభాకర్ రావు పోలీసులను ముప్పతిప్పలు పెట్టి 36 చెరువుల నీళ్లు తాగిస్తున్నట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అంతా సవ్యంగానే జరిగిందని ప్రభాకర్ రావు చెప్పుకొచ్చారని తెలిసింది. తన పై బాస్‌లు, ఉన్నతాధికారులకు దీని గురించి అంతా తెలుసునని, ఇందులో అక్రమాలకు తావులేదని ఆయన పదే పదే చెప్పినట్లు తెలిసింది. అక్రమాలు జరిగాయని, ఇందుకు ప్రభాకర్ రావు బాధ్యుడని ఇంతకు ముందు అరెస్టయిన నలుగురు నిందితులు ఇచ్చిన వాంగ్మూలం కాపీలను కూడా ప్రభాకర్ రావు తిరస్కరించిరని, ఇదంతా కల్పితమని, కావాలని, వారిచేత బలవంతంగా వాంగ్మూలం తీసుకున్నారని, హార్డ్ డిస్క్‌ల ధ్వంసం అంతా నాటకమని అన్నట్లు తెలిసింది. బిఆర్ ఎస్ అధినేత కెసిఆర్ కుమార్తె కవిత ఫోన్‌తో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కవిత మీడియా సమావేశం నిర్వహించి మరీ ఆరోపించడం తెలిసిందే.

ఇదే విషయమై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తే అంతా... తూచ్... అన్నట్లు తెలిసింది. కాగా ప్రభాకర్ రావు చివరి రోజు క స్టడీ గురువారంతో ముగియనుంది. దీని తరువాత కస్టడీలో ప్రభాకర్ రావు వెల్లడించిన వివరాలను సిట్ అధికారులు సుప్రీం కోర్టుకు వెల్లడించనున్నా రు. ఈ ప్రక్రియ శుక్రవారం జరగనుందని సమాచారం. అప్పటి వరకు ప్రభాకర్ రావు పోలీసు కస్టడీలోనే వుండనున్నారని సమాచారం. అనంతరం దీనిపై సుప్రీం కోర్టు విచారించి ప్రభాకర్ రావు కస్టడీపై ఒక నిర్ణయం తీసుకునే వీలుంది. మరోవైపు పోలీసు శాఖ ప్రభాకర్ రావును మరో వారం రో జుల పాటు కస్టడీకి కోరనుందని తెలిసింది. మొదటి దఫా వారం రోజులు ఆయన ఎలాంటి సమాచారం వెల్లడించనందున కస్టడీని పొడిగించాలని కోరాలని పోలీసు శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలయ్యే వీలుంది.

# ప్రయివేటు విద్యా సంస్థలకు ఊరట

## గత ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని సరిదిద్దిన లోకేష్

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: వైస్సార్సీ ప్రభుత్వ పరిపాలనలో ప్రయివేటు విద్యాసంస్థలను వేధించుటలో భాగంగా అగ్నిమాపక శాఖ నుంచి ప్రతి ఏడాది నిరభ్యంతర పత్రం (ఫైర్ ఎన్‌వోసి) తీసుకోవాలనే నిబంధన పెట్టారు. దీనితో ప్రయివేటు యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చినపుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దీన్ని ఐదు సంవత్సరాలకు పెంచుతామని హామీ ఇచ్చారు. ఇటీవలనే శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, రాజశేఖర్‌లు విద్యా మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చారు. ఆయన వెంటనే విద్య, అగ్నిమాపక శాఖల అధికారులకు దీనిపైన చర్యలు తీసుకోమని ఆదేశించారు. ఆ మేరకు అగ్నిమాపక శాఖ అధికారులు బుధవారం జీవో విడుదల చేశారు. 30 మీటర్ల ఎత్తువరకు ఉన్న విద్యాసంస్థలకు 5 సంవత్సరాలకొకసారి రెన్యువల్ చేసుకోవాలని ఆ ఉతర్వుల్లో పేర్కొన్నారు. అలాగే ఇటీవలనే గతంలో లోకేష్ హామీ ఇచ్చిన మేరకు పాఠశాలల రెన్యువల్‌ను 10 సంవత్సరాలకు పెంచారు. ప్రయివేటు విద్యాసంస్థల సమస్యలను పరిష్కరిస్తున్న లోకేష్‌కి శాసనమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూ సమాజానికి జగన్ క్షమాపణ చెప్పాలి

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: కోట్లాది హైందవ భక్తులకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. పరకామణి చిన్న చోరీ అనడంతో జగన్ హిందూవుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరవ హైకోర్టు సైతం పరకామణి కేసు దర్యాప్తు గురించి విస్మయం వ్యక్తం చేసిందన్నారు. పరకామణిలో దొంగతనం జరగడానికి వీలు లేదని... ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశమని మరోసారి హైకోర్టు గుర్తు చేసినట్లు ఆయన వివరించారు. పరకామణి కేసును గమనించిన హైకోర్టు, అడిషనల్ డిజిపితో క్షుణంగా దర్యాప్తు చేయాలని ఆదేశించిందన్నారు. పరకామణి కేసును అప్పటి అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు గోల్ మాల్ చేశారని ధ్వజమెత్తారు. పరకామణి కేసు నిందితుడు రవికుమార్ నుంచి చట్టానికి వ్యతిరేకంగా రూ.14.5 కోట్లు గిఫ్ట్ రూపంలో స్వీకరించిన విషయం జగన్మోహన్ రెడ్డికి తెలియదా? ఈ భారీ సొమ్ము వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసేందుకు జరిగిన ప్రయత్నాల వెనుక జగన్ హస్తం ఉందనేది స్పష్టమవుతోంది. ఈ రాజీ వ్యవహారం ఆయనకు ముందే తెలిసుండొచ్చన్నారు. కోట్లాది మంది భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకల దారిమళ్లింపును జగన్ "చిన్న చోరీ" అని సంబోధించడం అత్యంత హేయమైన చర్య. జగన్ దృష్టిలో లక్షల కోట్లు కొల్లగొడితేనే అది పెద్ద నేరమా? సామాన్య భక్తుల నమ్మకాన్ని దోచుకోవడం నేరం కాదా? హిందువులకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# విద్యుత్ స్మార్ట్ మీటర్ల రూపంలో అదానీ దోపిడీ

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతి ఇంటిలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల రూపంలో అదాని దోపిడీని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతోందని, ఆంధ్రప్రదేశ్‌ను అదానిప్రదేశ్‌గా సర్కార్ మారుస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విమర్శించారు. విజయవాడలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు బాగున్న మీటర్లు తొలగించి, స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. వీటి ద్వారా ప్రజలపై రూ.25 వేల కోట్లు భారం మోపుతోందని వివరించారు. ప్రధాని మోడీ మెప్పుకోసం, అదాని సంస్థతో కుమ్మక్కై రాష్ట్ర ప్రజలను బలి చేస్తోందన్నారు. ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించబోమని విద్యుత్ శాఖ మంత్రి హామీ ఇచ్చారని, నేడు మాట తప్పి బలవంతంగా మీటర్లు బిగిస్తున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించుకోకపోతే మూడు రోజుల్లో విద్యుత్ కనెక్షన్లు నిలిపివేస్తామని విజయవాడ నగరంలో విద్యుత్ అధికారులు నోటీసులు ఇవ్వడం దారుణమన్నారు. దొడ్డిదారిన, మోసగించి, ప్రజల కళ్లుగప్పి మీటర్ల బిగింపునకు పూనుకుంటున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# పిపిపి కాదు, పెద్ద స్కామ్



విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ సిఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సిఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ప్రైవేటుపరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటు పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు. పెద్ద స్కాం అని ఫైర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాక, రాష్ట్రానికి చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.

# అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు

విజయవాడ, డిసెంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటుకు జీవో నెంబర్ 2410 విడుదల ప్రభుత్వం విడుదల చేసింది. ఒక చైర్మన్, పదకొండు మంది సభ్యులతో అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. మీడియా అక్రిడేషన్ కమిటీలో యూనియన్ల జాబితాను విడుదల చేసింది. ఏపీయూడబ్ల్యుజె, ఏపీయుడబ్లుజెఎఫ్, ఏపీజెఎఫ్‌జాప్. ఏపీఎంఎఫ్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

18-12pg10exTR.qxdO/P:18-12pg10exTR.qxd 1/1/02 6:47 AM Page 1



## టి-20 ర్యాంకింగ్‌లో..
# వరుణ్‌కు అత్యుత్తమ రేటింగ్



**న్యూఢిల్లీ:** టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఐసీసీ బుధవారం విడుదల చేసిన పురుషుల అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్‌లో అత్యుత్తమ రేటింగ్ సాధించిన భారత్ బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో పేస్ దళ నాయకుడు జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉన్న రికార్డును వరుణ్ బద్దలు కొట్టాడు. కెరీర్‌లోనే అత్యుత్తమంగా ఏకంగా 818 రేటింగ్ పాయింట్లు సాధించి రెండో ర్యాంకర్ బేకబ్ డఫీ (699 పాయింట్లు)కు అందనంత దూరంలో నిలిచాడు. టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్ ర్యాంక్ నిలబెట్టుకోగా, తిలక్ వర్మ రెండు స్థానాలు ఎగబాకి నాలుగో ర్యాంక్‌లో నిలిచాడు. పురుషుల అంతర్జాతీయ టీ20లలో బెస్ట్ బౌలర్ రేటింగ్స్‌లో ఉమర్ గుల్ (పాకిస్తాన్) 865 పాయింట్లు, శామ్యూల్ బద్రీ (వెస్టిండీస్) 864 పాయింట్లు, డేనియల్ వెటోరి (న్యూజిలాండ్) 858 పాయింట్లు, సునీల్ నరైన్ (వెస్టిండీస్) 832 పాయింట్లు, రషీద్ ఖాన్ (అఫ్గనిస్తాన్) 828 పాయింట్లు, తబ్రేజ్ షంసీ (దక్షిణాఫ్రికా) 827 పాయింట్లు, షాహిద్ అఫ్రిది (పాకిస్తాన్) 822 పాయింట్లు, వరుణ్ చక్రవర్తి (ఇండియా) 818 పాయింట్లు, షాదాబ్ ఖాన్ (పాకిస్తాన్) 811 పాయింట్లు, వనిందు హసరంగా (శ్రీలంక) 809 పాయింట్లతో ఉన్నారు.

## గ్లోబల్ చెస్ లీగ్‌లో వరల్డ్ ఛాంపియన్
# గుకేష్ ఓటమి



**న్యూఢిల్లీ:** 2025 గ్లోబల్ చెస్ లీగ్‌లో ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజుపై విజయం సాధించాడు. గ్లోబల్ చెస్ లీగ్ ఘర్షణలో తన అభిమాన ఆటగాడు, గురువు విశ్వనాథన్ ఆనంద్ చేతిలో గుకేష్ ఓటమిని చవిచూశాడు. గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ తరపున తెల్లటి పావులతో ఆడుతూ, ఆనంద్ తన టీనేజర్ సిసిలియన్ డిఫెన్స్‌ను అధిగమించి పోటీలో తన రెండు గేమ్‌ల పరాజయాల పరంపరను ముగించాడు. 34వ ఎత్తుగడ వరకు ఆనంద్ గుకేష్ పై బోర్డులో స్వల్ప ఆధిక్యాన్ని కొనసాగించాడు. టోర్నమెంట్ నియమాలు ఆటగాళ్లకు 40వ ఎత్తుగడ తర్వాత ప్రతి కదలికకు రెండు సెకన్ల ఇంక్రిమెంట్లు మాత్రమే లభిస్తాయని నిర్దేశిస్తాయి. కానీ గుకేష్ వంటి గణన ఆధారిత ఆటగాడికి అటువంటి అవకాశం రాలేదు. ఆనంద్ విజయం అతని జట్టు పిబిజి అలాస్కాన్ నైట్స్‌పై 12-3 తేడాతో విజయం సాధించడానికి సహాయపడింది. గంగాస్ గ్రాండ్‌మాస్టర్ విజయంతో మూడు టైలలో వారి రెండవ విజయం నమోదైంది. వారు ఇప్పుడు పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ తర్వాత రెండవ స్థానంలో ఉన్నారు. మరోవైపు, పిబిజి అలాస్కాన్ నైట్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండగా, ఇప్పటి వరకూ ఇంకా ఖాతా తెరవని ఏకైక జట్టుగా నిలిచింది.






## షూటింగ్ నేషనల్స్‌లో
# తోమర్‌కు స్వర్ణం
### గుర్జోత్‌కు స్కీట్ టైటిల్

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌లో 470.5 ప్రపంచ రికార్డు స్కోరు చేశాడు. ఇది ప్రస్తుత ప్రపంచ రికార్డు కంటే 1.6 ఎక్కువ. డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో ఏకకాలంలో జరిగిన షాట్‌గన్ యాక్షన్‌లో, గుర్జోత్ సింగ్ పురుషుల స్కీట్‌లో 55 హిట్‌లతో స్వర్ణం సాధించాడు. తొమ్మిది సార్లు జాతీయ ఛాంపియన్ అయిన మైరాజ్ అహ్మద్ ఖాన్‌ను 54 హిట్‌లతో తృటిలో ఓడించాడు. సీనియర్ విభాగంలో హర్మెహర్ సింగ్ లల్లీ 43 హిట్స్ తో కాంస్య పతకాన్ని గెలుచుకోగా, జూనియర్ ఫైనల్లో స్వర్ణంతో ఆ తర్వాత నిలిచాడు. అంగద్ (+4), జ్యోతిరాదిత్య (+3+2) ఇద్దరూ 119 లక్ష్యాలను ఛేధించి షూటౌట్ తర్వాత ఫైనల్ కు చేరుకున్నారు. హర్మెహర్ అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో 120 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌లో 54 హిట్‌లను నమోదు చేశాడు. జోరావర్ సింగ్ బేడి 51 హిట్‌లతో రజతంతో సరిపెట్టుకోగా, జ్యోతిరాదిత్య సింగ్ సిసోడియా 40 హిట్‌లతో కాంస్య పతకాన్ని సాధించాడు. జూనియర్ పురుషుల 50 మీటర్ల 3 పి ఫైనల్లో రోహిత్ కన్యన్ 457.4 పాయింట్లతో స్వర్ణం గెలుచుకోగా, అడ్రియన్ కర్మాకర్ 455.5 పాయింట్లతో రజతం, వేదాంత్ నితిన్ వాగ్మారే 443.0 పాయింట్లతో కాంస్యం గెలుచుకున్నాడు.

## ఐపిఎల్ 2026 మినీ వేలంలో
# టిజి, ఎపికి అన్యాయం
### 18 మందిలో అమ్ముడైంది ఒక్కడే!
### పట్టించుకోని సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2026 మినీ వేలంలోనూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్లేయర్లకు నిరాశే ఎదురైంది. అబుదాబి వేదికగా జరిగిన మినీ వేలంలో ఈ రెండు రాష్ట్రాల నుండి 18 మంది ఆటగాళ్లు బరిలో నిలవగా, ఒకే ఒక్కడికి అవకాశం దక్కింది. హైదరాబాద్‌కు చెందిన అమన్ రావును రాజస్థాన్ రాయల్స్ రూ.30 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది. ఈ వేలంలో 8 మంది అనామక ఆటగాళ్లను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఈ రెండు రాష్ట్రాల ప్లేయర్లను మాత్రం అస్సలు పట్టించుకోలేదు. ఒక్కరిని కూడా తీసుకునే ప్రయత్నం చేయలేదు. రెండు రాష్ట్రాలకు సంబంధించి యాజమాన్యం కలిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కూడా ఈ ఆటగాళ్ల వైపు కన్నెత్తి చూడలేదు. దాంతో తెలంగాణ, ఆంధ్ర ప్లేయర్లకు మరోసారి అన్యాయమే జరిగింది. గతంలో అమ్ముడైన ఆటగాళ్లకు కూడా ఈసారి మొండి చెయ్యే ఎదురైంది. హైదరాబాద్ తరపున దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న రాహుల్ బుద్ధి, తనయ్ త్యాగరాజన్, ఆరోన్ జార్జి వర్గీస్, రక్షణ్ రెడ్డి, మనీశ్ రెడ్డి, నిశాంత్ శరణు, అర్ఫాజ్ మహమ్మద్, నితిన్ సాయి యాదవ్, చామ మిలింద్‌లను హైదరాబాద్, ఢిల్లీతో సహా మిగిలిన ఏ ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. రూ.30 లక్షల కనీస ధరతో తీసుకునేందుకు కూడా ఆసక్తి చూపించలేదు. ఆంధ్ర వెటరన్ వికెట్ కీపర్ కేఎస్ భరత్‌కు ఈ సారి కూడా నిరాశే ఎదురైంది. రూ.75 లక్షల కనీస ధరతో ఉన్న ఈ తెలుగు వికెట్ కీపర్‌ను ఫ్రాంచైజీలు విస్మరించాయి. అతనితో పాటు రికీ భుయ్, సత్యనారాయణ రాజు, యర్ర పృథ్వీ రాజ్, బైలాపుడి యశ్వంత్, ధీరజ్ కుమార్, మారం రెడ్డి హేమంత్ రెడ్డి, సాధిఖ్ హుస్సేన్‌లకు నిరాశే ఎదురైంది. ఈ రెండు రాష్ట్రాల ప్లేయర్లకు అవకాశం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంపై మండిపడుతున్నారు. రెండు రాష్ట్రాలకు చెందిన ఫ్రాంచైజీలో ఈ ప్లేయర్లకు అవకాశం ఇవ్వరా అని మండిపడుతున్నారు. సన్‌రైజర్స్ కొనుగోలు చేసిన ఈ రెండు రాష్ట్రాలకు సంబంధం లేని ఆటగాళ్లను చూస్తే సలీల్ అరోరా(రూ.1.50 కోట్లు), శివాంగ్ కుమార్(రూ.30 లక్షలు), క్రెయిన్స్ ఫులెట్రా(రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్(రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలె(రూ.30 లక్షలు), ప్రఫుల్ హింగే(రూ.30 లక్షలు), అమిత్ కుమార్(రూ.30 లక్షలు), లియామ్ లివింగ్ స్టోన్(రూ.13 కోట్లు), శివమ్ మావి(రూ.75 లక్షలు), జాక్ ఎడ్వర్డ్స్(రూ.3 కోట్లు) ఉన్నారు.



# ఆస్ట్రేలియా భారీ స్కోర్
### ఇంగ్లండ్ మ్యాచ్‌లో 326 రన్స్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం చెలాయిస్తుంది. ఇప్పటికే రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో నిలిచిన ఆసీస్, అడిలైడ్ వేదికగా మూడో టెస్ట్‌లో శుభారంభం అందుకుంది. అలెక్స్ క్యారీ (106) సెంచరీతో చెలరేగడంతో తొలి రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి ఆసీస్ 83 ఓవర్లలో 8 వికెట్లకు 326 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా (82) హాఫ్ సెంచరీతో రాణించాడు. క్రీజులో మిచెల్ స్టార్క్ (33 బ్యాటింగ్)తో పాటు, నాథన్ లయన్ (0 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ (3/29) వికెట్లు, బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ రెండేసి వికెట్లు, జోష్ టంగ్‌కు ఓ వికెట్ దక్కింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసిస్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో జేక్ వెథరాల్డ్ (18) ఔటవ్వగా, ఆ మరుసటి ఓవర్‌లోనే డేంజరస్ ట్రావిస్ హెడ్(10)ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో మార్నస్ లబుషేన్, ఉస్మాన్ ఖావాజా ఆచితూచి ఆడి వికెట్ పడకుండా తొలి సెషన్‌ను ఆసీస్ 94/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ తొలి ఓవర్‌లోనే మార్నస్ లబుషేన్(19)ను ఆర్చర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. అదే ఓవర్ మూడో బంతికి కామెరూన్ గ్రీన్(0) డకౌట్ చేశాడు. అలెక్స్ క్యారీతో కలిసి ఉస్మాన్ ఖవాజా 81 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ అతన్ని విల్ జాక్స్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లిస్ మరో వికెట్ పడకుండా రెండో సెషన్‌ను 194/5 స్కోర్‌కు తీసుకెళ్లారు. ఆఖరి సెషన్‌లో హాఫ్ సెంచరీ దిశగా సాగిన జోష్ ఇంగ్లిస్‌ను టంగ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(13) తీవ్రంగా నిరాశపర్చాడు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ 135 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరి మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించారు.

## డీమార్ట్ దమానీని వెనక్కి నెట్టేసిన
# దీపీందర్ గోయల్
### జొమాటో నంబర్‌వన్.. డీమార్ట్ నంబర్‌టూ..
### బిలియనీర్స్ జాబితాలో హురూన్ నంబర్‌వన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 17**: హురూన్ ఇండియా టాప్ 200 స్వయకృషితో ఎదిగిన పారిశ్రామిక వేత్తల జాబితాలో జోమాటో మాతృసంస్థ ఎటర్నల్ సిఇఒ దీపీందర్ గోయల్ అగ్రస్థానంలో నిలిచాడు. అవెన్యూ సూపర్‌మార్ట్స్ రాధాకషన్ ధమానిని నెట్టివేసి అగ్రస్థానంలోకి ఎదిగారు. ఐడిఎఫ్‌సి ఫస్ట్ ప్రైవేట్ అండ్ హురూన్ ఇండియా టాప్ 200 స్వశక్తితో ఎదిగిన పారిశ్రామికవేత్తల జాబితాను విడుదలచేసారు. ఈ జాబితాలో యువపారిశ్రామికవేత్తలు అధికంగా ఉన్నారు. 2000వ సంవత్సరం తర్వాత ఏర్పాటయిన బిజినెస్‌లను చూస్తే కొత్తవారే అధికంగా ఉన్నారు. వారిలో దీపిందర్ తమ సంస్థ విలువలు రూ.3.2 లక్షలకోట్లతో టాప్ స్థాయిలో ఉన్నారు. వినియోగరంగంలో ఇంటర్నెట్ ఆధారిత సంస్థల్లో అగ్రభాగంలో నిలిచింది. లాభదాయకత, బ్రాండ్ పటిష్టత, మార్కెట్‌లలోకి చొరబాటు వంటి వాటిలో దమానికంటే ముందువరుసలో నిలిచారు. ఇక టాప్ టెన్ సంస్థల్లో ఇండిగో వ్యవస్థాపకులు రాహుల్ భాటియా, రాకేష్ గంగ్వాల్‌లు మూడోస్థానంలోనిలిచారు. స్విగ్గీ సహ వనయవస్థాపకులు శ్రీహర్ష మాజేటి, నందన్ రెడ్డి ఐదోస్థానంలోకి రాగా వీరి కంపెనీ విలువలు ఐదుశాతం పెరిగి రూ.1.06 లక్షలకోట్లకు చేరింది. పేటిఎం వ్యవస్థాపకకుడు విజయ్‌శేఖర్‌శర్మ భారీ లాభాలు ఆర్జించారు. 67శాతం లాభపడ్డారు. ఆయన సంస్థ విలువలు రూ.72,900 కోట్లుగా నిలిచాయి. లెన్స్‌కార్ట్‌కూడా ఈజాబితాలో చేరింది. 60శాతం లాభాలతో రూ.67వేల కోట్లకు చేరింది. ఈ సంస్థ వ్యవస్థాపకులు పదవ స్థానంలో నిలిచారు. ఈసంస్థల టర్నోవర్, మార్కెట్ విలువలు, మార్కెట్లలో వీటి ధోరణులు వంటి వాటిని పరిగణనలోనికి తీసుకుని జాబితాను విడుదలచేసారు. హురూన్ జాబితా కంపెనీల మొత్తం విలువలు 42 లక్షలకోట్లుగా ఉంది. ముందు ఏడాది రూ.36 లక్షలకోట్లుగా ఉంటే ఏడాదిలో 15శాతం వృద్ధి నమోదుచేసింది. బిలియన్ డాలర్ల కంపెనీగా ఏర్పాటుచేసి స్వశక్తితో ఎదిగిన పారిశ్రామికవేత్తలసంఖ్య 128కి పెరిగింది. 52 కంపెనీలు బెంగళూరు కేంద్రంగానే ఉన్నాయని హురూన్ వెల్లడించింది.

# ఐసిఐసిఐ 'ప్రు' ఐపిఒకు భారీ స్పందన




### 197కోట్ల షేర్లకు బిడ్లు దాఖలు

**ముంబయి, డిసెంబరు 17:** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఎఎంసి) ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తం 39.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ముఖ్యంగా సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ ఐపిఒపై అధిక ఆసక్తి కనబరచడంతో బిడ్లు వెల్లువెత్తాయి. మొత్తం రూ.10,602.65 కోట్ల విలువైన 3.50 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా, ఏకంగా 197 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. వీటి మొత్తం విలువ సుమారు రూ.3 లక్షల కోట్లుగా ఉంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 123.87 రెట్లు, నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ కోటాలో 22.04 రెట్లు సబ్‌స్క్రిప్షన్ నమోదైంది. అయితే, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి స్పందన పరిమితంగా ఉండి, కేవలం 2.53 రెట్లు మాత్రమే సబ్‌స్క్రైబ్ అయింది. అంతకుముందు, యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.3,022 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒ ద్వారా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.2061-2165గా నిర్ణయించారు. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరిగింది. ప్రమోటర్ సంస్థ అయిన యూకేకు చెందిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ తన వాటా నుంచి 4.89 కోట్ల షేర్లను విక్రయించింది. దీంతో ఐపిఒ ద్వారా వచ్చిన నిధులు కంపెనీకి చేరవు. ప్రస్తుతం ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసిలో ఐసిఐసిఐ బ్యాంకుకు 51 శాతం, ప్రుడెన్షియల్‌కు 49 శాతం వాటా ఉంది. భారత ఐపిఒ చరిత్రలో అత్యధిక సబ్‌స్క్రిప్షన్ పొందిన నాలుగో కంపెనీగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి నిలిచింది. గతంలో రిలయన్స్ పవర్ (2007), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (2025), బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ (2024) ఈ జాబితాలో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.

# జనవరి ఒకటినుంచే భారత్ ట్యాక్సీ సేవలు
### దేశరాజధాని ఢిల్లీలో ప్రారంభం




**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో దేశంలో తొలిసారిగా సహకార (కోఆపరేటివ్) క్యాబ్ సేవలు ప్రారంభం కాబోతున్నాయి. 'భారత్ ట్యాక్సీ' పేరుతో వస్తున్న ఈ సేవలు వచ్చే నెల నుంచి ప్రారంభం కాబోతున్నాయి. తొలుత దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 1వ తేదీ నుంచి ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్టు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఆ తర్వాత ఈయాప్ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తేనున్నారు. ఇందులో ఆటో, క్యాబ్, బైక్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ సేవలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తయినట్లు వెల్లడించింది. ఈ భారత్ ట్యాక్సీ యాప్ ఆండ్రాయిడ్, ఐఒఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. యూజర్లు తమ మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇదివరకు ఉన్న క్యాబ్ ఛార్జీల నుంచి ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండానే ఈ సేవలను పొందే అవకాశముంది. సుమారు 56 వేల మంది డ్రైవర్లు భారత్ ట్యాక్సీ యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ సేవల్లో రైడ్ ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని నూరుశాతం డ్రైవర్లకే చెల్లిస్తారు. అతి తక్కువ నామినల్ రుసుముతో డ్రైవర్లు ఈ ప్లాట్‌ఫాంలో పనిచేయవచ్చు.

## జిఎస్టీ హేతుబద్ధీకరణతో
# రూ.47 వేల కోట్ల భారం




**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** జిఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా కేంద్రఖజానాకు పరోక్షపన్నుల రాబడుల్లో రూ.47 వేల కోట్ల రూపాయలు భారం పడిందని ఆర్థికశాఖ లోక్‌సభకు వెల్లడించింది. భారీ స్థాయిలో నిర్వహించిన జిఎస్టీ శ్లాబ్‌ల క్రమబద్ధీకరణ స్థూల రాబడుల్లో ప్రభావం చూపించిందని మొత్తం 93,300 కోట్ల విలువైన పన్ను రాబడులు కుదింపునకు గురయినట్లు ఆర్థికశాఖ వివరించింది. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులను 28శాతం శ్లాబ్‌నుంచి 40శాతం పన్ను శ్లాబ్‌కు పెంచడంవల్ల అదనపు రాబడి సుమారు 45,570 కోట్లు వస్తుందని అంచనావేసినట్లు తెలిపారు. వినియోగం ఆధారంగా మొత్తం విలు వల చైన్ 2023-24కు సంబంధించి వస్తువులు 28శాతంనుంచి 40శాతానికి పెంచిన వాటిలో అదనపు రాబడులు 46వేల కోట్లవరకూ రావచ్చని అంచనావేసామన్నారు. వీటికి అదనంగా మొత్తం పన్నుల హేతుబద్ధీకరణవల్ల జిఎస్టీకి 47,700 కోట్ల భారం పెరిగిందని మంత్రిత్వశాఖ అంచనావేస్తూ నివేదికలను పార్లమెంటుకు అందచేసింది. జిఎస్టీ హేతుబద్ధీకరణతో కొన్ని వివాదాలనుకూడా పరిష్కరించాల్సి ఉందని, అయితే తక్కువశాతం శ్లాబ్‌తోనే ఈనష్టం భర్తీ అవుతుందని ఆర్థికశాఖ సహాయ మంత్రి పార్లమెంటుకు వివరిం చారు. జిఎస్టీ రాబడి నష్టాల భర్తీకి అనుసరించే వ్యూహంపై ప్రత్యేకమంత్రుల బృందం అంటూ ఏదీ జిఎస్టీ మండలి నియమించలేదని కూడా స్పష్టంచేసింది. 56వ జిఎస్టీ మండలి సమావేశంలోనే కేరళ ఆర్థిక మంత్రి రెవెన్యూ నష్టం అత్యధికంగా ఉంటుందని తెలిపారు. ఆటోమొబైల్స్, బీమా, సిమెంట్, ఎలక్ట్రానిక్స్ రంగాలనుంచే ఎక్కువనష్టం వస్తుందని కూడా కేరళ జిఎస్టీ మండ లిలో వెల్లడించింది. ఈ రంగాలనుంచే సుమారు 2500 కోట్లవరకూ పన్నుల రాబడినష్టం ఉంటుందనికూడా తెలిపింది.

# స్టార్టప్‌ల టర్నోవర్ రూ.42 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** భారతదేశంలోని టాప్ 200 స్టార్టప్ కేటగిరీకి చెందిన అన్ని కంపెనీల విలువ 2025లో రూ. 42 లక్షల కోట్లుగా ఉంది. ఇది గత ఏడాది రూ. 36 లక్షల కోట్లుగా నమోదైంది. ఏడాది ప్రాతిపదికన 15 శాతం వృద్ధిని ఇది ప్రతిబిం బిస్తూ, భారతదేశ స్వయంనిర్మిత పారిశ్రామిక వేత్తల వేగవంతమైన సంపద సృష్టిని నొక్కి చెబుతోందని ఒక నివేదిక పేర్కొంది. 2025లో 128 కంపెనీలు బిలియన్ డాలర్ల వ్యాల్యుయేషన్‌ను కలిగి ఉన్నాయి. గత ఏడాది ఈ సంఖ్య 121గా ఉంది. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్, హురున్ ఇండియా జాబితా ప్రకారం 22 కొత్త కంపెనీలు ఈ జాబితాలో చేరాయి. రూ. లక్ష కోట్లు లేదా అంతకంటే ఎక్కువ విలువ కలిగిన కంపెనీలు ఐదు ఉన్నాయి. అత్యధిక స్టార్టప్‌లు కలిగిన నగరంగా బెంగళూరు నిలిచింది. గత సంవత్సరంతో పోలిస్తే 14 కంపెనీలు తగ్గినప్పటికీ 52 కంపెనీలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆ తర్వాత వరుసగా ముంబై (41), గురుగ్రామ్ (36) ఉన్నాయి. ముంబై, గురుగ్రామ్ లలో గత ఏడాదితో పోలిస్తే ఐదు స్టార్టప్‌లు పెరిగాయి. 88 మంది స్టార్టప్ వ్యవస్థాపకులతో బెంగళూరు అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాత ముంబై (83), ఢిల్లీ (52) ఉన్నాయి. ఈ నగరాలు అత్యధిక సంఖ్యలో స్టార్టప్ వ్యవస్థాపకులను కలిగి ఉన్నాయి. దేశంలోని స్టార్టప్ కంపెనీలలో 47 ఫైనాన్షియల్ సర్వీసెస్, 28 సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్, 27 హెల్త్ కేర్, 20 రిటైల్ రంగాల్లో ఉన్నాయి.

# మూడోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలు డీలా
### మీడియా, రియాల్టీ రంగాల్లో అమ్మకాల ఒత్తిళ్లు



**ముంబయి, డిసెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లోనూ నష్టాలతో ముగిశాయి. మీడియా, రియల్టీ, వినియోగరంగ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితంచేసింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్‌ఇ సెన్సెక్స్ 120.21 పాయింట్లు నష్టపోయి 84,559.65 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్‌ఇ నిఫ్టీ కూడా 41.55 పాయింట్లు క్షీణించి 25,818.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 25,900-26,000 స్థాయిని దాటనంత వరకు అమ్మకాల ఒత్తిడి కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సమీప కాలంలో 25,700-25,750 నిఫ్టీకి కీలక మద్దతు జోన్‌గా ఉందని, ఒకవేళ ఈ స్థాయి కంటే దిగువన ముగిస్తే పతనం మరింత కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. మార్కెట్లు బలహీనంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రధాన స్టాక్స్ లాభపడ్డాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, సన్ ఫార్మా, మారుతీ సుజుకీ, టిసిఎస్, టాటా స్టీల్ షేర్లు 1.5 శాతం వరకు లాభపడ్డాయి. మరోవైపు, ట్రెంట్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి స్టాక్స్ నష్టపోయి సూచీలపై ఒత్తిడి పెంచాయి. బ్రాడర్ మార్కెట్లలో బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ 0.54 శాతం, స్మాల్‌క్యాప్ 0.73 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ మీడియా ఇండెక్స్ అత్యధికంగా 1.7 శాతం పతనమైంది. ఐటీ, పిఎస్‌యూ బ్యాంక్ రంగాలు మాత్రం లాభాలతో ముగిశాయి. కమొడిటీ మార్కెట్‌లో వెండి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఎంసీఎక్స్‌లో సిల్వర్ మార్చి ఫ్యూచర్స్ సుమారు రూ. 2,05,665 వద్ద ట్రేడ్ అయింది. మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జోక్యంతో యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కోలుకుని 90.98 వద్ద ఊగిసలాడింది. బిఎస్ఇలో 1654 కంపెనీల షేర్లు పెరిగాయి. 2523 షేర్లు పతనం చెందితే 170 కంపెనీలు స్థిరంగా నిలిచాయి ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదునాటి సెటిలెమెంట్‌లు 0.28శాతం క్షీణించి రూ.1,33,760కి చేరింది. బ్రెంట్ ముడిచమురు ఫిబ్రవరి ఫ్యూచర్స్‌కు 1.09 డాలర్లు తగ్గి బ్యారెల్‌కు 59.47 డాలర్లుగా నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 18, డిసెంబర్ 2025




## ఎలమంచిలిని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో కొనసాగించాలని ప్రతిపాదించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

### ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన కూటమి నేతలు

ఎలమంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్‌గా నక్కపల్లిని ప్రతిపాదించిందని.. ఈ కారణంగా ఎలమంచిలి ప్రజలు ఎంతో నష్టపోతారని గమనించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎలమంచిలిని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో ఉంచాలని లేదా ఎలమంచిలిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదన చేశారని ఎలమంచిలి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాస రావు వివరించారు. సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో.. ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళిన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ధన్యవాదములు తెలియజేశారు. పట్టణంలోని జనసేన 10వ పేజీలో

## అల్లూరి జిల్లాలో డ్రోన్ల ద్వారా

# అమల్లోకి రానున్న వైద్య సేవలు

### గిరిజనుల ఆరోగ్య కష్టాలను తొలగించనున్న కూటమి ప్రభుత్వం







## కుట్రను అత్యంత చాకచక్యంగా పరిష్కరించాం : మంత్రి లోకేష్

10లో



## ఫిర్యాదుల పరిష్కారంపై

# కలెక్టర్లకు దిశానిర్దేశం



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి త్వరితగతిన పరిష్కరించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో కలెక్టర్లు వేగంగా స్పందించాలన్నారు. జనవరి నుంచి జిల్లాలకు ఆకస్మిక తనిఖీకి వస్తున్నట్టు వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రీవెన్సులు తక్కువ వస్తే పాలన బాగున్నట్టేనని, విభాగాల వారీగా గ్రీవెన్సులపై విశ్లేషణ చేస్తామన్నారు. మురుగు కాలువలను శుభ్రపరచేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. మూడు నెలల్లోగా నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రపర్చే విధంగా చర్యలు చేపట్టాలంటూ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా తక్షణం జలవనరుల శాఖ పరిష్కరించాలన్నారు. వాట్సప్ 10వ పేజీలో

### జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీ -వాట్సప్ గవర్నెన్స్ సేవలు మరింత మెరుగ్గా అందించాలి సీఎం నారా చంద్రబాబునాయుడు





## 21న నర్సీపట్నంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

10లో

# రైతు కళ్లల్లో ఆనందం..

### 48 గంటల్లోనే ఖాతాల్లో ధాన్యం డబ్బులు : ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతును రాజుగా చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గౌరవ స్పీకర్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ?ఈ సందర్భంగా జరిగిన సభలో చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. గతంలో రైతులు మిల్లర్లకు, దళారులకు ధాన్యం అమ్ముకుని, డబ్బుల కోసం నెలల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం రైతుల కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**నర్సీపట్నం నియోజకవర్గంలో 15 క్లస్టర్లు..**

నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కోసం 15 క్లస్టర్లను ఏర్పాటు చేశామని, అత్యధికంగా పంట పండే నాతవరం మండలంలోనే 8 కొనుగోలు కేంద్రాలను (ఎం.బి.పట్నం, గన్నవరం, వై.డి.పేట, గునుపూడి, గుమ్మడిగొండ, చెర్లోపాలెం, శృంగవరం, గోల్గొండపేట) ఏర్పాటు చేసినట్లు స్పీకర్ వివరించారు. రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్యాన్ని తరలించే వెసులుబాటు కల్పించామన్నారు. రైతులు నేరుగా 73373 59375 అనే వాట్సాప్ నంబర్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. నియోజకవర్గంలో 32 వేల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 70 వేల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నాతవరంలో 15 వేల టన్నుల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతుల అవసరార్థం మరో 10 వేల టన్నులైనా కొంటామని భరోసా ఇచ్చారు. గత 10వ పేజీలో

## కోతుల బెడదతో జిల్లాల మధ్య రైతుల ఇబ్బందులు

### అల్లూరి సీతారామ రాజు జిల్లా నుంచి కోతుల వలసతో అనకాపల్లిలో తీవ్ర పంట నష్టం -శాశ్వత పరిష్కారానికి సీఎం దృష్టికి తీసుకెళ్లిన అనకాపల్లి కలెక్టర్ విజయ కృష్ణన్



10లో

## కుట్రను అత్యంత చాకచక్యంగా పరిష్కరించాం : మంత్రి లోకేష్

10లో

## చోడే పట్టాభిరాంకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



10లో

## పునరుజ్జీవన దిశగా దూసుకుపోతున్న

# విశాఖ స్టీల్ ప్లాంట్



10లో

### విశాఖ స్టీల్ ప్లాంట్‌లో సరికొత్త రికార్డు -ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

# సోగ్గాడి సినిమాకు 50 ఏళ్లు

### ఘనంగా సంఘం వార్షికోత్సవం -నేడు హైదరాబాద్‌కు బయలుదేరుతున్న ఫ్యాన్స్



10లో

## విశాఖ ప్రగతికి అమెరికన్ సంస్థల భారీ పెట్టుబడులు

### గీతంలో యుఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్



విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

భారత్ అమెరికా దేశాల మధ్య మెరుగైన వాణిజ్య సంబంధాలు నెలకొని ఉన్నాయని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ప్రాంతంలో అమెరికన్ కంపెనీలు గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు రావడం విశాఖ ప్రగతికి సూచిక వంటిదని యు.ఎస్. కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా బుధవారం 10వ పేజీలో



# 'గ్రేటర్'లో బిల్డర్లతో కుమ్మక్కు..!

### మాస్టర్ ప్లాన్ రోడ్లకు మంగళం -జోన్-3 వీఐపీ రోడ్డులో భారీగా నిర్మాణం -నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు-ఆ తరువాత టీడీఆర్‌ల పేరిట ఖజానాను గుల్ల చేసేయడమే..

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

'గ్రేటర్' ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులకు అక్రమ ప్లానింగ్‌ను ప్రోత్సహిస్తున్నట్టు తెలుస్తోంది. అవినీతి అధికారులు బడా బిల్డర్లతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా జోన్-3 పరిధిలోని వీఐపీ రోడ్డులో మాస్టర్ ప్లాన్ నిబంధనలు పాటించకుండా.. భారీ భవన నిర్మాణాలకు అనుమతుల మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క రోడ్డును విస్తరణ పనులు వుంటాయనే అంశం ముందుగా తెలిసినప్పటికీ.. భారీ భవనాలకు ఎందుకు అనుమతులు మంజూరు చేస్తున్నారనేది ముడుపుల మత్తులో కూరుకుపోయిన అవినీతి అధికారులే సమాధానం చెప్పాల్సివుంది. నగర నడిబొడ్డున్న వీఐపీ రోడ్డును వంద అడుగులుగా విస్తరించాలనే ప్రణాళిక సిద్ధంగానే వుంది. గతంలోనే విస్తరణ అంశంపై ఓ నిర్ణయం తీసుకోవడం జరిగింది. విస్తరణ జరుగుతుందనేది ప్రణాళిక వున్న నేపథ్యంలో..ఆ రహదారిలో ఎవరైనా నిర్మాణాలు జరపాలని భావిస్తే తప్పనిసరిగా ప్రస్తుతం ఉన్న ప్రధాన రహదారి మధ్య నుంచి 50 అడుగులు మేర విడిచిపెట్టి అనంతరం షెట్ బ్యాక్‌లకు సడలింపు ఇచ్చే విధంగా స్థలం అవసరం ఉంటుంది. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు సంబంధిత భవన నిర్మాణదారుడికి అనుమతులు జారీ చేసినప్పుడే 10వ పేజీలో

## ఫిర్యాదుల పరిష్కారంపై..

9వ పేజీ తరువాయి ..

గవర్నెన్సు సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిజి వెరిఫై - ఏపీ ద్వారా ధృవపత్రాలను స్టోర్ చేసుకునే అవకాశముందని, ఏపీపీఎస్సీకి కూడా లింక్ చేశామన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల పనితీరుపై సమీక్షించుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో పాలనా యంత్రాంగం రోజు వారీ విధులకు హాజరు కావాల్సిందేనని, నిర్లక్ష్యం చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. 4జి టవర్లు మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టు మార్చి నాటికి పూర్తి కావాలన్నారు. బీఎస్ఎన్ఎల్, జియో టవర్లను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్లు సహకరించాలన్నారు. మారుమూల గ్రామాల్లో బ్యాండ్ విడ్త్ కనెక్టివిటీ త్వరితగతిన పూర్తి కావాలన్నారు. ఉద్యోగుల సామర్థ్యం పెంచేందుకు ఆన్‌లైన్ కోర్సులు అందిస్తున్నట్టు కలెక్టర్లకు వివరించారు. ఇప్పటికే 4 లక్షల మందికి పైగా ఉద్యోగులకు సామర్థ్యం పెంపుదల కోసం కోర్సులను నిర్వహిస్తున్నట్టు సీఎం వెల్లడిరచారు. స్కిల్ డెవలప్మెంట్, కెపాసిటీ బిల్డింగ్‌లో ఉద్యోగులకు మరిన్ని కోర్సులు అందుబాటులోకి తెస్తున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు దినేష్‌కుమార్, విజయకృష్ణన్, ఎంఎన్ హరేంధిర ప్రసాద్‌లు పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకొనివెళ్లారు.

## అల్లూరి జిల్లాలో డ్రోన్లు ద్వారా ..

అరకులోయ డిసెంబర్ 17, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కష్టాలకు ఇక చెక్ పడనుంది. వైద్య సేవల్లో నూతనంగా డ్రోన్లను వినియోగించి వైద్య సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధమయింది. వైద్య సేవలను అందించేందుకు టెక్నాలజీని ఉపయోగించి అత్యాధునిక డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు వైద్య సేవలో డ్రోన్లు వినియోగం దిశగా వైద్య ఆరోగ్య శాఖ అల్లూరి సీతారామరాజు జిల్లాలో సర్వే మొదలు పెట్టింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక వైద్యశాలలు, ప్రాంతీయ ఆసుపత్రులు, రక్త నిధి కేంద్రాలకు డ్రోన్లు ద్వారా మందులు, రక్త యూనిట్లు, వ్యాక్సిన్లు పంపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరులో ప్రయోగాత్మకంగా డ్రోన్లు వినియోగించాలని నిర్ణయించారు. ఈ మేరకు పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చే అరకులోయ, చింతపల్లి, ముంచింగ్ పుట్టు తదితర గ్రామాల్లో వైద్య సేవల్లో డ్రోన్లు వినియోగంపై సుమారు 50 కిలోమీటర్ల దూరం వరకు సర్వే నిర్వహిస్తున్నారు. డ్రోన్‌ల ద్వారా మందులు, రక్త యూనిట్లు సరఫరా చేస్తున్న రెడ్ వింగ్ అనే స్వచ్ఛంద సంస్థ తమ సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి ఆలోచనలతో ముందుకు వచ్చింది. ప్రప్రథమంగా పాడేరు కేంద్రంగా నాలుగు, ఐదు డ్రోన్లను వినియోగించి వైద్య సేవలను అందించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం. ఒక్కో డ్రోన్ ద్వారా మూడు కిలోల బరువున్న సామాగ్రిని పంపించేందుకు సర్వే జరుపుతున్నారు. సుమారు 100 కిలోమీటర్ల వరకు ఈ డ్రోన్లు ప్రయాణం చేస్తాయి. వైద్య సేవలో వినియోగం అందుబాటులోకి వస్తే మారుమూల ప్రాంతాల నివసించే గిరిజనుల ఆరోగ్య కష్టాలు ఇక తీరినట్లే. రవాణా లేని గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు వైద్య సేవలు సులభంగా అందుతాయి. రానున్న రోజుల్లో కొండ ప్రాంతాల్లో సత్వర వైద్య సేవలు అందించడంలో డ్రోన్లు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న డ్రోన్ సర్వేలపై గిరిజనలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు, అరకలోయలో గత కొద్దిరోజులుగా డ్రోన్ల సర్వే వేగవంతంగా జరుగుతుంది.

## ఎలమంచిలిని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లో కొనసాగించాలని...

9వ పేజీ తరువాయి ..

పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ కూటమి ముఖ్య నేతలు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ చేసిన ప్రతిపాదనకు జిల్లా మంత్రులు కూడా మద్దతు తెలిపారన్నారు. దీనికి సంబంధించిన పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపేలా జిల్లా ఇన్చార్జి మంత్రిని ఎమ్మెల్యే కోరారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ చెందిన కొందరు లేనిపోని అపోహలు సృష్టించి ప్రజల్లోనే ఏదో జరిగిపోతుందని సృష్టిస్తున్నారని అన్నారు. జనసేన నాయకులు బైలపూడి శ్రీరామదాసు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న దాని పైనే దృష్టి సారించారని, ఆయన చెప్పరని ఏదైనా ఉంటే చేసి చూపిస్తారు అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర కు ఎలమంచిలి రెవెన్యూ డివిజన్ అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలంటూ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల మద్దతుతో ప్రతిపాదన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో గల కొండను గ్రావెల్ ఈజ్ కు ఇవ్వడాన్ని కూడా రద్దు చేయాలని ప్రతిపాదన చేయడం ఎమ్మెల్యే స్వయంగా ఈ నిర్ణయం తీసుకోవడం , ఉత్తరాంధ్రలోనే ఎంతో వైభవం గల పంచదారల పుణ్యక్షేత్రాన్ని కాపాడడం ఒక్క ఎమ్మెల్యే కే సాధ్యమని అన్నారు. పంచదారల క్షేత్రం ఆనుకుని కొండను గత ప్రభుత్వ పాలకులు గ్రావెల్ దందా చేశారని ఇప్పుడు కూడా అదే కొనసాగించే విధంగా మైనింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేయడంతో ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెంటనే లీజును రద్దు చేయాలని ప్రతిపాదన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లాలం సోమనాయుడు, ముసగపాక తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మన్ గోపీనాథ్, జనసేన నాయకులు కర్రి రూస్సీ, కొటారు శ్రీనివాసరావు, పల్లా సత్యనారాయణ, పాల్గొన్నారు.

## కోతుల బెడదతో జిల్లాల మధ్య రైతుల ఇబ్బందులు

అనకాపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామ రాజు జిల్లా నుంచి అనకాపల్లి జిల్లాలోకి వలస వచ్చిన కోతులు వ్యవసాయ పంటలను తీవ్రంగా నాశనం చేస్తున్నాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ముఖ్యమంత్రితో నిర్వహించిన 5వ కలెక్టర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలోని 12 మండలాల్లో కోతుల బెడద కారణంగా రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిలువ పంటలను కోతులు నాశనం చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి రైతులకు జరుగుతున్న నష్టాన్ని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై పంట నష్టం జరగకుండా అటవీ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే ప్రభావవంతమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రైతులకు మరింత నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని త్వరితగతిన ఉపశమనం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

## రైతు కళ్లల్లో ఆనందం..

9వ పేజీ తరువాయి ..

ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ. 69 పెంచి, 'ఏ' గ్రేడ్ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రవాణాకు ఇబ్బంది లేకుండా నాణ్యత మండలానికి 44 ట్రాక్టర్లను, 60 వేల గోనె సంచులను సిద్ధం చేశామన్నారు. అలాగే ఎరువుల కొరత రాకుండా 1500 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ ఉంచామన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. తాండవ రిజర్వాయర్ గేట్ల మరమ్మతులు పూర్తి చేయడం వల్ల నీరు వృథా కాకుండా పంటలకు సమృద్ధిగా నీరందించిన సంతోషం వ్యక్తం చేశారు. తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సందిపల్లి వెంకటరమణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మరిదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ కృష్ణ రావు, ఇతర అధికారులు, కూటమి నాయకులు,పాల్గొన్నారు.


## సోగ్గాడి సినిమాకు 50 ఏళ్లు

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

సొగ్గాడు సినిమా విడుదలై 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సిటీవైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు మువ్వల పోలారావు తెలిపారు. సిటీవైడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలను బుధవారం సాయంత్రం ఆక్కడ దాబాగార్డెన్స్ లో ఉన్న శోభన్ బాబు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తెలుగు సంఘం అధ్యక్షులు పోలారావు, గౌరవ సలహాదారు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, కో ఆర్డినేటర్ కోడూరు కనకరాజు తదితర ఫ్యాన్స్ అంతా కలిసి శోభన్ బాబు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. పోలారావు మాట్లాడుతూ ప్రతీ ఏటా వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. అన్నదానం, వస్త్రదానం వంటి కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు. సొగ్గాడు సినిమా విడుదలై 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ లో ప్రత్యేక షో ఏర్పాటు చేయడంతో పాటు 50 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన శోభన్ బాబు ఫ్యాన్స్ సుమారు వంద మంది వరకు గురువారం బయలుదేరి హైదరాబాద్ వెళు్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిటీవైడ్ శోభన్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులంతా పాల్గొన్నారు.

## 41వ వార్డు 'జనవాణి'లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

### పోస్టాఫీస్ వీధిలో వినతులు స్వీకరించిన శాసన సభ్యులు



విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

విశాఖ దక్షిణ నియోజవర్గం పరిధిలోని జీవీఎంసీ 41వ వార్డులో ఎమ్మెల్యే వంశీకృష్ణ బుధవారం పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించారు. జ్ఞానాపురం పోస్టాఫీస్ వీధి వద్ద నిర్వహించిన 'జనవాణి'లో భాగంగా ప్రజల నుంచి నేరుగా వినతుల్ని స్వీకరించారు.. కష్టసుఖాల్ని విన్నారు. త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జనవాణి కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారుల్ని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నేరుగా పరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో నియోజక వర్గంలోని ప్రతి వార్డులోనూ జనవాణి నిర్వహిస్తున్నామన్నారు.జీవీఎంసీ జోన్-5 జెడ్సీ కమిషనర్ బొడ్డేపల్లి రాము, జనసేన పార్టీ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, ఏపీడీ పుణ్యవతి, ఏఎస్వి శ్రీహరి, ఈఈ, వివిధ విభాగాధిపతులు, జీవీఎంసీ, సచివాలయ సిబ్బంది, స్థానిక సీఐ రవికుమార్, జనసేన పార్టీ 41వ వార్డు అధ్యక్షులు అంథోనీ శేఖర్, టీడీపీ అధ్యక్షులు ఐత మధుబాబు, బీజేపీ వార్డు అధ్యక్షులు సంజీవరావు, ఆ వార్డు కూటమి ఇన్చార్జి భానోజీ, స్థానిక కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ప్రగతికి అమెరికన్ సంస్థల భారీ పెట్టుబడులు

9వ పేజీ తరువాయి ..

అమెరికన్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన వాణిజ్య సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని కొత్త తరం పారిశ్రామిక వేత్తలు తయారుకావాలన్నారు. అమెరికాలో తెలుగు మాట్లాడే ప్రజల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, ఉన్నత విద్యకోసమే కాకుండా వ్యాపార విస్తరణకు తెలుగు ప్రజలు అమెరికాను గమ్య స్థానంగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. గీతం వంటి విద్యా సంస్థలు అమెరికన్ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్య ఒప్పందాలు చేసుకోవడం భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇవ్వగలదన్న ఆశా భావం వ్యక్తం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వంటి వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లో భారత్%–%అమెరికా సహకారాన్ని ఆమె ప్రస్తావిస్తూ, "క్వాంటం వ్యాలీ" ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ రూపొందించిన దూరదృష్టిని ప్రశంసించారు. అలాగే తెలుగు అమెరికన్ల పాత్రను కొనియాడుతూ ఆంధ్రప్రదేశ్%–%తెలంగాణ రాష్ట్రాలతో అమెరికాకు బలమైన ప్రజా సంబంధాలు ఉన్నాయని తెలిపారు. విద్యా రంగం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాల ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆమె అన్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా మాట్లాడుతూ, అమెరికాలో తెలుగు జనాభా 3.2 లక్షల నుంచి 12.3 లక్షలకు పెరిగిందని, దీంతో తెలుగును అమెరికాలో 11వ అత్యధికంగా మాట్లాడే విదేశీ భాషగా, భారతీయ భాషల్లో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు. తెలుగు ప్రజల పెట్టుబడులు ప్రస్తుతం 215 బిలియన్ డాలర్లుగా ఉండగా, వాటిని 500 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో తమ అసోసియేషన్ పనిచేస్తోందన్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ నూతన అధ్యక్షుడు సతీష్ రెడ్డి మాట్లాడుతూ, విశాఖపట్నం ప్రాంతంలో కృత్రిమ మేధ మరియు డేటా సెంటర్ల అభివృద్ధి కొత్త స్టార్టప్‌లకు దారితీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కనెక్టివిటీ కోసం అమెరికాలో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు. ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు బి. ప్రభాకరరావు మాట్లాడుతూ, పెట్టుబడిదారులను ఆకర్షించడంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరైన దిశలో ముందుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అంతర్జాతీయ వ్యాపార విభాగం అధ్యాపకురాలు డా. రాధా రఘురామపాత్రుని మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముడి పదార్థాల సరఫరాదారుగా ఉండటం నుంచి సాంకేతికంగా అభివృద్ధి చెందిన గ్లోబల్ సరఫరా శృంఖలలో కీలక పాత్రధారిగా మారుతోందని తెలిపారు. అమెరికాతో రాష్ట్రానికి సముద్రాహారం, ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల రంగాల్లో బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయని, అలాగే విలువ ఆధారిత ఆహార ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆమె చెప్పారు. ఇమాజినోవేట్ వ్యవస్థాపకుడు వి. కృష్ణ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత యువతకు కొత్త పారిశ్రామిక అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ సెమినార్‌లో వివిధ పరిశ్రమల ప్రతినిధులు మరియు వ్యాపార నిపుణులు పాల్గొని పరస్పర చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని పరిశోధనీ కేంద్రాలు, డేటా సెంటర్ సహ పలు విభాగాలను యు.ఎస్. కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు సందర్శించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం మూర్తి ప్రయోగ శాలల పర్యవేక్షక అధికారి డాక్టర్ గురజాడరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చోడే పట్టాభిరాంకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన చోడే పట్టాభిరామ్ శివాజీపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాభిని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ.. పట్టాభి కి స్వీట్ తినిపించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## పునరుజ్జీవన దిశగా దూసుకుపోతున్న..

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) చరిత్రలో తొలిసారిగా ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించడం విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించిన ఘన విజయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ నెల 14న ఈ ఘనత సాధించడం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ తన రోజువారీ స్థాపిత సామర్థ్యాన్ని 100 శాతం మించి ఉత్పత్తి చేయగలిగిన కీలక మైలురాయిని అధిగమించిందన్నారు. ఈ నెలలో రోజుకు సగటున సుమారు 19,450 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి నమోదు కావడం, అంటే దాదాపు 92 శాతం పూర్తి సామర్థ్యానికి చేరుకోవడం ఆర్ఐఎన్ఎల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ స్థిరత్వానికి స్పష్టమైన నిదర్శనమని పల్లా గారు తెలిపారు. ముడి పదార్థాల సరఫరా మెరుగుదల, ఉత్పత్తి క్రమశిక్షణ, సమర్థవంతమైన నిర్వహణ వల్లే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని పల్లా శ్రీనివాసరావు గారు స్పష్టం చేశారు. 1998లో విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి తప్పించేందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషి చరిత్రలో నిలిచిందని, అలాగే 2025లో కూడా ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కూటమి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో వెయ్యికి పైగా కాంట్రాక్టులు ఉండేవని, ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా వ్యవస్థను సరళీకృతం చేశామని వివరించారు. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం పూర్తిగా తప్పుడు ప్రచారం మాత్రమేనని పల్లా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు కలిపి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు సమకూర్చి ప్లాంట్‌కు ఆర్థిక ఊపిరి అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా స్పష్టమైన భరోసా కల్పించామని తెలిపారు. యూనియన్లు రాజకీయ ఆజెండాలతో సమ్మెలు, రచ్చలు చేస్తే అదే ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని స్పష్టం చేశారు. పాలనా దిశలో సహకారం ఉంటేనే ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగి, ఉద్యోగాలు కాపాడబడతాయని, రివైవల్ నిధులు సమర్థవంతంగా వినియోగించబడతాయని పల్లా తెలిపారు.

### స్టీల్ ప్లాంట్ నడిస్తేనే ఉద్యోగాలు వస్తాయి.. ఈ మౌలిక సత్యాన్ని మరిచి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

ప్రైవేటీకరణ అంటున్నారు.. అయితే కొనడానికి ముందుకొచ్చే ప్రైవేట్ కంపెనీ ఏదో చెప్పగలరా? అని పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేయాల్సినదంతా చేసిందని, ఇకనైనా యూనియన్ నాయకులు, వర్కర్లు, నిర్వాసితులు నిజానిజాలు తెలుసుకుని మేనేజ్‌మెంట్‌కు సహకరిస్తేనే విశాఖ ఉక్కు ప్లాంట్ భవిష్యత్తు భద్రమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

## 'గ్రేటర్'లో బిల్డర్లతో కుమ్మక్కు..!

9వ పేజీ తరువాయి ..

తప్పనిసరిగా 50 అడుగుల రోడ్డును విడిచిపెట్టడంతో పాటు షెట్‌బ్యాక్ కు అవసరమైన స్థలాన్ని విధిగా చూపించాల్సి ఉంటుంది. అయితే.. జోన్-3 టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం సంబంధిత భవన నిర్మాణదారుడుపై ప్రేమ చూపించినట్టు తెలుస్తోంది. వీఐపీ రోడ్డులోని నవరత్నం కేశవరావు ఆసుపత్రికి ఆనుకొని ఉన్న ఒక ఖాళీ స్థలానికి ఇష్టారాజ్యంగా అనుమతులు మంజూరు చేసేశారు. అయితే సదరు భవన నిర్మాణదారుడు ప్లాన్‌లో చూపించినట్లు క్షేత్రస్థాయిలో ఎక్కడా రహదారి విస్తరణకు స్థలం విడిచిపెట్టలేదు. రోడ్డు మార్జిన్‌కు ఆనుకొని భారీ భవన నిర్మాణం పూర్తి చేసేశారు. ఇక షెట్ బాక్స్ సంగతి చెప్పాల్సిన అవసరమే లేదు. అసలు వీఐపీ రోడ్డులో దర్జాగా మాస్టర్ ప్లాన్‌ను కలుపుకొని భారీ మొత్తంలో నిర్మాణం జరుగుతున్నా.. అడిగే నాథుడు కరువయ్యారు. ప్లాన్ మంజూరు చేయాల్సిన సమయంలో సిటీప్లానర్ ధనుంజయరెడ్డి కూడా చూసి చూడనట్లు వ్యవహరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెరవెనుక బలమైన కారణాలున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలుకుబడి వున్న ఓ ప్రముఖుడు అవినీతి ముసుగులో సిఫార్సు చేయడంతోనే.. ఉన్నత స్థాయి అధికారి..ఆ బడా బిల్డర్‌కు సహకరించినట్టు తెలుస్తోంది.

### టీడీఆర్‌ల పేరిట 'గ్రేటర్'ను గుల్ల చేసేందుకే..!

వీఐపీ రోడ్డును విస్తరణ చేసినట్లయితే.. వదలని స్థలంను వదిలినట్లు చూపిస్తూ.. టీడీఆర్‌ల జారీ పేరిట 'గ్రేటర్'ను గుల్ల చేసే అవకాశముంది. ఈ పరిణామాలను యోచించకుండా.. ఎందుకు బిల్డర్‌తో కుమ్మక్కు అయి.. ఆ భారీ భవనానికి ప్లాన్ మంజూరు చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. టీడీఆర్‌ల పేరిట జీవీఎంసీకి కోట్లాది రూపాయలు నష్టం లేకూరే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నెట్ బ్యాక్లకు అవసరమైన స్థలం కూడా ఉండాలి. అవేమీ పట్టించుకోకుండా.. దర్జాగా భారీ ఎత్తున నిర్మాణాలు పూర్తి చేస్తుండడం గమనార్హం. ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారులది కీలక పాత్రే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## పైప్ లైన్ పనులు ప్రారంభించిన నాయకులు

అగనంపూడి ప్రభాతవార్త

ఫార్మసిటీ కాలనీ కొత్తపాలెం పైపులైను పనులు 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశేంద్ర గారి అధ్యక్షతన వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి చే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు 5 లక్షల రూపాయలతో ఈ పైపులను పనులకు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం సమాన బాటలో పరుగులు పెడుతుందని, ఎన్నో ఏళ్ల నుండి ఉన్న దీర్ఘ సమస్యలను పరిష్కరిస్తుందని ప్రజలందరూ సహకరిస్తే వార్డుని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి చాలా కుంటుపడిందని పల్లా శ్రీనివాసరావు గారి చొరవతో 85వ వార్డు వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ చాలా ఆనందంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, కోసూరి తాతారావు,విందుల రాజు, సిమ్మిటి అర్జున్, పెదపాటి శివరామకృష్ణ, కండేపల్లి శంకర్రావు, గొల్లవిల్లి సన్యాసిరావు, గొల్లవిల్లి అప్పలరాజు, పెయ్యల నర్సింగరావు, నందమూరి ఈశ్వరరావు, పాలవలస ఈశ్వరరావు, ఏదూరి కనకాప్పారావు, అప్పలస్వామి, గొల్లివిల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ విద్యార్థి ఏదోక క్రీడలో పాల్గొనాలి

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఏదొక క్రీడలో పాల్గోనాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే రామనాయుడు అనారు. ఏయూ హాకీ పురుషులు ఇంటర్ కాలిజియట్ పోటీలు ముగిసిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిధిగా హాజరై క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసారు. హాకీ పురుషులు విభాగంలో విన్నర్స్ అనకాపల్లి జిల్లా యలమంచిలి పూర్ణసాయి డిగ్రీ కాలేజ్ నిల్చింది. ద్వితీయ స్థానంలో విశాఖపట్నం డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, తృతీయ స్థానంలో యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నిల్చింది. ఈసందర్భంగా క్రీడాకారులను బహుమతి ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటికి వెళ్లే మహిళల హాకీ జట్టును అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఏయూ వ్యాయామ విద్యా క్రీడా మైదానంలో పురుషుల ఇంటర్ కాలిజియట్, మహిళల యూనివర్సిటి ఎంపిక ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని, వివిధ కళాశాలకు చెందిన క్రీడాకారులు పలుగున్నరన్నారు. ఈ ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసామన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి మాట్లాడుతూ ఏయూ లో ఇంటర్ కాలిజియట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఏయూ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీపీ రాజశేఖర్ సూచనలు మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. ఈసందర్భంగా వీసీ రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏయూ సెక్యూరిటీ డీన్ ఆచార్య ఆషా ఇమ్మానియల్ రాజ్, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల పిడీ డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, ఏయూ గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ దిలీప్ కుమార్, ఉదయ్,నక్కపల్లి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పి.డీ కె. దుర్గారావు, యలమంచిలి డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సతీష్, తోపాటు వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన వ్యక్తి పొట్టి శ్రీరాములు

మాధవధార, డిసెంబర్ 17, ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉప రవాణా శాఖ కార్యాలయంలో ఉప రవాణా కమీషనర్ ఆర్‌సి హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ముందుగా రవాణా శాఖ అధికారులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

## 21న నర్సీపట్నంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

నర్సీపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ధ్యానం, యోగా అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఈ నెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నర్సీపట్నంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమం వివరాలను బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్‌నెస్ వారు ప్రపంచవ్యాప్తంగా వర్చువల్‌గా నిర్వహిస్తున్న ధ్యానంలో పాల్గొనేం దుకు రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను స్పీకర్ విడుదల చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నేటి సమాజంలో చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతున్నారని, ఆ ఒత్తిడిని జయించి ఆనందంగా జీవించాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని తెలిపారు. మనిషి ఆనందంగా ఉండాలంటే ప్రశాంతత, ఆరోగ్యం రెండూ ముఖ్యమని, ప్రశాంతత కోసం ధ్యానం, ఆరోగ్యం కోసం యోగా దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని సుమారు 30 పాఠశాలలకు చెందిన 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు ప్రజలం దరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని స్పీకర్ కోరారు.

## కుట్రను అత్యంత చాకచక్యంగా పరిష్కరించాం : మంత్రి లోకేష్

విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

యువగళం పాదయాత్రలో కాని స్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి లోకేష్ వెల్లడిం చారు. కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంద న్నారు. తన హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన హెూం మంత్రి వంగలపూడి అనితకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హెూం మంత్రి పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెూం మంత్రికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తుట్లు పేర్కొన్నారు.

## ఘనంగా ప్రసంగి వాసు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



13వ వార్డు వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు, వార్డు బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు ప్రసంగి వాసు జన్మదిన వేడుక, ఆరిలోవ, శ్రీకాంత్ నగర్‌లో పేదప్రజల మధ్య నిర్వహించుకోవడం జరిగినది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు విచ్చేయడం జరిగినది.మరొక అతిథిలుగా జిల్లా అధికార ప్రతినిధి,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గారావు జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్ విచ్చేయడం జరిగినది. జన్మదిన వేడుకను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ, వాసు నిత్యం ప్రజలలో ఉంటూ, వారు సంపాదనలో ఎంతో కొంత భాగం పేదప్రజలకు, దేవాలయాలకు, అన్నదానాలకు ఖర్చు చేయడం వారి గొప్ప సేవాభావానికి నిదర్శనంగా భావిస్తూ,వారు, వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వుండాలని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అనంతరం కేక్ కటింగ్ చేసి,కార్యక్రమానికి విచ్చేసిన పేదప్రజలకు స్వీట్స్,పండ్లు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది. వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్, తూర్పు మహిళ అధ్యక్షురాలు కె.శిరీష, రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవర జగదీష్,వార్డు పరిశీలకులు శ్రీనివాస్ పాత్రో, వార్డు మహిళ అధ్యక్షురాలు బేగం,తూర్పు బిసి విభాగం అధ్యక్షుడు బేతా దుర్గారావు,12 వ వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్,16 వ వార్డు అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి వనము వరలక్ష్మి,జిల్లా మహిళ విభాగం కార్యదర్శి నక్కా కొండమ్మ,జిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శి విమల, బంగారాజు, సురేష్, భాగ్యరాజ్, శ్రీనివాస్, కనకరాజు, శ్రీను, భాస్కర్,పైడిపినాయుడు,రామారావు,జానకి దేవి,పుణ్యవతి, లక్ష్మి, ధనరాజ,రాజేష్,పోల రావు,కేటరింగ్ కనకరాజు ,మహేష్, అప్పలనాయుడు, సుజాత,మరియు సీనియర్ నాయకులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన పట్టాభి



విశాఖపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా నియమితులైన చోడే పట్టాభిరామ్ బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టాభిని గంటా శాలువా కప్పి సత్కరించారు. పార్టీని మరింత పటిష్టం చేసి, జీవీఎంసీ ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని సూచించారు. పట్టాభి ఇంతకు ముందు కార్పొరేటర్ గా.. జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శిగా పని చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **MALLAPUREDDY SANTHOSH KUMAR** S/O MALLAPUREDDY VENKATESWARA RAO, previously called MALAPUREDDI SANTHOSH KUMAR R/O F3, SIMHADRI RESIDENCY, GANESH COLONY, SRINIVASA NAGAR, SIMHACHALAM, VIZAG now changed my name from MALAPUREDDI SANTHOSH KUMAR to MALLAPUREDDY SANTHOSH KUMAR. Henceforth I will be called as **MALLAPUREDDY SANTHOSH KUMAR** for all purposes.
(Ro.No.34861)

★ I, **MALLAPUREDDY VIJAYA LAKSHMI** W/o. MALLAPUREDDY VENKATESWARA RAO, previously called MALLAPUREDDI VIJAYA LAKSHMI R/o. F3, Simhadri Residency, Ganesh Colony, Srinivasa Nagar, Simhachalam, Vizag now changed my name from MALLAPUREDDI VIJAYA LAKSHMI to MALLAPUREDDY VIJAYA LAKSHMI. Henceforth I will be called as **MALLAPUREDDY VIJAYA LAKSHMI** for all purposes
(Ro.No.34862)

★ I, **MALLAPUREDDY VENKATESWARA RAO** S/O MALLAPUREDDY VENKANNADORA, previously called MALLAPUREDDI VENKATE SWARA RAO R/O F3, SIMHADRI RESIDENCY, GANESH COLONY, SRINIVASA NAGAR, SIMHACHALAM, VIZAG now changed my name from MALLAPUREDDI VENKATE SWARA RAO to MALLAPUREDDY VENKATE SWARA RAO. Henceforth I will be called as **MALLAPUREDDY VENKATESWARA RAO** for all purposes.
(Ro.No.34864)

★ I, **MALLAPUREDDY TULASI PRIYANKA** W/O MALLAPUREDDY SANTHOSH KUMAR, previously called MALLAPUREDDI TULASI PRIYANKA R/O F3, SIMHADRI RESIDENCY, GANESH COLONY, SRINIVASA NAGAR, SIMHACHALAM, VIZAG now changed my name from MALLAPUREDDI TULASI PRIYANKA to MALLAPU REDDY TULASI PRIYANKA. Henceforth I will be called as **MALLAPUREDDY TULASI PRIYANKA** for all purposes.
(Ro.No.34891)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 12/18/2025 12:20 AM Page 1






## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, డిసెంబర్ 17 ,ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గంలోని 4 మండలాలకు సంబంధించిన ప్రజలకు ఎటువంటి కష్టాలు వచ్చినా వారి సమస్యలపై నిర్వహించే జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర విజయకుమార్ పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో తక్షణమే పరిష్కరించే వాటిని పరిష్కరించి మిగిలిన అర్జీలను సాధ్యమైనంత త్వరలో మరల జనవాని కార్యక్రమానికి లోపు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు మొబైల్ ఫోన్లో వలన ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను అందరికీ తెలియజేయడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గం లోని అంగన్వాడీ కార్యకర్తలకు 258 మొబైల్ ఫోన్లను అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4 మండలాల్లోని గ్రామాలకు





చెం దిన 12 మందికి ఐదు లక్షల 70 వేల రూపాయలను చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమ ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. రానా పై స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్స తగిన ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, లవుడు లోవరాజు, లాలం సోమి నాయుడు, సిడిపిఓ ఇంద్రాదేవి, ఈవో రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎమ్ఆర్ సంస్థపై చర్యలు తీసుకోవాలి: ఎంపీటీసీ మధు డిమాండ్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఏఎంఆర్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని వేంపాడు ఎంపీటీసీ కుంచె మధు డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామం లో కొంతమంది ఏఎన్ఆర్ ప్రతినిధులమని చెప్పుకుంటు గ్రామంలో కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లను బెదిరిస్తున్న విషయం తెలుసుకొని వారిని నిలదీయడం జరిగిందని ,ఆ సంస్థకు సంబంధించిన ఐడెంటిటీ కార్డ్ చూపించమని అడగగా వారి వద్ద సరైన సమాచారం లేదని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అని చెప్పుకొని తిరిగే వారిపై తక్షణమే పోలీస్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సీనరేజీ వసూలు చేస్తూ రైతులను, కుమ్మర్లనుతీవ్ర ఇబ్బందులకుగురిచేస్తున్న ఏఎంఆర్ కంపెనీపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కుంచే మధు అధికారులను కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు తెలియజేస్తానని చెప్పారు.

## పాఠశాలకు ఒక కంప్యూటర్ వితరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రమణయ్యపేట గ్రామ సర్పంచ్ శ్రీ కర్రి శ్రీనివాస అప్పారావు, నాగలక్ష్మి దంపతులు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటర్ వితరణ చేశారు. రమణయ్యపేట గ్రామంలో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 8 గ్రామాల నుండి విద్యార్థులు వస్తున్నందున, వారికి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగించేందుకు, ఈ పోటీ ప్రపంచంలో ముందడుగు వేసేందుకు కావలసిన జ్ఞానాన్ని అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి చిన్నతల్లి వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఐటిడిపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎరుపల్లి సత్తిబాబు

**నక్కపల్లి,ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం ఐటీడీపి ప్రధానకార్యదర్శి గా మండలంలోని అమలాపురం చెందిన ఎరుపల్లి సత్తిబాబు కి ఎంపిక చేశారు . ఆయనకు పదవి రావడం పట్ల సత్తిబాబు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తోపాటు నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, లక్ష్మణరావు, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులు గంట్యాడ రమేష్, జిల్లా అధ్యక్షులు భీమరాశెట్టి శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## పుస్తకావిష్కరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కుల మతాలకు అతీతంగా పోరాడిన ఎందరో వీరులవల్ల దేశ స్వాతంత్ర్యాన్ని పొందగలిగామని నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివయ్య అన్నారు. ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన పరిశోధనాత్మక పుస్తకం "అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్ – షేక్ మదీనా" అనే గ్రంథం కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆవిష్కర్తణ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివయ్య ఈ గ్రంథాన్ని ఆవిష్కరించి తెలుగు అధ్యాపకులు డాక్టర్ తలతోటి పృథ్వీరాజ్ కి ప్రతిని అందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌కె సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి : జేడి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా వ్యవసాయ సంచాలకులు (జేడీ) ఆశా దేవి రైతు సేవా కేంద్రం ఉద్దండపురం కి బుధవారం క్షేత్ర పర్యటన చేశారు.రైతులతో ప్రజా ప్రతినిధులతో వ్యవసాయ స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పాదకత పెంచుతూ రైతు తలసరి ఆదాయం పెంచేలా వ్యవసాయం సాంకేతికత తో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. వరి కోతలు తరువాత అపరాలు వేసుకోవాలి అని,అపరాలు సాగు పెంపొందించేలా విస్తీర్ణం పెంచే చర్యలు చేపట్టాలని కోరారు.సూక్ష్మ పోషకాలు అవశ్యకత,సాయిల్ హెల్త్ కార్డ్ వివరిస్తూ అర్హత ఉన్న రైతులకు 100 రాయితీ పై జింక్ మినుములు చిరుసంచులు అందించారు. అన్ని ఆర్ ఎస్ కెలలో రబీ ఈ పంట ,విత్తనాల,ఎరువుల సరఫరా,పంట కోత ప్రయోగాలు, ఫార్మ్ రిజిస్ట్రీ,పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ వివిధ వ్యవసాయ పథకాలు అందేలా చూడాలని వ్యవసాయ అధికారి కి ఆదేశించారు. ఈ కార్యక్రమము లో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్,ఏ ఈ ఓ లు సత్యనారాయణ,సాయి,వ్యవసాయ సహాయకులు ప్రశాంతి,రాజేష్ ,ఎంపీటీసీ బచ్చలరాజు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఏఎస్ పేట హైస్కూల్ విద్యార్థిని

**కసింకోట, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



ఈనెల 19 నుండి 21 వరకు ప్రకాశం జిల్లా జై పంగులూరు లో జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల జూనియర్స్ బాలబాలికల కోకో పోటీలకు ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంబటి లాస్య ఎంపికైందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జయబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంక శ్రీనివాసరావు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ అంబటి చిన్న లక్ష్మి నర్సింగరావు లు గ్రామ పెద్దలు పాఠశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మంచినీటి బోర్డు ఏర్పాటు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని జానకయ్య పేట గ్రామంలో ఉన్న కొత్త కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తూ జనసైనికులు సొంత నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేస్తున్నారు.బుధవారం మంచినీటి బోరుకు సంబంధించిన పనులకు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో తులసీరావ్, చందక నానాజీ, మామిడి కొండలరావు, ఆనందరావు, మురళి, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ రెండో విడత భూసేకరణ నిలుపుదల చేయాలి..!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆర్సిలాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు రెండో సేకరణ విషయంలో ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం ఆ ప్రాంతానికి చెందిన రైతులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి తదితరుల ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భూసేకరణ నిలుపుదల చేయాలని కోరుతూ మండలంలోని నెల్లిపూడి, వేంపాడు, డిఎల్ పురం, అమలాపురం గ్రామాలకు చెందిన రైతులు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఆందోళన కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారురాజు (మణి రాజు), లోడగల చంద్రావు,గొర్ల బాబురావు, అయినంపూడి సురేష్ రాజు, మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ ,సిపిఎం మండల కార్యదర్శి రాజేష్ లతోపాటు అయినంపూడి రమేష్ రాజు తదితరులు ఉన్నారు.

## గోవాడ సుగర్స్ సమస్య సీఎం డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తాం

**- చెరుకు రైతులు సమావేశంలో పీవీఎస్ఎన్ రాజు**

**చోడవరం, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో బుధవారం చెరుకు రైతులతో సమావ్వేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమ కష్టాలను వెళ్లబుచ్చుకున్న చెరుకు రైతులు ప్రభుత్వానికి తెలియజేసి తొందరులోనే రైతులకు ఉపశమనం కలిగిస్తామని రాజు చెప్పారు.చోడవరం,మాడుగుల నియోజవర్గాల్లో దశాబ్దాల తరబడి రైతులు పాలిట కల్పతరువుగా నిలిచిన చోడవరం చక్కెర కర్మాగారం క్రషింగ్ తొలిసారిగా ప్రస్తుత సంవత్సరంలో ఆగిపోవడం, అలాగే గత సంవత్సరంలో సప్లై చేసిన చెరుకు రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించక పోవడం వల్ల , ఈ ప్రాంతంలో పడుతున్న రైతులు తమ కష్టాలను ప్రభుత్వానికి విన్నవించాలని చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజుని రైతుల కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి సభ్యులు మల్ల కోటేశ్వరావు, మాజీ సర్పంచ్ మళ్ల సత్యనారాయణ, సీనియర్ రైతులు దొడ్డి సీతారామయ్య, దొడ్డి గణేష్ , గంట సన్యాసినాయుడు తదితరులు మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యం వలన, ప్రజా ప్రతినిధులు సరైన సమయంలో స్పందించకపోవడం వలన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, వ్యవసాయం చేస్తున్న రైతులు పూర్తి నష్టాల్లోకి కూలిపోయారన్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని కోరారు. సందర్భంగా మాట్లాడిన పీవీఎస్ఎన్ రాజు ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పనిచెయ్యాలని , ఇక్కడ ఉన్న అన్ని సమస్యలు తమకు తెలుసని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా రైతులు కోసం ఎన్నో పోరాటాలు చేశామని , భరోసాగా నిలబడ్డామని అన్నారు. సర్పంచ్ దొడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు రైతులు , ఏఎంసీ చైర్మన్ అల్లం రామప్పరావు,మండల పార్టీ అధ్యక్షులు మైచర్ల నాయుడు , పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్ , వీరామహిళా అధ్యక్షురాలు నందవరపు రమాదేవి నాయిడు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రామ్మూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ దొండ సాయి, సేమునపల్లి మహేష్ , దాడి వెంకట అప్పారావు,వడ్డాది ఉప సర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మేలుకొలుపు సేవలు ప్రారంభం

**గొలుగొండ డిసెంబర్ 17, ప్రభాతవార్త**



నెల గంట ఏర్పాటు నుండి గ్రామాల్లో మేలుకొలుపు సేవలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో వేకువజామనే పల్లకిలో ఉత్సవమూర్తులను ఉంచి గ్రామ సేవ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో పూజలు ప్రారంభించి అనంతరం ఉత్సవమూర్తుల గ్రామ సేవా కార్యక్రమం లో పెద్దలు మహిళలు పిల్లలు పాల్గొని మేలుకొలుపు ద్వారా భక్తి కీర్తనలతో స్వామివార్లకు సేవలు అందిస్తున్నారు. దాదాపుగా అన్ని గ్రామాల్లోనూ మేలుకొలుపు సేవలతో భక్తి భావాన్ని ఇముడింప చేస్తున్నారు. జానకిరామపురం లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో బుధవారం మేలుకొలుపు సేవలు ప్రారంభించారు.

## 21న రక్తదాన శిబిరం ఏర్పాటు

**నర్సీపట్నం,డిసెంబర్ 17,ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్. జగన్మోహన్రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉ మాశంకర్ గణేష్ తెలిపారు. బుధవారం ఈ రక్తదానంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా జగన్మోహన్రెడ్డి జన్మదినోత్సవం రోజున నర్సీపట్నంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఏటా ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా నిర్వహించే రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, మాకవరపాలెం ఎంపిపి రుత్తల సర్వేశ్వరరావు, గొలుగొండ ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జడ్పిటిసి సుర్ల గిరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శారదా జీవితం మహిళలకు ఆదర్శం

**నర్సీపట్నం,డిసెంబర్ 17,ప్రభాతవార్త**



శ్రామిక మహిళల విశాఖ ఉమ్మడి జిల్లా నాయకురాలు దివంగత డి. శారద జీవితం మహిళలందరికీ ఆదర్శనీయమని ఐద్వా జిల్లా నాయకులు లగుడు గౌరి, కేవి. సూర్యప్రభ అన్నారు. బుధవారం నర్సీపట్నం కొత్తవీధిలో స్థానిక ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో డి.శారద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు డివి.సుబ్బారావు, బిక్షావతిల వారసత్వాన్ని పునికికి పుచ్చుకున్న శారదా.. చిన్ననాటి నుండి బాలల సంఘం లోను, విద్యార్థి సంఘంలోను, శ్రామిక మహిళా సంఘం లోను ఆదర్శంగా పనిచేశారని వారు కొనియాడారు. 2004లో అర్థాంతరంగా బస్సు యాక్సిడెంట్లో చనిపోవడం దురదృష్టకరమన్నారు. వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐద్వా శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## నెల్లిమెట్ట జంక్షన్ వద్ద ఒక కేజీ లిక్విడ్ గంజాయి స్వాధీనం

**నర్సీపట్నం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



గంజాయి రవాణా అరికట్టే చర్యల్లో భాగంగా నర్సీపట్నం రూరల్ సర్కిల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. నమ్మకమైన సమాచారం మేరకు నెల్లిమెట్ట జంక్షన్ వద్ద తనిఖీలు చేపట్టగా, సీలేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. రూరల్ ఎస్ఐ పి.రాజారావు సిబ్బంది సహాయంతో అతడిని పట్టుకొని తనిఖీ చేయగా ఒక కేజీ లిక్విడ్ గంజాయి లభించింది. కేరళకు చెందిన వ్యక్తిగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అతని వద్ద నుంచి గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## పింఛనుదారుల వన సమారాధనలో సైబర్ మోసాలపై అవగాహన

**చోడవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



ప్రభుత్వ పింఛన్ దారుల సంఘ వనసమారాధన కార్యక్రమం బుధవారం లక్ష్మి పురం రోడ్డు లో గల మామిడితోటలో నిర్వహించారు. సంఘ అధ్యక్షులు వీరణాల చినబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో 80 ఏళ్ళు దాటిన బండారు అప్పలనాయుడును సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్ జయ ప్రకాష్ పాల్గొని సైబర్ బమోసాలు, వృద్ధులకు భీమ,వడ్డీ అంశాల పై పించనుదారులకు అవగాహన కల్పించారు. ఆటలు, పాటలతో గడిపారు. పోటీలలో గెలుపొంది న విజేతలకు బహుమతులు అందజేశారు హాజరైన పింఛను దారులకు జ్యూట్ బ్యాగులు అందజేశారు. పింఛనుదారుల సంఘానికి స్థలం, జీవిత ధృవ పత్రాలు ఉచితంగా చేయించాలని తీర్మానం చేశారు. చినబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ వనసమారాధనలో సంఘం ప్రధాన కార్యదర్శి బంకపల్లి దక్షిణ మూర్తి, చిరికి దేవానంద్, టి. సత్యం, ఎ. వి. రామకృష్ణ, కసిరెడ్డి గౌరీశంకర్, టి. వి. రమణ, ఎ. జగనాథం, జె. కాసిరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రత్నకుమారి మృతి

**మాకవరపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం జి.నగరం గ్రామానికి చెందిన నిమ్మల రత్నకుమారి (37) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈమేరకు బుధవారం రత్నకుమారికి జి.నగరంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు ఆమె భర్త నిమ్మల వెంకటరమణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీన భార్య రత్నకుమారితో కలిసి ద్విచక్ర వాహనంపై విశాఖపట్నం నుంచి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు. అగనంపూడి మెయిన్ రోడ్డు సిగ్నల్ పాయింట్ వద్ద అటుగా వస్తున్న ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో తన భార్య రోడ్డుపై పడి తీవ్రగాయాలయినట్లు రమణ తెలిపారు. విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. ఆసుపత్రిలో బంధువులను పరామర్శించేందుకు వెళ్లి తిరిగి ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగి అకాలంగా మృతి చెందిన రత్నకుమారి మృతదేహాన్ని చూసి బంధువులు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.

## ఘనంగా అఖిలభారత్ పెన్షనర్స్ దినోత్సవం..

**ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



అఖిలభారత్ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎలమంచిలి తాలూకా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో పెన్షనర్స్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ ట్రెజరీ ఆఫీసర్ టి. ఉదయ భాస్కరరావు, స్టేట్ బ్యాంక్ మేనేజర్ జి. ప్రకాష్, పెనుగల్లు స్టేట్ బ్యాంక్ మేనేజర్ కె విద్యాసాగర్, అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ డి. యస్. నకారా పోరాటం ఫలితంగా 30/35 సంవత్సరాలు పనిచేసిన తరువాత ఉద్యోగులు వృధ్యాప్యంలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా పెన్షన్ పొందే విధంగా సుప్రీంకోర్టు ద్వార చారిత్రాత్మక కమైన తీర్పును పొందామని అందుకు ప్రతిఫలగా ప్రతి సంవత్సరం పెన్షనర్స్ డే ని నిర్వహిస్తున్నామని అన్నారు. బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ వారి బ్యాంకుల్లో పెన్షనర్లకు సీనియర్ సిటిజనులకు వారు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి వివరించారు. ఈ సమావేశంలో 75 సంవత్సరాలు నిండిన సర్వీస్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. గతంలో వివిధ ఉద్యోగ సంఘాలలోనూ పనిచేసి 80 సంవత్సరాలు నిండిన యలమంచిలి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ సోమేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పెన్షనర్లు హాజరయ్యారు.

## భగవాన్ సేవలు అభినందనీయం

**- రూ 30 వేల నిధులతో పాఠశాలకు వాటార్ ఫిల్టర్, ట్యాంకు వితరణ**

**ఎలమంచిలి డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని పులపర్తి గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల జాయింట్ సెక్రటరీ, లక్కవరం పీఏసీఎస్ డైరక్టర్ దుల్లా భగవాన్ అభినందించిన స్థానికులు. పులపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటిని అందించే ట్యాంకు కొద్ది రోజుల క్రితం దెబ్బతినడంతో ఆ నాటి నుంచి విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న జనసేన నాయకుడు భగవాన్ రూ 30 వేలు తన సొంత నిధులతో నూతన తాగునీటి ట్యాంకుతో పాటు విద్యార్థులకు శుద్ధి చేసిన మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో నూతన వాటర్ ఫిల్టర్ ను సమకూర్చారు. పాఠశాల ఉపాధ్యాయులు ఇ శివప్రసాద్, డి పేరిశెట్టి మాట్లాడుతూ భగవాన్ కు కృతజ్ఞతలు తెలియజేసి, ఆయన చేస్తున్న సేవలను కొనయాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు దుల్లా అశోక్, మాలం సింగ్, శెట్టి శ్రీను, మాపడ ధర్మరాజు పాల్గొన్నారు.

## ఎంపీపీ రాజాన శేషును ఘనంగా సత్కరించిన కూటమి నాయకులు

**ఎలమంచిలి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని ట్రైన్ కొత్తూరు గ్రామంలో బుధవారం ఎంపీపీ శేషు పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందితో గ్రామ ప్రజలతో ఆ గ్రామంలో ఉన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి చర్చించారు. గ్రామంలో ప్రజలు ఏదైనా సమస్యతో సచివాలయానికి వస్తే ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేదా ఉన్నతాధికారులకు తెలియజేయాలని సచివాలయ సిబ్బందిని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ చేసిన మాజీ జడ్పిటిసి నారాయణమ్మ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సోమనాయుడు, లవుడు లోవరాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్‌పై యువకులకు ఎస్సై అవగాహన

**ఎలమంచిలి ,డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో బుధవారం సాయంత్రం రూరల్ ఎస్సై ఉపేంద్ర గ్రామ ప్రజలకు యువకులకు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ద్విచక్ర వాహనదారులు, కార్లు నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి తప్పకుండా నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారుడు ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్లను ధరించాలని, వాహనం తాలూకా పత్రాలు పూర్తిస్థాయిలో ఉండాలని అన్నారు. ఇటీవల సైబర్ క్రైమ్ మోసాలు బాగా పెరిగిపోతున్నాయని వీటిని నివారించాలంటే అపరిచితుల నుండి వచ్చే ఫోన్లు సంభాషణలు చేయరాదని, బ్యాంకుకు సంబంధించిన ఏ విషయమైనా వారితో సంప్రదించరాదని కోరారు. గంజాయిని అరికట్టాలంటే ఒకరి వల్ల సాధ్యం కాదని అందరూ కలిసి ముందుకు వస్తే గంజాయిని అరికట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీసులు, స్థానిక ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# చెలి

## తిరుప్పావై

### 3వ పాశురము



ఓంగి యులకళన్ద ఉత్తమన్
పేర్ పాడి
నాంగళ్ నమ్బావైక్కుచ్చాత్తి
నీరాడినాల్,
తీంగిన్ఱి నాడెల్లామ్ తింగళ్
ముమ్మారి పెయ్‌దు
ఓంగు పెరుం శెన్నెలూడు
కయలుగళ,
పూంగువళై ప్పోదిల్ ప్పాఱివణ్ణు
కణ్పడుప్ప,
తేం గాదే పుక్కిరున్దు శీర్తములై
పత్తి వాంగ,
క్కుడమ్ నిఱైక్కుమ్ వళ్ళల్
పెరుమ్పశుక్కళ్
నీంగాద శెల్వమ్ నిఱైన్దేలో
రెమ్బావాయ్.

బలిచక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడులోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించుదాము. నెలకు మూడువానలు పడాలి. వరి చేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువపూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరందాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖంగా. ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తుంది.

ఫలం: 'ఇహలోక, పరలోక సంపద పొందుటకు'

## మహిళా సాధికారత లక్ష్యంగా !

రెక్కలొచ్చి ఎగిరిపోయి.. పట్టణాల్లో జీవనానికి అలవాటు పడిన వాళ్లని పల్లెకు రమ్మంటే వస్తారా? వచ్చినా చుట్టపు చూపుగానే. మనసంతా కాంక్రీటు నగరాల మీదే ఉంటుంది. అలాంటిది విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని పుట్టిన ఊరుకు సేవ చేయాలని తలచారు



మధ్యప్రదేశ్, నర్సింగ్‌పుర్ జిల్లాలోని మెహ్రాగావ్‌లో పుట్టి పెరిగారు మాయ. మహిళలు బయటికి రావడమే గగనం అక్కడ. అలాంటిచోట పట్టుబట్టి చదువుకున్నారు. జబల్‌పుర్‌లోని రాణి దుర్గావతి విశ్వవిద్యాలయంలో చేరి బయోకెమిస్ట్రీలో బ్యాచిలర్స్, మాస్టర్స్ పూర్తిచేశారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లారు. లుకేమియాపై పరిశోధనలు చేస్తూ.. పిహెచ్‌డి పట్టాను పొందారీమె. తర్వాత ఉద్యోగం, పెళ్లి, కుటుంబం అన్నీ అక్కడే. అప్పుడప్పుడూ సొంతూరుకు వచ్చి వెళుతుండేవారట. చుట్టూ ఎంత అభివృద్ధి ఉన్నా.. తన ఊరి మహిళల జీవినవిధానాల్లో మార్పు లేకపోవడం గమనించారీమె. ముఖ్యంగా రుతుక్రమ పరిశుభ్రతలో వెనకబడిన తన గ్రామాన్ని చూసి చలించిపోయారు. అనారోగ్యానికి గురవుతూ, సరైన చికిత్స లేక మూఢ నమ్మకాలతో ప్రాణాలపైకి తెచ్చుకుంటున్న వాళ్లను చూసి. .ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలనుకున్నారు.

**ఫౌండేషన్‌కు బీజం ...** తన ఆలోచనల్ని భర్తకు చెబితే.. ఆయనా సరే అన్నారట. ఆర్థికంగా సహకారం అందిస్తానని భరోసానూ ఇచ్చారట. దాంతో 2016లో మెహ్రాగావ్‌లో 'సుకర్మ ఫౌండేషన్'ను ఏర్పాటుచేశారు మాయ. దీనిద్వారా స్థానిక మహిళల్లో రుతుక్రమ పరిశుభ్రత, శానిటరీ న్యాప్‌కిన్ల వినియోగం వంటి వాటిపై ప్రచారం మొదలుపెట్టారు. 'తరాలుగా పాతుకుపోయిన సమస్య ఇది. మొదట్లో కనీసం మాట్లాడటానికి కూడా ఇష్టపడేవారు కాదు. తిట్టుకుంటూ వెళ్లిపోయేవారు. నెలల ప్రయత్నం తర్వాత వాళ్లలో మార్పు వచ్చింది. కానీ ఆర్థిక కష్టాలు వెంటాడేవి. అందుకే నా పొదుపు మొత్తం, ఫండింగ్ ద్వారా సేకరించిన నిధుల్ని పెట్టి 'నో టెన్షన్' అనే సంస్థను ప్రారంభించా. శానిటరీ న్యాప్‌కిన్ల తయారుచేసే యంత్రాలను కొనుగోలు చేసి.. వాటి తయారీ విధానాన్ని మహిళలకు నేర్పించాం. దీని వల్ల రుతుక్రమ సమస్యలకు పరిష్కారం దొరికింది. ఆర్థిక స్వావలంబనకు బీజమా పడింది. అలా తక్కువ ధరకు ఊరంతా ప్యాడ్లు పంపిణీ చేశాం. ఇప్పటికీ చేస్తున్నాం' అనే మాయ ఆమె అందించిన సేవలకు గానూ 'భారతదేశపు ప్యాడ్ ఉమెన్'గా గుర్తింపు పొందారు. మహిళల హక్కుల కోసం గళం వినిపించాలనే ఉద్దేశంతో లోక్‌సభ ఎన్నికల్లో పాల్గొన్నా.. విజయం సాధించలేకపోయారు. 2022 పంచాయతీ ఎలక్షనలో ఏకగ్రీవంగా ఎన్నికై సర్పంచ్‌గా సేవలందిస్తున్న మాయ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదూ! ◘


## అది మహిమ కాదు, మానసిక రుగ్మత

### వ్యధ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు


**ప్రశ్న:** మా అమ్మ వయస్సు 45 సంవత్సరాలు. ఆమెకు అప్పుడప్పుడు పూనకం వస్తుంది. ఆమెకు 15 ఏళ్ల వయస్సు నుంచి ఈ సమస్య ఉందని చెప్పింది. ఒక్క పలుచగా సన్నగా ఉంటుంది. గుళ్ళకు వెళ్లినప్పుడు అక్కడి వాయిద్యాల, డప్పుల శబ్దం విన్నప్పుడు ఊగి పోతుంది. ఎవేవో మాటలు, సూక్తులు చెపుతుంది. ఒక్కో సారి తాను గంగమ్మ అంటూ మాట్లాడుతుంది. గెంతులు వేసి నీరసించి పోతుంది. అలాంటి సమయంలో కొందరు మా అమ్మకు బొట్టు పెట్టి కాళ్ళు మొక్కి వేడు కుంటారు. నేను బి టెక్ చదువుతున్నాను. అది ఒక మానసిక సమస్య అని నా భావన. అయితే మా బంధువులు, తెలిసిన వారిలో ఎక్కువ మంది అదొక మహిమగా చెపుతారు. కొందరు మంత్రాలు వేసి, తాయత్తు కడితే తగ్గుతుంది అంటారు. దీనిపై శాస్త్రీయ అవగాహన కల్పించండి. **- ఒక సోదరి, రాజమండ్రి**



**జవాబు:** అమ్మా పూనకం దేవతల అవాహం అన్న భావన మన సమాజంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. అయితే ఆధునిక మానసిక వైద్య శాస్త్రం దీనిని భిన్నంగా విశ్లేషిస్తోంది. పూనకం సమయంలో వ్యక్తిలో శరీరం ఊగుతుంది. నియంత్రణ లేని మాటలు, భిన్న స్వరం వినిపిస్తుంది. స్పృహలో మార్పు వచ్చి అసాధారణ ప్రవర్తిస్తారు. భక్తి, విశ్వాసం, సంప్రదాయం కోణంలో చాలామంది పూనకాన్ని దేవుని అంశంగా భావిస్తారు. ఆ వ్యక్తి చెప్పే మాటలకు సామాజికంగా గౌరవం కూడా ఇస్తారు. కానీ ఇది వైద్య శాస్త్రీయ నిర్ధారణ కాదు. మానసిక వైద్యుల ప్రకారం పూనకం సాధారణంగా కొన్ని రుగ్మతల లక్షణాలు. డిస్ అసోసియేటివ్ డిసార్డర్ (విచ్ఛిన్న మానసిక స్థితి), కన్వర్షన్ డిసార్డర్, సామూహిక మానసిక ప్రభావం, తీవ్రమైన భయం, ఒత్తిడి, ఆందోళన వల్ల ఈ సమస్య కనిపిస్తుంది. బాల్యంలో ఎదురైన మానసిక గాయాలు, హార్మోన్ల సమస్యలు ఇందుకు కారణం కావచ్చు. అయితే ఒకసారి, ప్రత్యేక సందర్భంలో, తాత్కాలికంగా జరిగితే అది తీవ్రమైన రుగ్మత కాకపోవచ్చు. కానీ తరచూ, నియంత్రణ లేకుండా, వ్యక్తి జీవితాన్ని దెబ్బతీసే స్థాయిలో జరిగితే తప్పకుండా వైద్య పరీక్ష అవసరం. మానసిక వైద్య పరీక్ష చేస్తే పూర్తి విషయం తెలుస్తుంది. కౌన్సెలింగ్, చికిత్స, మందుల వాడకం ద్వారా పూర్తిగా నియంత్రించవచ్చు. పూజలు, తంత్రాలు పరిష్కారం కావు అన్న విషయం గ్రహించాలి. పూనకం మహిమ అనడం కంటే, మానసిక సమస్యగా గుర్తించి సైకియాట్రిస్ట్ ద్వారా చికిత్స చేయించండి. విశ్వాసాన్ని గౌరవిస్తూనే, బాధపడుతున్న వ్యక్తికి వైద్య సహాయం అందించడం మానవత్వం. భక్తి పేరుతో రుగ్మతలను నిరక్ష్య్లం చేయకూడదు. ◘

## ఈ కాలంలో పెదాలు తేమగా..

చలికాలంలో పెదాలు పొడిబారడం సహజం. కొంతమందికి దీని తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది, పెట్రో లిప్ బామ్.. తరచుగా వాడుత. వీటితో పాటు కొన్ని సహజ చిట్కాలు పాటిస్తే పెదవులు పొడిబారకుండా కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు.



గులాబీ రేకులతో..కొన్ని గులాబీ రేకులు తీసుకొని పచ్చిపాలలో కొన్ని గంటల పాటు నానబెట్టాలి. తర్వాత వాటిని, మెత్తని ముద్దలా చేసు కోవాలి. లిప్ బామ్కి బదులుగా ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. రోజులో మూడు నుంచి నాలుగుసార్లు ఈ గులాబీ పేస్ట్ని పెదాలపై అప్లై చేసుకుంటే వాటి మృదుత్వాన్ని కాపాడుకోవచ్చు. క్రమంగా ఈ చిట్కా పాటిస్తే కొన్నాళ్లకు అధరాలు గులాబీ రంగులోకి మారతాయి. పాలమీగడతో..పాలమీగడలో ఉండే కొవ్వు పదార్థాలు పెదాలకు మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. అలాగే. పగిలిన పేదల్ని తిరిగి మృదువుగా మారుస్తాయి. ఈ ఫలితాన్ని పొందడం కోసం పాలమీగడను పెదవులకు రాసి కాసేపు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటిలో ముంచిన దూదితో తుడిచేస్తే సరిపోతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే ఫలితం ఉంటుంది.ఇవి కూడా..తొక్క తీసిన కీరాదోస ముక్కను మెత్తగా చేసుకోవాలి.ఈ గుజ్జును పెదాలకు రాసుకొని ఇరవై. నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఫలితం కనిపిస్తుంది. ఆదరాలను రోజూ కొబ్బరి నూనెతో మర్దన చేసు కుంటూ ఉంటే పొడిబార కుండా ఉంటాయి. అముదంలో మూడు నుంచి ఐదు చుక్కల చొప్పున గ్లిజరిన్, నిమ్మరసం కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని పెదవులకు అప్లై చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. నిద్రపోయే ముందు తాజా వెన్న రాసుకోవడం ద్వారా పెదవులు పొడిబారకుండా కాపాడుకోవచ్చు. ◘

## డ్రై ఫ్రూట్స్ మిఠాయి



ఆరోగ్యానికెంతో మంచిది. వాటితో మిఠాయి చేస్తే పిల్లలు మరింత ఇష్టం ఇదెంతో సులభం కూడా. ఈ స్వీటు కోసం.. వేయించిన శనగపప్పు (పుట్నాల పప్పు బాదం, జీడిపప్పు, మఖానా, కొబ్బరి తురుము అర కప్పు చొప్పున, యాలకుల పొడి చెంచా, జాజికాయ పొడి చిటికెడు, కుంకుమపువ్వు కొద్దిగా, బెల్లం 300 గ్రామా 3 చెంచాలు, బాదం, పిస్తా పలుకులు 2 చెంచాలు తీసుకోవాలి. ఎలా చేయాలి మఖానా వేసి గ్రైండ్ చేయాలి. ఆ పొడిని గిన్నెలోకి తీసి ఇప్పుడు బాదం, జీడిపాలి. దీన్ని కూడా గిన్నెలోకి తీసి.. కొబ్బరి తురుము, యాలకుల పొడి, జాజిక స్ంపు కుంకుమపువ్వు జతచేసి కలపాలి. బెల్లంలో కాస్త నెయ్యి, ముప్పావు కప్పు నీళ్ల ప్యాన్‌లో చెంచా నెయ్యి వేడిచేసి.. శనగబాదం పొడులను వేయించాలి. దొరగా వేగిన వాసన వస్తుండగా బెల్లం సిరప్ జోడించి కలియతిప్పుతుండాలి. పాకంలో పిండి కలపడం అయ్యాక సెగ తీయాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన. పళ్లెంలో సమంగా అని పిస్తా పలుకులు చల్లి.. నచ్చిన ఆకృతిలో ముక్కలు కోసుకుంటే సరిపోతుంది. పిల్ల తింటే మంచి పోషకాహారం. ◘

## వంట సులువుగా

వంట చేయడం పెద్ద ప్రహసనం ఏమీ కాదు. కూరగాయలు తరగటమే కాస్త కష్టమైన వ్యవహారం.




ఆ పనిని తేలిక చేస్తుంది నాన్ ఎలక్ట్రికల్ డబుల్ బ్లేడ్ వెజిటబుల్ చాపర్. కోలగా టిఫిన్ డబ్బాలా కనిపించే ఈ సాధనంలో రెండు బ్లేడులు ఉండటాన కాయగూరల్ని వేగంగా తరిగేస్తుంది. అప్పుడిక వంట సులేవగా మరి.

## రంగవల్లి



- లక్ష్మీప్రసన్న
బి.ఎన్. రెడ్డి నగర్



17 చుక్కలు, 5 వరుసలు,
ఇటు అటు వదిలి 5 వరకు

### ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## 'దండోరా' 'అద్భుతమైన చిత్రం



- నటుడు శివాజీ

విలక్షణ నటుడు శివాజీ ప్రధాన పాత్రను పోషించిన చిత్రం 'దండోర్రా. 'కలర్ ఫొటో', 'బెదురులంక 2012 వంటి మంచి చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని 'దండోర్రా మూవీని రూపొందించారు. ఈ చిత్రంలో శివాజీతో పాటుగా నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని డిసెంబర్ 25న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా నటుడు శివాజీ మీడియాతో ముచ్చటించారు. చిత్రం గురించి ఆయన చెప్పిన సంగతులివే..

**'కోర్ట్' కంటే ముందే 'దండోరా' కథ విన్నారా?**

ముందుగా 'దండోరా' కథను విన్నాను. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ముందే 'దండోర్రా మేకర్లు అడ్వాన్స్ ఇచ్చారు. కానీ ప్రొడక్షన్ పరంగా ఆలస్యమైంది. అలా 'కోర్ట్ ముందుగా రిలీజ్ అయింది.

**'దండోర్రాలో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

'దండోర్రా చిత్రంలో నా పాత్ర డిఫరెంట్‌గా ఉంటుంది. మంచోడా? చెడ్డోడా? అని చూసే ప్రేక్షకుడికి సరిగ్గా అర్థం కాదు. సినిమా చూసిన తరువాత ఆడియెన్స్ నా పాత్ర గురించి చెప్పాల్సి ఉంటుంది.

**వేదం, కంచెరపాలెం చిత్రంలోనూ వేశ్య పాత్రల్ని చూపించారు. ఇందులో ఎలా చూపించబోతోన్నారు?**

'దండోర్రా చిత్రంలో బిందు మాధవి గారి పాత్రను చాలా క్లాసీగా చూపించారు. ప్రతీ ఒక్కరూ సినిమాతో, పాత్రలతో కనెక్ట్ అవుతారు.

**'మిస్సమ్మలాంటి చిత్రాల్ని ఎంజాయ్ చేశారా? 'కోర్ట్', 'దండోరా' లాంటి చిత్రాల్ని ఎంజాయ్ చేస్తారా?**


'మిస్సమ్మ, శైలజా కృష్ణమూర్తి, 'అదిరిందయ్య చంద్రం' ఇలా అన్ని రకాల చిత్రాల్ని ఎంజాయ్ చేశాను. అయితే నటుడిగా నా మీద నాకు నమ్మకం ఉండేది. కామెడీ, నెగెటివ్ షేడ్స్ ఇలా అన్ని రకాల పాత్రల్ని పోషించగలను.

**'దండోరా' తరువాత మీ నుంచి రాబోతోన్న చిత్రాల గురించి చెప్పండి?**

'దండోరా' తరువాత నా నుంచి 'సాంప్ర దాయిని సుప్పిని సుద్దపూసన్ని అనే చిత్రం రాబో తోంది. ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రానున్న 'ఎపిక్' అద్భుతంగా ఉండబోతోంది.

## తెర

## 'అఖండ 2 తాండవం' అఖండ విజయం ఆనందాన్ని ఇచ్చింది:



- బోయపాటి శ్రీను

సినిమా గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చింది: బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీనుగాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ భారత్ బ్లాక్ బస్టర్ అఖండ 2: ది తాండవం. ఈ ప్రతిష్టాత్మకమైన చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఎం తేజస్విని నందమూరి సమర్పించారు. డిసెంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ అఖండ విజయాన్ని ఎలా ఆస్వాదిస్తున్నారు?**

ఈ అఖండ విజయాన్ని ఎంత ఫీలైనా తక్కువే. ఇంకా కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా డబ్బు కోసం తీసింది కాదు. ఈ సినిమా ప్రజలకు చేరాలని తీశాం. మన తత్వం ఏమిటి? ప్రపంచంలో ఎవరైనా మనల్ని చూసి చేతులెత్తి దండం పెడతారు ఎందుకు? మనం ఆచరించే ధర్మం కోసం. ఈ సినిమా చాలా పవర్ ఫుల్ గా కమర్షియల్ అంశాలతో తీయడం జరిగింది. ఆడియన్స్ కూర్చుంటే ఊపిరి బిగబెట్టుకొని చూస్తున్నారు. అలాంటి అనుభూతితో తీసిన సినిమా ఇది.

**మీరు థియేటర్స్ విజిట్ కి వెళ్ళినప్పుడు ఆ రెస్పాన్స్ మీకు ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**

ఆ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఒక మంచి సినిమా తీసి ఆశించాల్సింది డబ్బు కాదు గౌరవం. అలాంటి గౌరవం వచ్చింది. అఖండ2 త్రీడీలో ఇంకా అద్భుతంగా ఉంటుంది. మీరు ఈ సినిమాని త్రీడీలో పిల్లలకు చూపిస్తే మరోసారి వెళ్దామని అంటారు. అంత గ్రాండ్ ఇయర్‌గా వచ్చింది.

**నెక్స్ట్ చేయబోయే ప్రాజెక్టు గురించి?**

మరో 10 రోజుల్లోనే నా నెక్స్ట్ సినిమాకు సంబంధించిన వివరాలు చెప్తాను.

## 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నవ్విస్తుంది

- హీరో నరేష్ అగస్త్య



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో నరేష్ అగస్త్య. తెలివైన వాడు తెలివితక్కువ పనిచేస్తే, తెలివి లేని వాళ్లు తెలివైన పనిచేస్తే వాళ్ల జీవితాల్లో వచ్చిన పరిణామాలు ఏంటి అనేది ఈ మూవీ స్టోరీ లైన్. డార్క్ కామెడీ మూవీస్ అనే జానర్ లో మనకు గతంలో మూవీస్ వచ్చాయి గానీ అవి డార్క్ కామెడీ అని ట్యాగ్ పెట్టలేదు. ఎవరైనా కొన్ని ఇబ్బందుల్లో ఉంటే వాడికి బాధ కానీ మనకు నవ్వొస్తుంది. నాకు ట్రావెలింగ్ ఇష్టం. అలాగే నేను ఫ్రీ డైవింగ్ చేస్తుంటా. అంటే ఒక్కసారి ఊపిరి పీల్చి సముద్రంలో ఎంత లోతు వెళ్లగలమో అంత లోతు వెళ్లాలి. నేను సముద్రంలో 3 నిమిషాల 40 సెకండ్స్ 80 ఫీట్స్ డెప్త్ వెళ్లాను. నా దృష్టిలో కమర్షియల్ సినిమా అంటే ఆ మూవీలో పాటలు ఫైట్స్ లేకున్నా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయగలిగేది. సెన్సిబుల్ ఎలిమెంట్స్ ఉంటూ ప్రేక్షకులకు నచ్చేలా ఉన్న సినిమా. నేను ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో పక్కా కమర్షియల్ మూవీ లేదు. అలాంటి మూవీ ఉంటే ఆడియెన్స్ కు మరింతగా రీచ్ అయ్యే అవకాశాలు ఉండేవి.

## డిసెంబర్ 19న రాబోతోన్న 'జిన్'



సాదలమ్మ ఫిల్మ్ ప్రొడక్షన్స్, బిల్వ స్టూడియోస్ బ్యానర్ల మీద నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన చిత్రం 'జిన్'. ఈ మూవీకి చిన్మయ్ రామ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాష్ తుమినాద్, రవి భట్, సంగీత వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రం డిసెంబర్ 19న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ కందుకూరి, వీరభద్రం చౌదరి, సోహెల్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. భూతనాల చెరువు నేపథ్యం ఏంటి? కాలేజ్‌లో దాగి వున్న మిస్టరీ ఏంటి? అనే ఆసక్తికర ప్రశ్నలు రేకెత్తించేలా ట్రైలర్‌ను కట్ చేశారు. నలుగురు యువకులు ప్రేతాత్మలకు చిక్కడం, ఆ కాలేజీ భవనం నుంచి బయటకు రాలేకపోవడం, మధ్యలో జిన్ రాక వంటి అంశాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ట్రైలర్‌ను చూపించారు. ఈ ట్రైలర్‌తోనే అందరినీ భయపెట్టించేశారు మేకర్స్. ఇందులోని విజువల్స్, ఆర్ఆర్ అందరినీ కట్టిపడేసేలా ఉన్నాయి. ట్రైలర్ లాంఛ్ అనంతరం ఈ కార్యక్రమంలో..
రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. .. 'జిన్' టైటిల్ చాలా బాగుంది. గుడ్ జిన్, బ్యాడ్ జిన్ అని జిన్‌లో రెండు రకాలుంటాయి. వీరభద్రం చౌదరి మాట్లాడుతూ.. .. 'జిన్' ట్రైలర్ చాలా నచ్చింది. హారర్ చిత్రాలన్నీ ఇప్పుడు సక్సెస్ అవుతున్నాయి. సోహెల్ మాట్లాడుతూ.. ..'తెలుగు ఆడియెన్స్ అన్ని భాషల చిత్రాల్ని, అన్ని భాషల టెక్నీషియన్లను ఆదరిస్తుంటారు.

## 30న క్రైమ్ థ్రిల్లర్ 'జమాన'



సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'జమాన్త. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తేజస్వి అడప, బొద్దుల లక్ష్మణ్, శివకాంత్, శశికాంత్ నిర్మాతలు. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు భాస్కర్ జక్కుల మాట్లాడుతూ.. .జమాన సినిమా డిఫరెంట్ గా ఉంటుంది, మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ తో ఈ సినిమాను తీయడం జరిగింది. సినిమా ఆద్యంతం వినోదంతో పాటు ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయి.

## 'పోలీస్ కంప్లైంట్' టీజర్ లాంచ్..

..సౌతిండియా హాట్ ఫేవరెట్ హీరోయిన్ వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్.. హీరోయిజంను ఫర్ఫెక్ట్ గా ప్లే చేసే హీరో నవీన్ చంద్ర పవర్ ఫుల్ రోల్ లో.. 52 మంది సీనియర్ ఆర్టిస్టులు.. హారర్ థ్రిల్లర్.. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా.. టాలీవుడ్ టాలెంటెడ్ అండ్ ఫ్యాషనెట్ ఫిలిమ్ డైరెక్టర్ సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్న మూవీ 'పోలీస్ కంప్లైంట్'..





ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి రచన-దర్శకత్వంలో బాలకృష్ణ మహారాణా నిర్మించిన యాక్షన్ థ్రిల్లర్ 'పోలీస్ కంప్లైంట్ మూవీ తెలుగు, కన్నడ టీజర్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్‌ఫుల్ యాటిట్యూడ్‌తో పాటు తొలిసారిగా ఫుల్ ఎంటర్టైనింగ్ క్యారెక్టర్‌లో అద్భుతంగా నటించారని నిర్మాత తెలిపారు. ఆమెకు జంటగా నవీన్ చంద్ర మరో బలమైన పాత్రలో నటించారు. డైరెక్టర్ సంజీవ్ మేగోటి మాట్లాడుతూ... ప్రేమ, పగ, తప్పు-ఒప్పు, మంచి-చెడు మధ్య హైడ్ అండ్ సీక్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాను హారర్ థ్రిల్లర్ మాత్రమే కాకుండా అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్‌గా రూపొందించాం. కన్నడ స్టార్ హీరోయిన్ రాగిణి ద్వివేది ప్రత్యేక పాత్రలో ప్రేక్షకులకు థ్రిల్ కలిగిస్తారు. ప్రధాన పాత్రల్లో నటించిన వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ.. డైరెక్టర్ గారు చెప్పిన సబ్జెక్టు నచ్చి సినిమా చేశాను. ఈ సినిమాలో యాక్షన్ తో పాటు ఫుల్లుగా కామెడీ చేశాను. సినిమా బాగా వచ్చింది

## కష్టాలను పంచుకుంటున్న మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నఅప్పలనాయుడు



రామభద్రపురం,డిసెంబర్ 17 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం గల గొల్లపేట పంచాయతీ గల అప్పలరాజు పేట గ్రామం, గొల్లపేట గ్రామంలో శంబంగి పర్యటన, డీలర్ మీసాల రాజీనాయుడు కుటుంబంను, మాజీ సర్పంచ్ సింహాచలం కుటుంబంను, బాలి వెంకట రమణ కుటుంబంను బొబ్బిలి వైస్సార్సీపీ పార్టీ నియోజక వర్గం ఇంచార్జ్ శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు, జిల్లా వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు పరామర్శించడం జరిగింది, నాయకులు రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు నడిమింటి సత్యం, చింతల సింహాచలం, మండలం యువజన అధ్యక్షులు పత్తి గుళ్ళు ఏక్నాథ్, మాజీ బ్రాహ్మణ డైరెక్ట్ రాయల్, తత్రాసు రామకృష్ణ, సర్పంచ్ కడుపుకుటి శ్రీనివాస్ రావు, జమ్మూ శంకరావు, కిషోర్, అశోక్, ఎంపీటీసీ గౌరి నాయుడు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## నేనే ఇక్కడ సుప్రీమ్ జనసేన గిరడ



బొబ్బిలి డిసెంబర్ 17 ప్రభాతవార్త

బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ గిరిడా అప్పలస్వామి నేనే ఇక్కడ సుప్రీం వేరే వాళ్ళు ఇక్కడికి వచ్చి పార్టీని బలోపేతం చేయలేరు అని అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 30 వార్డులకు ఇన్చార్జి వేశామని వారు తన పనులు తాను చేసుకుంటారని ఇంకా ఆ సమస్య తీరకపోతే నా వద్దకు వస్తారని అన్నారు. బూత్ కమిటీలు ద్వారా జనసేన పార్టీ బలోపేతం చేయడమే కార్యకర్తలు నాయకులు లక్ష్యం చేసుకుని ప్రజల వద్దకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాల్య వివాహలు చట్టరీత్యా నేరము

కురుపాం: డిసెంబర్ 17 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చేయటము చట్టరీత్యా నేరమని పలువురు అన్నారు. బుధవారం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో పెళ్ళివలస గ్రామంలో నిర్వహించిన న్యాయ అవగా హన సదస్సు జరిగింది. న్యాయ వాది కేతిరెడ్డి అశోక్ కుమార్, ఎన్ జి ఓ,లోక్ అదాలత్ సభ్యులు గొటారి. వెంకటరావు,పార లీగల్ వాలంటరీ అందవరపు కోటేశ్వరరావు, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్ బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు, నష్టాలు, నిరోధించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.

## ఘనంగా జాతీయ పింఛన్ల దినోత్సవం



బొబ్బిలి డిసెంబరు 17 ప్రభాతవార్త

జాతీయ పింఛనర్ల దినోత్సవం స్థానిక కళాభారతి ఆడిటోరియం లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకే రంగారావు పాల్గొన్నారు. ఆయన సీనియర్ పెన్షనర్లను సాలువ తో సన్మానించి పుష్పగిచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ నుంచి రావలసిన సౌకర్యాలను వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. బొబ్బిలి డి.ఎస్.పి భవ్య రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఉన్నత విద్య ఉన్నవారే ఎక్కువగా పాల్పడుతున్నారని వారి నుండి మీరు రక్షి ంపబడాలంటే ఫేక్ కాల్స్ వచ్చినప్పుడు వాటిని అందుకోవడం సంకోసించాలని అన్నారు. ఎస్‌టిఓ పద్మనాభం మాట్లాడుతూ పింఛనుదారులకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేస్తామని ఎక్కడ వీటికోసం డబ్బు చెల్లించవలసిన అవసరం లేదని ఎక్కడైనా అలా జరిగితే మా దృష్టికి తేవాలని అన్నారు. రౌతురామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే..



శృంగవరపుకోట,డిసెంబర్17,ప్రభాతవార్త

మండలంలోని తిమిడి వశి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం సందర్శించారు. ఆమె!! మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకావడంతో రైతుల్లో ఆనందం నెలకొందన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన 24గంటల్లోనే వారి ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఏఎ రవీంద్ర,మాజీ సర్పంచ్ ఆర్.రవి,కూటమి నాయకులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మాంసం దుకాణాలు ఇక్కడ వద్దు..తహశీల్దార్..



శృంగవరపుకోట,డిసెంబర్17,ప్రభాతవార్త

మాంసం దుకాణాలు ఇక్కడ ఏర్పాటు చేయద్దని వేరోక చోటుకు తరలించాలని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు.ఎస్.కోటవిశాఖ రహదారి ప్రక్కన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీగోడ వైపు కొందరు అక్రమంగా ఏర్పాటు చేసిన మాంసం విక్రయ దుకాణాల దారులకు తహశీల్దార్ శ్రీనివాసరావు సూచించారు. పాఠశాల పరిసరాలలో మాంసం విక్ర యించడకూడదని వేరోక చోటుకు దుకాణాలను తరలించుకోవాలని తెలిపారు. తహశీల్దార్ తీసుకుం టున్న చర్యలపై స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## కురుపాం ఎమ్మెల్యే వినతులు అందజేసిన ప్రజలు

కురుపాం, డిసెంబర్ 17 ప్రభాతవార్త

వచ్చిన వినతులు వెంటనే పరిష్కారం చేసేనట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం మండలం లోని కురుపాం వర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కురుపాం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ప్రతి వినతిని శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో సమస్యలను చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కడ్రక మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, నాగేశ్వర రావు, రాజేష్, బలరాం, మురళి, బాబు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.




## చిరు సంచుల వరి పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు

పాచిపెంట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

చిరు సంచులలో ఇచ్చిన కొత్త ఆర్జిఎల్ 70 30 రకాన్ని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు పరిశీలించారు. చెరుకుపల్లి గ్రామంలో ఆర్జీఎల్ 2537 రకంతో పోలుస్తూ ఆర్జీఎల్ 7030 రకాన్ని సాగు చేశారు. ఈ రకం కాండం దృఢంగా ఉండని గాలికి పడిపోదు కాబట్టి జోరు పొలాలలో ఈ పంట సాగుకు అనుకూలంగా ఉంటుందని వ్యవసాయ అధికారి అన్నారు. గింజలు సాధారణ ఆర్జిఎల్ 2037 రకంతో పోలిస్తే దగ్గర దగ్గరగా ఉన్నాయని గడ్డి ఎక్కువ రోజులు పచ్చగా ఉండటం వలన పశువుల మేతకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన..

చీపురుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం నాడు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ ప్రదర్శనలో చీపురుపల్లి మండ లంలోని గల ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలు 6 నుండి 10 తరగతిలో చదువుతున్న విద్యార్థులతో వివిధ విభాగాల్లో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. 12 పాఠశాలల నుండి పిల్లలు సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శించడం వలువైనది ఆకట్టుకుంది. విజేతలుగా నిలిచిన వారు 19న విజయ నగరంలో జరుగు సైన్స్ ఎగ్జిబి షన్ లో పాల్గొంటారని నిర్వాహకులు వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఎం బూసినాయుడు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాణిశ్రీ, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు రామాంజనేయ విద్యార్థులు..

చీపురుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త..

చీపురుపల్లి పట్టణ పరిధిలోని రామాంజనేయ కాలనీ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపా ధ్యాయ సిబ్బంది విద్యార్థులను బుధవారం అభినం దించారు. జెడ్పీస్కూల్ గేమ్స్ బాల్ బ్యాడ్మిం

## వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల పరిశోధనాత్మక ఆలోచనలకు పదును



గరివిడి డిసెంబర్,17 ప్రభాతవార

విద్యార్థుల్లో పరిశోధనాత్మక ఆలోచనలకు, సృజనాత్మకతకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదకారిగా నిలుస్తాయని గరివిడి మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, డి.అప్పన్నలు అన్నారు. గరివిడి ఉన్నతపాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీల్లో 21 పాఠశాలలు పాల్గొనగా గరివిడి ఉన్నత పాఠశాల నాలుగు విభాగాల్లోను, కొండలక్ష్మి ్మ పురం, కొండపాలెం, శివరాం, కోనూరు పాఠశాలలు ఒక్కో విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. విద్యార్థుల ఆలోచన శక్తి పెరిగ్నేదుకు ఎంతగానో ఇటువంటి పోటీలు నిలుస్తాయని వారన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆహూతులను ఆలోచింప జేశాయి. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల, ఆంగ్ల ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు జి.వి.ఎస్.ఎన్ మూర్తి, కె.శశి భూషణ్, జి.బాల మురళి, స్వరూప రాణి,లక్షి ్మ,, సురేష్, సంధ్య, శాస్త్రి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు.

## నారాయణపురంలో సోషల్ ఆడిట్ గ్రామ సభ



బలిజిపేట, డిసెంబర్,17 ప్రభాతవార

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 19వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నారాయణపురం గ్రామ పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 1 2024 నుంచి మార్చి 31 2025 వరకు ఈ గ్రామ పంచాయతీ 83 లక్షల రూపాయలు ఖర్చు సంబంధించి ఆడిట్ జరిగింది. ఈ గ్రామ సభలో 100 రోజులు పని కల్పన తక్కువగా ఉందని తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి పనులు సంబంధించిన వివరాలకు మిగతా 100 రోజులకు సరిపడే పనిని కల్పిస్తామని తెలిపారుఈ కార్యక్రమానికి తి నగేష్ గ్రామసభ పరిశీలకులు, ఎం.తిరుపతి రావు అంబుడ్స్ మాన్ ఎన్ ఆర్ఈజి ఎస్ ఏపీ ఓ కేశవ రావు జిడిఆర్‌పి గ్రామ పెద్దలు మండల పాపి నాయుడు, మండల సన్నీ బాబు, గ్రామపంచాయతీ సెక్రటరీ, ఉపాధి హామీ సిబ్బంది వేతనదారులు మెట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసిన పి.వో రాజేశ్వరి



దత్తిరాజేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోగల.పాచలవలస రెండుఅంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరి బుధవారం సందర్శించారు కేంద్రంలో ఉన్న రికార్డులు పిల్లలుహాజరు గ్రోతు గర్భిణీ బాలింతలకిస్తున్న సరుకులు రికార్డ్. పిల్లలకు పెడుతున్న మెనూను రుచి చూశారు. పిల్లలు రైమ్స్ పాటలు చెప్పడంతో పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు పిల్లలు యాక్టివ్‌గా ఉన్నారన్నారు రెండు అంగన్వాడి కేంద్రాలు కార్యకర్తలు పనితీరుబాగుందని సంతృప్తి చెందారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమలత అంగన్వాడి కార్యకర్తలు సుజాత రాములమ్మ ఆయాలు ఉమా శకుంతల పాల్గొంటారు.

## కోట్లు స్వాహా చేసిన కాంట్రాక్టర్‌పై ఏసీబీ చర్యలేవి ...!



సాలూరు డిశంబర్ 17 ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కేంద్రం రాష్ట్రానికి 10 ఏకలవ్య స్కూల్స్ గురించ నిధులు కేటా యించిందని అందులో భగంగా ఒక్కో భవనానికి 12 కోట్లు నిధులు విడుదల చేసిందనట్రాక్టర్ కృష్ణంరాజు 7 ఏకలవ్య పాఠశాలకు గాను సుమారు 30 కోట్ల స్వాహా చేశాడని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప.ప్రకాశరావు ఇంకా అఖిల భారత్ ఆదివాసి వికాస్ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిక్కుల తౌడయ్య ఆరోపించారు. బుధవారం ఈ విషయంపై వారు క్లారిటీ ఇస్తూ 30 కోట్ల స్కాం గురించి పూర్తి ఆధారాలు మేము ఏసీబీ అలాగే విజిలెన్స్‌కి కంప్లైంట్ చేస్తే కృష్ణంరాజు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించా రు.అలాగే గతంలో ఇఎన్ సీ శ్రీనివాస్ ఎన్‌ఆర్జిసి నిధులు 50 కోట్లు దుర్వినియోగం చేసి ఇప్పుడు మరలా గిరిజన ఏకలవ్య భవనాల్లో సుమారు 30 కోట్లు అవినీతికి పాల్పడిన ఇది జరిగి తొమ్మిదేళ్ల గడిచిన ఎందుకు భవనాలు పూర్తి స్థాయిలో నిర్మించ కుండా కేంద్రం ఇచ్చే నిధులు స్వాహా చేసనా అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఏకలవ్య పాఠశాల భవాణాల నిర్మాణం కాంట్రాక్టర్ తొమ్మిది ఏళ్ల గడిచినా పూర్తి చేయలేదని దీనపై గిరిజన శాఖ మంత్రి అలాగే కేంద్ర ట్రైబల్ కమీషనర్‌కు కంప్లీట్ చేశాం గొంప ఇంకా నిక్కల తెలియజేశారు.

## రైతులను మిల్లర్లు ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదు..

### రైతులు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు.. జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి వెల్లడి





గరుగుబిల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలులోరైతులను మిల్లర్లు ఇబ్బందులు పెడితే ఉపేక్షి ంచేది లేదని పార్వతీ పురం మన్యం జిల్లా సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. పార్వతీ పురం మండలం కోటవానివలసలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముందుగా సందర్శించి ట్రక్ షీట్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తగిన నగదు వారికి వచ్చేలా ట్రక్ షీట్లో వివరాలను పొందుపరచాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ఉండాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖడ్గవలస వద్ద నున్న సంతోషపురం రైస్ మిల్లును సందర్శించిన జేసీ మిల్లర్లకు పలు మార్గదర్శ కాలు, సూచనలు జారీచేశారు. మిల్లర్లు రైతులకు ఇబ్బందులు పెట్టి తక్కువ ధరకు విక్రయించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. అల్లువాడ గ్రామంలోని పీపీసీ, రైతు సేవ కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ రైతులు ఆర్ఎస్ కె లకు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. రైతు సేవా కేంద్రాల ఇన్చార్జీలు నేరుగా మిల్లర్ యజమానులు లేదా కస్టోడియం అధికారులతో మాట్లాడాలన్నారు. గోనె సంచులు రైతులకు అందు బాటులో ఉంచాలన్నారు. గోనె సంచులు కొరత ఉందని ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయి అధికారులే బాధ్యులన్నారు. ఈ పర్యటనలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



గరివిడి డిసెంబర్ 17, ప్రభాతవార్త

చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చీపురుపల్లి డిఎస్ పి సూరాడ రాఘవులు హెచ్చరించారు. జీవితఖైది కంటే బలమైన శిక్షలు పడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాలు మేరకు గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె.రాజ్యలక్షి ్మ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పిల్లల లైంగిక వేధింపులు ..అవసరమైన జోక్య నైపుణ్యంపై మండల స్థాయిలో అంగన్వాడీ బోధకులు,ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడారు. చిన్నారుల మానసిక వికాసం, మనో సమస్యలు, నివారణ చర్యలు పై పి హెచ్ సి వైద్యాధికారిణి రాజ్యలక్షి ్మ మాట్లాడారు. సమావేశంలో ఎంపిడివో ఎంవి బి సుబ్రహ్మణ్యం,చీపురుపల్లి సి ఐ శంకరరావు, ఎంఈఓ 2 డి.అప్పన్న, గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు, ఉపాది ఏ పి ఓ జి.కనకరాజు, పిహెచ్‌సి సిబ్బంది శివ, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

## జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు గరివిడి పశువైద్య విద్యార్థులు



గరివిడి డిసెంబర్ 17, ప్రభాతవార్త

గ్తరివిడి పశు వైద్య కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో వెటర్నరీ ఫిజియా లజీ విభాగంలో సౌత్ ఇండియా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో గరివిడి పశువైద్య కళాశాలకు చెందిన బి.జ్ఞాన సంధ్యారాణి, వి.సంజనా శర్మలు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. దక్షి ణ భారత స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానం లో నిలిచిన విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.జాతీయ క్విజ్ పోటీలకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికవడం పట్ల కళాశాల అసోసియేట్ డీన్ మక్కేన శ్రీను, ప్రొఫెసర్లు డాక్టర్ దీపిక, డాక్టర్ గంగునాయుడు,డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ టి.ప్రసాద రావు,డాక్టర్ రాజీవ్ లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. విజేత విద్యార్థుల కు జ్ఞాపికలు అందించి జాతీయ స్థాయిలో విజేతలు గా నిలవాలని కళాశాల ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది కాంక్షి ంచారు.

## యు. టి.ఎఫ్.నూతన కార్యవర్గం ఎన్నిక



మెరకముడిదాం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

యుటిఎఫ్ మహాసభలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల సింహాద్రి నాయుడు అధ్యక్షతన జరిగిన యుటిఎఫ్ మహాసభలో గత సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలు చర్చించడంతోపాటు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల యూటీఎఫ్ అధ్యక్షుడుగా మాడుగుల రమణ, ప్రధాన కార్యదర్శిగా మండల ప్రధాన కార్యదర్శిగా మండల వెంకట చినప్పలనాయుడు గౌరవ అధ్యక్షునిగా కె.సీతారాం, గౌరవ సలహాదారునిగా మండల సింహాద్రి నాయుడు, ఉపాధ్యక్షులుగా గౌరీ లక్ష్మి ్మ, సహాధ్యక్షునిగా కె. గౌరీ శంకర్, కోశాధికారిగా రామన్న దొర లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బదిలీపై వెళ్లిన అనంతరం బదిలీపై వీరిని యుటిఎఫ్ నాయకులను ఘనంగా సత్కరించారు యుటిఎఫ్ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఎలా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, జిల్లా కార్యదర్శి ఎం రఘునాథరాజు, మాజీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల రమేష్ మధ్యమండల రమేష్, మజ్జి. హరికృష్ణ, వివిధ

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## సిబ్బందితో సమావేశం



మక్కువ డిసెంబర్ 17 ప్రభాతవార్త:

మండలంలో గల 17 సచివాలయాల సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శుల కు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కుటుంబ వివరములు ఆన్లైన్‌లో నమోదు, కలెక్టర్ మన్యం వారి ఆదేశములు మేరకు స్వమిత, గ్రామ ముస్తాబు, పారిశుధ్యం, పరిశుభ్రమైన గ్రామాలపై సమావేశము మండల పరిషత్ కార్యాలయములో ఎంపీడీవో అర్జునరావు నిర్వహించారు. సిబ్బంది సర్వేలను సత్వరమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో దోహదం: డీఈఓ మాణిక్య నాయుడు



గజపతినగరం, డిసెంబర్ 17,ప్రభాతవార్త

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపొందిం చడంలో సైన్స్ ఎగ్జిబిషన్లు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. బుధ వారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు రూపొందించిన నమూనాలు, ప్రాజెక్టులు భవిష్యత్ ఆవిష్కరణలకు పునాది అవుతా యని అన్నారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి, విద్యార్థుల వివరణాత్మకమైన విశ్లేషణకు ముగ్ధుల య్యారు. విద్యార్థులను అభినం దించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి వందరోజుల యాక్షన్ ప్లాన్‌పై ఆరా తీశారు. విద్యార్థులను పలు సబ్జెక్టులపై ప్రశ్నించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, ఎంఈఓ2 బి.సాయిచక్రధర్, సైన్స్ ఉపాధ్యాయులు ఎ.శ్రీదేవి, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కారం చేయాలి



మక్కువ డిసెంబర్ 17 ప్రభాతవార్త

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యోగులుగా కొన సాగుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్, సిఐటియు ప్రభుత్వాన్ని కోరింది. మక్కువ మండల కేంద్రంలో జరిగిన సమా వేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.గంగు నాయుడు, సిఐటియు మక్కువ మండలం కార్యదర్శి జి కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో కూలీలను వలసలు పోకుండా ఆపగలిగిందని తెలిపారు. వయసు పైబడుతున్న లేదా అనారోగ్యాలకు గురవుతున్న వారికి వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని, ప్రమాదాల్లో చనిపోతున్న వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి నష్టపరిహారం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యోగుల సమస్యలు పై సిఐటియు అఖిలభారత 18వ మహాసభలో చర్చించడం జరుగుతుందని జనవరి 4న విశాఖపట్నం లో జరిగే బహిరంగ సభలో ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లాస్థాయికి విద్యార్థుల ॥ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంపిక



సాలూరు డిశంబర్ 17 ప్రభాతవార్త :

సాలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయి లో ప్రభుత్వ,జిల్లాపరిషత్, మున్సిపల్, సోషల్ వెల్ఫేర్, జ్యోతిభాయ్ పూలే, ట్రైబల్ వెల్ఫేర్ వైజ్ఞానిక ప్రదర్శనలో 19 ఉన్నత పాఠశాలల నుండి 48 ప్రదర్శనలు నిర్వహిం చారు. వీటిలో జిల్లా స్థాయికి అన్ని వర్గాల నుండి 11 ప్రద ర్శనలు ఎంపిక చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి వెంకట్రావ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ స్టాల్ ప్రారంభించారు. అలాగే ఉప విద్యాశాఖాధికారి బి.రాజ కుమార్ పరిశీలించారు.అంతేకాకుండా స్కూల్ అసిస్టెంట్స్ నాగరాజు, కుసుమ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సీనియర్ ఉపాధ్యాయులు కె.వి.వి.సత్యనారాయణ మాష్టారు పూర్తి పర్యవేక్షణలో నిర్వహణ జరిగింది. సాలూరు మండలం నుండి జిల్లా స్తాయికి11 ప్రదర్శనలు ఎంపిక చేసారని తెలిపారు.

## ఉపాధి హామీ పేరు మార్పుపై అగ్రజ్వాలా...



కొత్తవలస, డిశంబర్ 17 ప్రభాతవార్త :

కొత్తవలస మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదే శ్వ్యవ సాయకార్మికసంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్పు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టింది. ఆబిల్లు ప్రతుల ను దగ్ధం చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ పార్లమెంటులో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం యొక్క పేరును కేంద్రప్రభుత్వం మార్పులు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు తొలగించి, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రప్రభుత్వం రెండుపూటలా పనిపెట్టిడం ఎన్.ఎం.ఎం.ఎస్.యాప్.పెట్టడంపనిజరిగిన15రోజులకుపేమెంట్లు చట్టప్రకారం చెల్లించాలి లేకపోతే 16వ తేదీ నుంచి కార్మికులు చేసిన పని డబ్బులకు వడ్డీతోసహాఇవ్వాలి అని అడిగిన 15 రోజులకు పనికల్పించాలి. ఇవ్వనిచో నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఇవేవీ కూడా అమలు చేయకున్నా కార్మికులను ఉపాధి పనుల నుంచి దూరం చేయాలనే ఈ కుట్రలు పన్నుతుంది కేంద్రం ఉపాధిపనుల్లో కీలకంగాపనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై రకరకాల వత్తులు చేసి ఇబ్బంది పెడుతుంది. మొబైలు మేట్లకు ప్రభుత్వం ఇవ్వాలి.కార్మిక సంక్షేమబోర్డు నిధులను ప్రభుత్వాలు దారిమళ్లించరాదు. పేదలు ఆర్థికంగా మెరుబ పడతారు.అంతేతప్ప పేర్లు మార్చితే గ్రామీణపేదలయొక్క ఆకలిబాధలు చేరవు అనిఅన్నారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు. పి.రావణమ్మ. కె.నుకాలమ్మ. ఎస్.మంగమ్మ. పి.కోటమ్మ, జి.జయ.జి.లక్షి ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న పల్స్ జరుగు పోలియోని విజయవంతం చేయండి..



కొత్తవలస, డిశంబర్ 17 ప్రభాతవార్త :

కొత్తవలస, వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేటలో వైద్యాధికారిలు ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేసే బూత్ లెవెల్ వాక్సినేటర్స్‌కి శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఈ.ఓ. నరసింహారావు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 ఏళ్ళ లోపు గల పిల్లలుకి తప్పక పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. 21న బూత్ లెవెల్‌లో పోలియో చుక్కలు వేస్తారని, 22,23 తేదీలలో ఇంటింటి సర్వే చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఉద యం 7 గంటలు నుండి సాయంత్రం 5 గంటలు వరకు పోలియో చుక్కలు వేస్తారని, ఇంటింటి సర్వే చేస్తారని తెలిపారు. పి.హెచ్.సి. పరిధిలో పంచాయతీలలో గ్రామాలలో పిల్లలకి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పోలియో రహిత సమాజాన్ని తయారుచేయాలని తెలిపారు. హెల్త్ సూపర్ వైజర్స్, ఎమ్.ఎల్.హెచ్.పి.లు,ఏ.ఎన్.ఏమ్స్, అంగన్వాడీ వర్కర్స్, ఆశ వర్కర్స్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 21 పల్స్ పోలియో కార్యక్రమంను జయప్రదం చేయండి : డా. అనిల్

లక్కవరపుకోట డిసెంబర్ 17 ప్రభాతవార్త



లక్కవరపు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాల లోని అన్ని గ్రామాలలో గల ఆరోగ్య సిబ్బంది ఆధ్వ ర్యంలో ఆదివారం 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుం దని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఐదేళ్ల లోపు పిళ్ళందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిఎచ్‌సి వైద్యులు డాక్టర్ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు గురువారం ఎంపీడీవోఎస్ అప్పారావు ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అధికారులతో నిర్వహించిన టాస్కోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో పోలియో కేసులు నివారణకు తీసుకొన్న చెచర్యలులో భాగంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియోను అందరం సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు 21 ఆదివారం ప్రతి గ్రామంలో గల బూత్ లో ఈ పోలియో కార్యక్రమం నిర్వహిస్తారని 21 అనంతరం 22 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి 21న ఎవరైనా మిస్ అయినవారు ఉంటే వారికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ కూర్మారావు ఇన్చార్జి తహ సిల్దార్ టి రమేష్ ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్షి ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు

శ్రీకాకుళం వార్త



## ఎట్టకేలకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కంచిలి మండలం కత్తివరం పంచాయతీ కత్తివరం చాకలివీధిలో డ్రైనేజ్ లేక ప్రజలు, వివిధ వ్యాపారాలు చేసుకునేవారు చాలా ఇబ్బందులు పడ్డారు. కూటమి నాయకులు డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. మండలపార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, డా.బొడ్డ హరిబాబు, మద్దిలి భాస్కరరావు, పంచాయతీ సెక్రటరీ పవన్, ఇంజినీర్, గ్రామ పెద్దలు, పొందూరు ముఖలింగం, కూటమి నాయకులు హాజరయ్యారు.

## డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పట్టణంలో భారీ ర్యాలీ

### -మత్తు రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



మత్తు రహిత సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర గొప్ప సామాజిక ఉద్యమమని ఎమ్మెల్యే రవికుమార్ అభివర్ణించారు. పట్టణంలో నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్నే కాదు, కుటుంబం, సమాజం భవిష్యత్తునూ నాశనం చేస్తాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, సహకరించాలని ఎమ్మెల్యే రవికుమార్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మత్తు వ్యతిరేక ఉద్యమం విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వివేకానంద, జిల్లా తేదేపా అధ్యక్షుడు మొదలవలస రమేష్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కాళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, సంపదరావు మురళీధర్, సిమ్మా మాధవి, బోయిన సునీత, మూడు స్టేషన్ల ఎస్సైలు, పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ యాత్రను విజయవంతం చేశారు.

## ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉమ్మడి దాడులు



పాతపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

రానున్న క్రిస్మస్ మరియు సంక్రాంతి పండగల నేపథ్యంలో ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో జరుగుతున్న నాటుసారా తయారీ, అమ్మకాలపై శ్రీకాకుళం డిప్యూటీ కమీషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిహెచ్ తిరుపతి నాయుడు ఆదేశాల మేరకు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్లతో కలిసి సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు. ఆంధ్రాలోని పాతపట్నం, మెళియాపుట్టి, మరియు పలాస మండలాల యొక్క ఏఓబి సరిహద్దు నందు ఉన్న ఒడిశా రాష్ట్రానికి చెందిన కుయనరా, దుర్గం, భలేరి, సింగుపూర్ గ్రామ పరిసరాల్లో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో శ్రీకాకుళం డిప్యూటీ కమీషనరు డి.శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిహెచ్ తిరుపతి నాయుడు పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ పి.రామచంద్ర కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, పలాస, కోటబొమ్మాళి, పాతపట్నం, పొందూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సిబ్బంది, శ్రీకాకుళం ఈఎస్ టాస్క్ ఫోర్స్, పలాస ఏఈఎస్ టాస్క్ ఫోర్స్ మరియు ఒడిశా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గారబంద, పర్లాఖిమిడి పోలీస్ సిబ్బంది, ఎపిఆర్పోర్స్ మరియు అడిషనల్ తహశీల్దార్ కం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సంయుక్తంగా ఈ దాడులు జరిపారు. సుమారు 8,650 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 450 లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు ఒక ప్రకటన ద్వారా పాతపట్నం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కోట కృష్ణారావు మీడియాకి తెలిపారు. రానున్న పండుగల దృష్ట్యా ఈ దాడులు చేయడమైనదని, రానున్న రోజుల్లో మరిన్ని దాడులు జరుపుతామని పేర్కొన్నారు.

## సిఆర్టి ఉపాధ్యాయులు అక్రమ నియామకంపై పిఓకి ఫిర్యాదు

సీతంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త



సిఆర్టి ఉపాధ్యాయులు అక్రమ నియామకంపై ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక ఆదివాసీ సేన, శ్రీకాకుళం జిల్లా తరపున కలిసి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్వప్నిల్ జగన్నాథకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిడ్డిక ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడిఏ సీతంపేట పరిధిలో గిరిజనేతర సిఆర్టి ఉపాధ్యాయులను అక్రమంగా నియమించడం, కొనసాగించడం, రెగ్యులరైజ్ చేయడం జరుగుతుండగా, అర్హత గల స్థానిక షెడ్యూల్డ్ ట్రైబ్ అభ్యర్థులకు చట్టబద్ధ ప్రాధాన్యతను నిరాకరించి ఉపాధి అవకాశాలు కోల్పోయేలా చేస్తున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ జరిపి గిరిజన అభ్యర్థుల నియామకాలు చేపట్టాలని కోరారు. వరహాల క్రిష్ణ రావు, ఎస్.షణ్ముఖరావు, ఎస్.చొక్కారావు, ఎన్.నాగరాజు, బి.రాకేష్, ఎం.జగ్గారావు, జె.కాంతారావు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలకు పరామర్శ

కవిటి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

కవిటి మండలం, చండిపుట్టుగ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ యువ నాయకులు యెన్ని అశోక్ పెద్దనాన్న యెన్ని బాలకృష్ణ (77) ఇటీవల అనారోగ్య కారణంగా స్వర్గప్రాప్తి పొందారు. అలాగే కంచిలి మండలం, శ్రీరాంపురం గ్రామానికి చెందిన కోరికాన జానకమ్మ (60) ఇటీవల స్వర్గప్రాప్తి పొందారు. ఈ మేరకు కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాసి ధర్మారావు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఐటి విభాగ అధ్యక్షులు బెందాళం శోభన్ బాబు, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ బల్లెడ సుమన్ తదితర పెద్దలు వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి, వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి అన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అశోక్ కృషితో పెన్షనర్ల సంఘ భవనానికి స్థలం కేటాయిస్తానని చెప్పారు. అనంతరం కొండ శంకర్‌రెడ్డిని సబ్ ట్రెజరీ అధికారి రామారావు, హెచ్ఎం జయలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొనతాల మోహన్‌రెడ్డి, బాగ మోహనరావు, జయపతి, అప్పారావు, రాజ్యలక్ష్మి, అనసూయమ్మ, రఘునాథ్ గౌడో, బాలరాజు, ఆనందరావు, ఢిల్లీరావు, పండా, బాలామణి, శ్రీధర్ రథో, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



రిటైర్డ్ ఉద్యోగులకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. బుధవారం జాతీయ ఫించన్‌దారుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, డీజీఎం ఆనందరావు, రణస్థలం ట్రెజరీ అధికారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిన్నింటి సూర్యనారాయణ, మాదుగుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీట : ఎమ్మెల్యే కూన

ఆమదాలవలస, డిసెంబర్ 17 ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాల సూక్ష్మ వ్యాపారాభివృద్ధికి చిరుధాన్యాలపై ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రంలో స్వయం సహాయక సంఘం సభ్యుల కోసం నిర్వహించిన సూక్ష్మ వ్యాపారాభివృద్ధి, చిరుధాన్యాల వాడకం మరియు అవగాహన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు, చిరుధాన్యాలను ఆధారంగా చేసుకుని సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని అన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆదాయ వృద్ధికి చిరుధాన్యాలు కీలకంగా మారుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యాలను ప్రాక్టికల్‌గా చేసి వ్యాపారాలుగా అభివృద్ధి చేసుకోవాలని శిక్షణార్థులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## అవినీతి బాగోతం 'వెలుగు'లోకి...

### -సభ్యులకు తెలియకుండా పది లక్షల రూపాయలు రుణం మంజూరు - మూడు నెలల తర్వాత తెలియడంతో సభ్యులు ఆందోళన -సిఎఫ్ సాయి లక్ష్మిని నిలదీసిన సభ్యులు ..బ్యాంకు అధికారులు పాత్ర ఎంత..?



సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

బ్యాంకులకు డ్వాక్రా సభ్యులకు మధ్య అనుసంధానంగా ఉండి బాధ్యతగా వ్యవహరించవలసిన వెలుగు సిఎఫ్‌లు (కమ్యూనిటీ ఫెసిలిటేటర్) నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సభ్యులకు శాపంగా మారింది. వివరాల్లోకి వెళ్తే నౌపడ గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు తెలియకుండా నౌపడ వెలుగు సీఫ్ డి.సాయి లక్ష్మి పది లక్షల రూపాయలు సెప్టెంబర్ నెలలో నౌపడ స్టేట్ బ్యాంక్‌లో రుణం మంజూరు చేయించారు. మంజూరు చేసిన ఈ మొత్తాన్ని మదర్ థెరిస్సా పొదుపు ఎకౌంట్‌లో జమ చేశారు. రుణం మంజూరు చేసినట్లు సిఎఫ్ సాయి లక్ష్మి మూడు నెలలు కావస్తున్న సభ్యులకు చెప్పలేదు. దీంతో సభ్యులు తెలియకుండా పొదుపు అకౌంట్ నుండి ప్రతినెల పదివేల రూపాయలు చొప్పున మూడు నెలల పాటు రూ 23వేలు కట్ అయింది. బుధవారం పొదుపు, లోన్ బ్యాంకు బుక్‌లను సభ్యులు పరిశీలించగా అసలు విషయం వెలుగు చూసింది. దీంతో సీఎఫ్ సాయి లక్ష్మి సభ్యులు నిలదీశారు. మాకు తెలియకుండా మా సంతకాలు, ఫోటోలు లేకుండా, తీర్మానం చేయకుండా పది లక్షల రూపాయలు రుణం ఏ విధంగా మంజూరు చేయించావని ప్రశ్నించారు. రుణం మంజూరు చేయించిన తర్వాత కూడా మూడు నెలలు కావస్తున్న మాకు ఎందుకు చెప్పలేదని, రుణం డబ్బులు మా చేతికి రాకపోయినా ప్రతి నెల 7500 వేల పైబడి చొప్పున 23వేల రూపాయలు వడ్డీ కింద బ్యాంకు జమ చేసుకున్నారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని సీఎఫ్ సాయి లక్ష్మిని సభ్యులు గట్టిగా నిలదీశారు. నీ కమిషన్ కోసం మమ్మల్ని బలి పశువులు చేశావంటూ సభ్యులు మండిపడ్డారు. రుణం మంజూరు అయినది, లేనిది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సిఎఫ్ సాయి లక్ష్మి నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు సభ్యులను బెదిరింపులకు పాల్పడడం కొసమెరుపు. రుణం డబ్బులు మా చేతికి రాకపోయినా 23 వేల రూపాయలు వడ్డీ చెల్లించామని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీనిపై ఏపిఎం శ్రీనివాస పరిశీలించి సిఎఫ్‌పై చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇదిలా ఉంటే నిబంధనలు ప్రకారం రుణాలు మంజూరు చేయాల్సిన బ్యాంకు అధికారులు సభ్యులకు తెలియకుండా రుణాలు ఎలా మంజూరు చేసారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది.

## రైల్వే అండర్ పాసెజ్ పనులు ప్రారంభించండి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌ను, ఎం.తోటూరు, బహుదానది వద్ద మంజూరైన రెండు అండర్ పాసెజ్ పనులు వేగవంతంగా ప్రారంభించాలని రైల్వే కమిటీ సభ్యులు కోరారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ మరియు చైర్మన్ జై బెహరా అధ్యక్షతన స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం జరిగింది. డివిజనల్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్ హాజరయ్యారు. కమిటీ సభ్యులు వల్లంపాటి కృష్ణప్రసాద్, దేవరాపల్లి గోపాలరావు, తిరుమలరావు, శంకర్‌రెడ్డి, డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావులు పాల్గొన్నారు. అండర్ పాసెజీ పనులు వీలైనంత త్వరగా ప్రారంభించాలని కోరగా ఎం.తోటూరు వద్ద వారంలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టి మార్కింగ్ వేస్తామని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మరో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్ట్ సౌకర్యంతో పశ్చిమవైపు పొడిగించి రెండవ వైపు టిక్కెట్ కౌంటర్, వెయిటింగ్ హాల్ నిర్మించాలని, వెయిటింగ్ షెడ్లు నిర్మించాలని కోరారు. టాయ్‌లెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ర్యాంప్ సౌకర్యం కల్పించాలని అన్నారు. లైసెన్స్ పోర్టర్ల నియామకం చేపట్టాలని, పార్కింగ్ స్టాండ్‌లో షెల్టర్ ఏర్పాటు చేసి అధిక చార్జీలు లేకుండా చూడాలని కోరారు. బరంపురం నుంచి విజయవాడ వెళ్లేందుకు రైలు సౌక ర్యం ఏర్పాటు చేయాలని, విశాఖపట్నం, షాలిమార్, పూరి బెంగుళూర్ గరీబ్‌రాథ్, అమరావతి ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ చైన్నై వీక్లి ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజ నీరింగ్ అధికారులు సంజీవ్ మిస్త్రి, ప్రేమ్‌కుమార్, గోపాలకృష్ణ, తపన్‌కుమార్ సాహు, పాల్గొన్నారు.

## కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా పాలనను మెరుగుపరచడంపై అందించిన దిశానిర్దేశం మేరకు జిల్లాలో క్షేత్రస్థాయి మార్పులకు కలెక్టర్ శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యంగా డేటా ఆధారిత పాలన, ప్రభుత్వ సేవల్లో జవాబుదారీతనం, ప్రతి ఫైల్‌ను ఆన్‌లైన్ ద్వారా నిర్ణీత సమయంలో పరిష్కరించడం వంటి అంశాలపై సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, కేంద్ర ప్రాయోజిత పథకాల సమర్థవంతమైన అమలు, జిల్లా అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం వంటి అంశాలపై జిల్లా యంత్రాంగం మరింత ప్రత్యేక దృష్టి సారించనుంది. వరుసగా రెండో రోజు గురువారం కూడా జరిగే సదస్సుకు కలెక్టర్ హాజరవుతారు.

## శ్రీనీలమణి దుర్గా అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.5,16,644లు

పాతపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానం నందు గల ధర్మహుండీలను బుధవారం లెక్కించారు. 47 రోజులకు గాను రూ.5,16,644లు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు ఆలయ అర్చకులు, ధర్మకర్తల మండలి చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, కమిటీ సభ్యులు వి.ఉమాశంకర్ మిశ్రో, కె.రమాదేవి, యస్.బుల్లిబాబు, శ్రీ వేంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు, భక్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధర్మహుండీని తెరచి లెక్కించడమైనదని, 8 నెలలకు గాను రూ.70,053లు ఆదాయం లభించిందని ప్రకటనలో పేర్కొన్నారు. సదరు లెక్కింపులో సహాయ కమీషనర్ వారి ఆదేశాల ప్రకారం పర్యవేక్షణకు టెక్కలి గ్రూపు దేవాలయంల కార్యనిర్వహణాధికారి టిపి మనస్వి, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.వాసుదేవరావు పాల్గొన్నారు.

## సోంపేట నుంచి పెద్దశ్రీరాంపురంనకు ఆర్టీసీ బస్సు అదనపు సర్వీసు ప్రారంభం



కంచిలి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

కేంద్ర పౌర విమానయాన మంత్రి, ఎంపీ రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్ బాబు ద్వారా సోంపేటలో చదువుకుంటున్న చాలా మంది విద్యార్థులు మరియు ప్రయాణికులు సోంపేట నుండి పెద్ద శ్రీరామపురంకు సాయంత్రం వేళల్లో గ్రామానికి రావడానికి పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా, అదనపు బస్సు సర్వీసును నడపాలని ఎపీఎస్ఆర్‌టిసి పలాస డిపో మేనేజర్‌కు కోరడమైనది. నేడు ఎంపీ మరియు ఎమ్మెల్యే సహకారంతో అదనపు సర్వీస్ వేయడమైనది. అదనపు సర్వీస్ వేసినందుకు గ్రామం తరుపున పలాస డిపో మేనేజర్ శ్యామ్ సుందర్‌కు సన్మానం చేయడమైనది మరియు టైమింగ్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉండేందుకు సాయంత్రం 5 గంటలకు సర్వీస్ ఉండేటట్లు చేయమని కోరడమైనది. అలాగే కంచిలి మండలంలోని పలు గ్రామాలకు ఎంఎస్ పల్లి, కొల్లూరు మీదుగా బస్ నడపమని మరియు గిరిజన గ్రామాలైన కొనక, నువగడ కాలనీకు బస్ సదుపాయం కల్పించమని కోరడమైనది.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

రణస్థలం, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని బంటుపల్లి, కమ్మసిగడాం గ్రామాల్లో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. పంటల సాగు విధానం, అధిక దిగుబడులపై రైతులకు వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం, రాగోలు శాస్త్రవేత్త డాక్టర్ పి.ఉదయ్ బాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్ వెంకటరావు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై.సురేష్, రణస్థలం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి.శ్రీనివాస్, రణస్థలం మండలం వ్యవసాయశాఖ అధికారి డి.విజయ్ భాస్కర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ఘనంగా మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



పాతపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక ఆదర్శ పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారులు గోవిందరావు, తిరుమలరావు ఆధ్వర్యంలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రత్నకుమారి అధ్యక్షత వహించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 35 వరకు ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు స్థానిక మోడల్ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు కామేశ్వరరావు, బోటనీ అధ్యాపకులు వెంకటరావు జ్యూరీగా వ్యవహరించారు. ఈ ప్రదర్శనల్లో టీచర్ విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు నల్ల తారక రామారావు ప్రదర్శించిన స్మార్ట్ ఫైర్ ఎక్స్టింగ్విషర్ ప్రథమ స్థానంలో నిలవగా గ్రూప్ విభాగంలో ఏపి ఆదర్శ పాఠశాల విద్యార్థులు జె రాంచరణ్, పి.జ్యోతి స్వరూప్ ప్రదర్శించిన ఏటీఎం పైథాన్ కోడింగ్ మొదటి స్థానంలో, డా.బిఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు కె.సంజన, జి.కావ్యల రీసైక్లింగ్ ఆఫ్ ప్లాస్టిక్స్ ప్రాజెక్ట్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. వ్యక్తిగత విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాతపట్నం విద్యార్థిని ఏ తనుష్క ప్రదర్శించిన అడ్వాన్స్డ్ టెక్నిక్స్ విత్ సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ హై స్కూల్ చంగుడి విద్యార్థులు దీపక్ పండి ప్రదర్శించిన రిఫ్లెక్షన్ ఆఫ్ లైట్ అండ్ సౌండ్ రేస్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు మండల విద్యా శాఖ అధికారులు గోవిందరావు, తిరుమలరావు, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి అభినందించారు.



## వాజ్‌పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి:బీజేపీపార్టీ మండల అధ్యక్షులు కామయ్య

సంతబొమ్మాళి, డిసెంబర్ 17 ప్రభాతవార్త



మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఈ నెల 19న శ్రీకాకుళం సూర్యమహల్ కూడలి వద్ద విగ్రహావిష్కరణకు హాజరై విజవంతం చేయాలని సంతబొమ్మాళి మండలం బీజేపీ అధ్యక్షులు దేపల్లి కామయ్య పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంకు రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రముఖ నాయకులు అతిథులుగా వస్తున్నారని కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు సంతబొమ్మాళి మండలం పలు ముఖ్య ప్రాంతాల కూడలి వద్ద బోరుబద్ర, సంతబొమ్మాళి, కాకరాపల్లి పలు గ్రామాల్లో ఫ్లెక్సీలను అంటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయుకులు దేపల్లి నాగరాజు, దేపల్లి పాపారావు మరియు కూటమి కార్యకర్తలు ప్రజలు పాలుపంచుకున్నారు.

## మిల్లుల వద్ద 'ముఠా'మేస్త్రీల జులుం.. రైతు జేబుకు చిల్లు!

కొత్తూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటను అమ్ముకుందామనుకున్న రైతులకు మిల్లుల వద్ద చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, దళారీల ఆధిపత్యం వెరసి అన్నదాతల జేబులకు చిల్లు పడుతోంది. కొత్తూరు మండలంలో ముఠా మేస్త్రీల వాటా పేరుతో, అధిక ఖర్చుల సాకుతో రైతుల కష్టాన్ని నిలువునా దోచుకుంటున్నారని స్థానిక నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుడుబండి పోలయ్య, మరియు పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం చేరిన తర్వాత జరుగుతున్న లావాదేవీలు ఏమాత్రం పారదర్శకంగా లేవని వారు ఆరోపించారు. మిల్లుల వద్ద దళారీల పెత్తనాన్ని తక్షణమే అరికట్టాలని, సివిల్ సప్లయ్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు మిల్లుల వద్ద నిరంతరం పర్యవేక్షణ చేపట్టి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నేరుగా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు. రైతు పంట పండించడమే కాదు, దానిని గౌరవప్రదంగా, సమాన హక్కులతో అమ్ముకునే స్వేచ్ఛను కూడా కలిగి ఉండాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు, రైతు సంఘాలు కలిసికట్టుగా పోరాడి అన్నదాతకు న్యాయం చేయాలి' అని వారు పిలుపునిచ్చారు. ముఠా మేస్త్రీల పేరుతో సాగుతున్న అదనపు వసూళ్లను అరికట్టకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ, పౌర సరఫరా శాఖలు తక్షణమే స్పందించి, మిల్లుల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రైతు కష్టం వృథా కాకుండా చూడాలని వారు సామూహికంగా డిమాండ్ చేశారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



పరిశుభ్రతతోనే ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ మిషన్ ట్రాక్టర్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్లు, కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరరావు, కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని చూస్తున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఇటీవల నియోజకవర్గంలో నిర్వహించిన భారీ ర్యాలీలు, ప్రజల నుంచి వచ్చిన స్పందనను జగన్మోహన్ రెడ్డికి ఆమె వివరించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'సంకల్ప' 50 రోజులు

జలుమూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త



జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'సంకల్ప' 50 రోజులు ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థులకు ఈ యాక్షన్ ప్లాన్‌ను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జామి సారిక బుధవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 24 నుండి ఫిబ్రవరి 28 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 50 రోజులు యాక్షన్ ప్లాన్ వలన తెలివైన విద్యార్థులతో పాటు వెనుకబడిన విద్యార్థులకు కూడా ఎక్కువగా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ బిఫోర్ ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌లో ఉదయం 9 నుండి 12.40, సుమారు నాలుగు గంటలు, ఆఫ్టర్ ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్, అదేవిధంగా రోజంతా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు అన్నారు. గతసారి ప్రభుత్వం వారు పిల్లలకు ఉచితముగా మెటీరియల్ అందజేశారు. ఈ సంకల్ప 50 రోజులు గతంలో నిర్వహించడం వల్ల కళాశాలకు 91 ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జూనియర్ కళాశాల లెక్చరర్స్ అందరూ పట్టుదలతో శ్రమించి చదివిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. జిల్లా మొత్తం ఈ విధంగా చదివిస్తే ఈ కార్యక్రమం సక్సెస్ అవుతుందని పలువురు అంటున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాల్లో 'ముస్తాబు'


### -రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు -జిల్లాలో అమలు తీరును సీఎంకి వివరించిన కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

వీరఘట్టం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లాలో అమలవుతున్న 'ముస్తాబు' అద్భుతమైన కార్యక్రమమని, దాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు,పాఠశాలల్లో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ కార్యదర్శిని ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మన్యం జిల్లాలో చేపట్టిన విధానాన్ని, మార్గదర్శకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత లోపం కారణంగానే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నట్లు గమనించామని అన్నారు. ఆ కారణంగానే ఇటీవల చాలా మంది విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. ఆహారం భుజించే ముందు చేతులు పరిశుభ్రం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. అయితే వాటితో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతో పూర్తిస్థాయిలో ముస్తాబు అయ్యేలా ఆలోచన చేసినట్లు చెప్పారు. దీని ద్వారా ప్రతి తరగతి ముందు సబ్బు, బకెట్, నీరు, అద్దం, దువ్వెన, తువ్వాలు, నైల్ కట్టర్ వంటివి ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతీ తరగతికి ఇద్దరు లీడర్లు ఉంటారని, వీరు తరగతి విద్యార్థులు తల, చేతులు శుభ్రం చేసుకునేది, గోర్లు కత్తిరించుకునేది, ఉతికిన దుస్తులు వేసుకునేది, దువ్వుకునేది వంటివి పరిశీలించి లోపలకి పంపుతారని, లేనివారు శుభ్రమైన తదుపరి అనుమతిస్తారని అన్నారు. అలాగే భోజనంకు ముందు చేతులు, ప్లేట్ శుభ్రం చేసుకున్న తదుపరి లోపలికి అనుమతిస్తారని, ప్రతీ రోజూ ప్రతీ తరగతికి లీడర్లు మారుతారని, తద్వారా వారిలో కూడా వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన ఉంటుందని అన్నారు. ఈ విధమైన చర్యలతో విద్యార్థుల్లో ముస్తాబు పట్ల ఆకర్షితులై పరిశుభ్రంగా ఉంటున్నట్లు చెప్పారు. తాము తీసుకున్న నిర్ణయం వలన విద్యార్థుల్లో అనారోగ్య సమస్యలు లేవని, సీజనల్ జ్వర పీడితులు కూడా ఒక రోజులో రికవరీ అవుతున్నట్లు సీఎంకు వివరించారు. జిల్లాలో ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని తెలిపారు.

## కుటుంబ సమగ్ర సర్వేపై శిక్షణ

పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ హెచ్.ఎల్.వి రమణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న కుటుంబ సమగ్ర సర్వే 2025 పైన సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యక్తిగత మరియు కుటుంబం యొక్క సమాచారం, విద్యార్హతలు మరియు ఇతర కుటుంబ సభ్యుల వివరములు, మొదలగు అంశాలపై ఇంటింటికీ వెళ్లి సిబ్బంది సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఎంపిడిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వాన రవీంద్ర ప్రసాద్, మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి కృష్ణారావు, ఏఓ తిరుపతి పట్నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

18-12P8exfHMNWJQE.qxd:18-12P8exfHMNWJQE.qxd 1/1/02 6:38 AM Page 1





బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న యువజన కాంగ్రెస్

# రాజకీయ ప్రతీకార చర్యలకు దిగడం బిజెపి మానుకోవాలి

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు 17,ప్రభాతవార్త :** నిరాధారణ ఆరోపణలతో రాజకీయ ప్రతీకారచర్యలకు దిగడం బిజెపి మానుకోవాలనీతెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి హితవుచెప్పారు. సత్యమేవ జయతే అంటూ బిజెపి వ్యతిరేకనిరసన కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆధ్వర్యంలో లిబర్టీ ట్యాంక్ బండ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టారు. శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో ఢిల్లీ న్యాయ స్థానం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పక్షాన న్యాయ సమ్మతమైన తీర్పును ఇవ్వడం భారత న్యాయవ్యవస్థ స్వతంత్రతకు నిదర్శనం అంటూ కొనియాడారు. రాజకీయ ప్రతీకారంతో నిరాధార ఆరోపణలతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ నాయకత్వాన్ని దెబ్బతీయాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం,ధరల పెరుగుదల,సామాజిక అసమానతలపై సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేని మోడీ ప్రభుత్వం అక్రమ కేసులతో ఆయనను అణచివేయాలని చూసిందని ఆరోపించారు. కానీ న్యాయం ఎప్పుడూ సత్యం వైపే ఉంటుందని,ఈ నేషనల్ హెరాల్డ్ కేసు తీర్పే నిదర్శనం చెప్పారు. న్యాయం,నిజాయితీ ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ వెంట కాంగ్రెస్ పార్టీ వెంట యావత్ భారత దేశ ప్రజలంతా ఉంటారని స్పష్టం చేశారు. మోడీ నిరంకుశ పాలనకు త్వరలోనే దేశ ప్రజలంతా గోరి కడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పలు జిల్లాల, నియోజకవర్గాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్

## మరో ట్రాఫిక్ ఎస్సై, కోర్టు కానిస్టేబుల్, హోంగార్డు సైతం

**హైదరాబాద్(జూబ్లీహిల్స్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** అవినీతి ఆరోపణల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు ఎస్సై, కోర్టు కానిస్టేబుల్, హోంగార్డులను కార్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస సంఘటనలతోపాటు వార్త పత్రికల్లో ప్రచురితమైన కథనాల నేపథ్యంలో కమిషనర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా పట్టుబడిన వాహనదారులకు ఎలాంటి తనిఖీ రశీదు ఇవ్వకుండా తరువాత వారితో బేంసారాలు చేసి డబ్బులు, బిర్యానీలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సిం గ్‌రావు, ఎస్సైఅశోక్, కోర్టు కానిస్టేబుల్ సుధాకర్‌లపై ఆరోపణలు వెల్లువె త్తాయి. దీనికితోడు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు పైలెట్‌గా వ్యవహరిస్తున్న హోంగార్డు కేశవులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారులతో ఇన్ స్పెక్టర్ పేరుతో బేరసారాలు చేయడంతోపాటు చలాన్లు ఉన్న వాహన దారుల నుంచి డబ్బులుగుంజిన వ్యవహారం వీడియోవైరల్ అయ్యింది. దీంతో పోలీసు కమిషనర్ వీరి నలుగురిని కార్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. **ఉన్నతాధికారులకు మరిన్ని ఫిర్యాదులు:** గత కొద్ది కాలంగా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడున్న మరికొంత మంది అధికారులు, సిబ్బంది వ్యవహారశైలిపై సైతం ఇప్పటికే నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తుంది. నెలవారి మామూళ్ల వసూలు చేయడం, నోటీసులు ఇచ్చి వేధింపులకు గురిచేయడం, వేడుకలకు సెక్టార్‌ల వారీగా పై అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే అనుమతిం చడం తదితర ఆరోపణలకు సంబంధించి కమిషనర్‌కు కొందరు ఫిర్యాదు చేశారు. దీనికితోడు మరో అధికారి ఫిలింనగర్ ప్రాంతంలో కలెక్టర్‌ను పెట్టుకొని మరి వసూళ్లకు పాల్పడుతున్నాడనే ఆరోప ణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీనికితోడు ఇక్కడున్న కొందరు వ్యాపార సముదాయాలకు చెందిన వారు ఈ వ్యవహారాన్ని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి ఇటీవల తీసుకెళ్లినట్లు సమా చారం. దీంతో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేయాలనే ఆలో చనతో ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే నిఘా వర్గాల నుంచి ఇప్పటికే ఉన్నతాధికారులు నివేదికలు సేకరించినట్లు సమాచారం.అందుకు అనుగుణంగా మరింత మందిపై వేటు పడే అవకాశం ఉందని శాఖా పరంగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగానికి విరుద్ధం

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తాం

## స్పీకర్ తీర్పుపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్17:** ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంలో స్పీకర్ విఫల మయ్యాడని విమర్శించారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటును తిరస్కరిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ బుధవారం తీర్పు వెలువరించిన అనంతరం.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కేపీ వివేకానంద మాట్లాడారు. ఫిరాయింపులను అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బాహాటంగా సమర్థించుకున్నారని గుర్తుచేశారు. సీఎం సమర్థింపులకు అనుగుణంగాస్పీకర్ తీర్పునిచ్చారని మండిపడ్డారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేపీ వివేకానంద అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు బాహాటంగానే కాంగ్రెస్‌లో ఉన్నారని, ఫిరాయించిన ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం పనిచేశారని చెప్పారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఫిరాయించిన ఎమ్మెల్యేల ఫొటోలు ఉన్నాయని తెలిపారు. స్పీకర్ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనే తీర్పు ఇచ్చారని కేపీ వివేకానంద తెలిపారు. మిగతా ఐదుగురు ఎమ్మెల్యేలపై అడిగితే స్పీకర్ నుంచి సమాధానం లేదని అన్నారు. న్యూఇయర్ వేడుకలు ఎక్కడ జరుపుకుంటారో నిర్ణయించుకోండి అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించడంతో స్పీకర్ ఈ తీర్పును వెలువరించారని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణను పొడిగిస్తే చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు.

స్పీకర్ నోటీసులకు కడియం శ్రీహరి, దానం నాగేందర్ నుంచి ఎలాంటి జవాబు రాలేదని అన్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అసెంబ్లీ రూల్స్ బుక్ ప్రకారం జడ్జిమెంట్ కాపీ తమకు ఇవ్వాలని కేపీ వివేకానంద డిమాండ్ చేశారు. స్పీకర్ జడ్జిమెంట్ కాపీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారని తెలిపారు. కానీ జడ్జిమెంట్ తయారైందా లేదా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో ఉన్నామంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ 10 మంది ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని నిలదీశారు. మా పోరాటం ఫలితంగానే స్పీకర్ ఈ తీర్పు అయినా ఇచ్చారని అన్నారు. తెలంగాణ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టులో పరువు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# గాంధీ నెహ్రూ చరిత్ర లేకుండా మోడీ కుట్ర

## కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి




**హైదరాబాద్,డిసెంబరు 17,ప్రభాతవార్త:** దేశస్వాతంత్రం కోసం పోరాటం చేసిన గాంధీ,నెహ్రూల చరిత్ర ఆనవాళ్ళు లేకుండా సీతా రాముల పేరుతో మూడు సార్లు ప్రధాన మంత్రైన మోడీ కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ నెహ్రూరాహుల్ గాంధీ కుటుంబం చరిత్ర లేకుండా చేయండి అని మోడీకి అధికారం ఇచ్చారా? ప్రజల పరిపాలన చేయమని అధికారం ఇచ్చారా?దేశాభివృద్ధి కోసమని గద్దెపై కూర్చోబెట్టారాఢిల్లీ బిజెపి దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశం స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ 1930లో దేశ ప్రజల కోసం సత్యాగ్రహం చేశారు, నెహ్రూ 12 ఏండ్లు జైలు జీవితం అనుభవించారు చివరకు స్వతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే ఇందిరాగాంధీ ఆరేళ్ల ప్రజల కోసం జైలుకు వెళ్లారని ఆయన చరిత్రను వివరించారు. మోదీ,అమిత్ షా లు అప్పుడు పుట్టనే లేదనీ,కానీ వాళ్ళను టార్గెట్ చేస్తున్నారనీ,దేశ ప్రజలు గమనించాలనీ ఆయన కోరారు. ఉప్పు సత్యాగ్రహం లో సీతా రాముల పేరుతో ప్రజల్ని మహాత్మాగాంధీ ఏకంచేయగాఇప్పుడు బిజెపి నేతలు రాముడి పేరు చెప్పి వైషమ్యాలు పెంచి రాజకీయం చేస్తున్నారనీ ఆవేదన చెందారు. రోజు కోట్ల మందికి ఉపాధి పొందుతున్న పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంసోనియా గాంధీ తెచ్చిన పథకమని ఆయన తెలిపారు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించారు కానీ ముందు ముందు ఈ పథకం లేకుండా మోదీ చేసే అవకాశం ఉందని కూడా ప్రజలు గ్రహించాలనీ ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. మహాత్మా గాంధీ నెహ్రూ రాహుల్ గాంధీ కుటుంబ చరిత్ర చెప్పేందుకు సంగారెడ్డి నియోజక వర్గం లక్ష మంది ప్రజలతో సభ పెడుతున్నానని తెలిపారు. ప్రపంచం అంతా మహాత్మా గాంధీ అడుగు జాడల్లో నడుస్తుంటే బిజెపి పార్టీ మాత్రం మహాత్మా గాంధీ చరిత్ర అణగదొక్కాలని చూస్తుందని ఆరోపించారు.రాహుల్ గాంధీనీ దేశ ప్రజలు వచ్చే ఎన్నికల్లో300 ఎంపి సీట్లతో ప్రధాని నీ చేస్తారుఅప్పుడు అదానీ,అంబానీ ,సిబిఐ, ఇడిలు మీ ముఖం ఎక్కడపెట్టుకుంటారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చించే పరిస్థితే లేదని ఆయన ఆవేదన చెందారు. మోదీ పాలనలో ప్రజల అవసరాలు,రైతులు, మహిళాయువత ఉద్యోగాలపై చర్చ లేదు. స్వాతంత్రం కోసం ఆస్తి, ప్రాణాలు దారాదత్తం చేసిన నెహ్రూ ను టార్గెట్ చేసి పని చేస్తుంది బిజెపి రాజకీయాలు చేస్తోందని ప్రజలకు ఉపాధి కల్పించడంలేదని దేశంలో దారిద్ర్యం తాండవిస్తోందని ఆవేదన చెందారు. వందేమాతరం పై చర్చలో ప్రియాంక గాంధీ ధీటుగా సమాధానం చెప్పిందని గుర్తుచేశారు. నెహ్రూను తూలనాడటం ముగిసింది ఇప్పుడు మహాత్మా గాంధీవరకు వచ్చారని అన్నారు. మహాత్మాగాంధీ ఉన్నప్పుడు పుట్టని వాళ్ళు ఆయన మీద నెహ్రూ మీద మాట్లాడుతున్నారు. స్విస్‌బ్యాంకుల్లో డబ్బు తెచ్చి రూ. 15 లక్షలు పేదల అకౌంట్ లో వేస్తా అన్నారనీ వేశాడా అని ఆయన అడిగారు. 15లక్షల డిపాజిట్‌పై దీని మీద పార్లమెంట్‌లో చర్చ పెట్టాడా మోడీ అని జగ్గారెడ్డి నిలదీశారు. ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడారు కానీ బిజెపి దేశ ప్రజల్ని విభజించడం కోసం రాముడి పేరు వాడుతున్నారు. రాముడి పేరుతో మూడో సారి అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు.

# ఉపాధి పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అనుచితం

## గ్రామీణ్ విబి జీరామ్‌జీ బిల్లు 2025తో రాష్ట్రాలపై మరింత భారం

## మోడీ ప్రభుత్వంపై ఎంపీ మల్లు రవి ఘాటు విమర్శలు



**హైదరాబాద్, డిసెంబరు 17,ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం దారుణమని తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డా.మల్లు రవి వ్యాఖ్యానించారు. గ్రామీణ్ విబిజి రామ్‌జీ బిల్లు 2025తో రాష్ట్రాలపై మరింత భారం పెరుగుతుందని వివరించారు. ఎంపి మల్లు రవి న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధిహామి పేరు మార్చడంతో పాటు రాష్ట్రాలకు ఇచ్చే డబ్బులు కూడా తగ్గిస్తోంది. దీనివల్ల రాష్ట్రాలపై భారం పెరగబోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల విషయంలో రాష్ట్రాలకు లింకు పెట్టడం మంచిది కాదు. ఈ నిర్ణయం ద్వారా ఈ పథకాన్ని నీరుగార్చాలని ఎన్డీయే ప్రభుత్వం చూస్తోంది. అందుకే ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోంది. ఎంత వ్యతిరేకించినా,ఈ బిల్లును తీసుకొచ్చిదానిపైన చర్చ చేయడానికి 4 గంటల సమయం కేటాయించారు. ఎన్డీయే ప్రభుత్వానికి మెజార్టీ ఉంది కాబట్టి ఇలాంటి దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని మల్లు రవి వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీది ప్రధాన భూమిక. అందుకే ఆయన్ను యావత్తు దేశం గౌరవిస్తోంది. ఫాదర్ ఆఫ్ ది నేషన్ అని అంటున్నాం. అలాంటి మహాత్మా గాంధీ పేరుని మార్చడాన్ని ఒక్క కాంగ్రెస్ పార్టీనే కాకుండాఅన్ని పార్టీల్లో ఉన్న లీడర్స్, బిజెపి లో బ్యాలెన్స్‌గా ఉన్న నాయకులు కూడా వ్యతిరేకిస్తున్నారు. స్వతంత్ర పోరాటానికంటే ముందు ఒక్కసారి మాత్రమే గాంధీజీ ఎఐసిసిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. దాని తర్వాత స్వతంత్ర పోరాటం కోసం నెహ్రూ, పటేల్, ఇతర జాతీయ నాయకులందరినీ ఐక్యపరిచారు. భారతదేశంలో ఉన్నటువంటి పేద ప్రజలందరినీ స్వతంత్ర పోరాటంలోకి వచ్చే విధంగా చేసినటువంటి గొప్ప జాతీయ నాయకుడు మహాత్మా గాంధీ. గాంధీ నడిపిన స్వతంత్ర పోరాటంలో ఇప్పుడున్న బిజెపి, అంతకు ముందున్న జనసంఘ్, హిందూ మహాసభ గానీ ఎప్పుడూ స్వతంత్ర పోరాటంలో పాల్గొనలేదని మల్లు రవి స్పష్టం చేశారు.దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత 1948లో నాథూరాం గాడ్సే మహాత్మా గాంధీని చంపటాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

ఈ దుర్మార్గమైన చర్య తర్వాత దేశంలో ఆర్ఎస్ఎస్‌ను కొంతకాలం బ్యాన్ చేశారు. ఇవాళ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వాన్ని నడిపిస్తుందన్న సంగతి మనందరికీ తెలుసు. బిజెపి అధికారం చేపట్టిన 12 సంవత్సరాల తర్వాత గాంధీజీ పేరును మారుస్తున్నారు. దీని వెనక ఆర్ఎస్ఎస్ ఉంది. ఈ దుర్మార్గమైన చర్యని సమర్థిస్తే దేశ ప్రజలు ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. అధికారంలో మీరు ఉండొచ్చు కానీ మహాత్మా గాంధీ లాంటి జాతిపిత పేరును తీసేయటం చరిత్రాత్మక తప్పిదంగా నేను భావిస్తున్నాను. దేశానికి స్వతంత్ర వచ్చాక చాలా పార్టీలు పాలించాయి. కానీ ఎవ్వరూ ఇలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుంది. అందుకే మహాత్మా గాంధీ పేరుని తీసేయకుండా.. పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త బిల్లు వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వమే నూటికి నూరు శాతం ఈ పథకం కోసం నిధులు కేటాయించేది.

కానీఇప్పుడు 60 శాతానికి తగ్గించి, రాష్ట్రాలను 40 శాతం భరించాలని అంటున్నారు. దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. అలాగే గతంలో గ్రామపంచాయతీలో పనులను నిర్ణయించి దాన్ని వివిధ దశల్లో కేంద్రానికి పంపేవారు. వర్క్ డిమాండ్ ఆధారంగా నిధులు కేటా యించేవారు. కానీ ఇప్పుడు కేంద్రం పరిమిత నిధులు కేటాయిస్తామని అంటోంది. దీనివల్ల నిరుపేదలు నష్టపోతారు. పని కల్పించకపోతే.. పేదల హక్కులను ఎలా కాపాడతారని మల్లు రవి ప్రశ్నించారు. అందుకే ఈ బిల్లుని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎంపీ మల్లు రవి చెప్పారు.

పార్లమెంట్ సభ్యుడిగా తాను కూడా తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. దీనిపైనా పార్లమెంట్‌లో మాట్లాడి తమ వైఖరి చెబుతానని వెల్లడించారు. అలాగే తెలంగాణలో జరుగు తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపి స్తున్నారని చెప్పారు. కొన్ని చోట్ల ఇతర పార్టీలు బల పర్చిన అభ్యర్థులు విజయం సాధిస్తున్నారని ప్రజా స్వామ్యంలో ప్రతిపక్షం ఉండాలనేది తన అభిప్రాయమన్నారు.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ తొలగించాలి

## రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్ర మంత్రికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి



కేంద్ర మంత్రి రంజన్ సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలవుతున్న రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ అడ్డంకిని తొలగిస్తూ, బీసీలకు జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)ను వారి కార్యాలయం లో కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సం దర్భంగా ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చ జరి గింది. స్థానిక సంస్థల పాలనలో బీసీలకు న్యాయ బద్ధమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే 50 శాతం సీలింగ్‌ను తొలగించడం అనివార్యమని మంత్రికి వివరణ ఇచ్చారు. సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ పరిమితులు అడ్డంకిగా మారుతున్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఇందుకోసం రాజ్యాం గంలోని ఆర్టికల్ 243D, 243Tలను సవరించాలని మంత్రిని కోరారు. బీసీల జనాభా, సామాజిక పరిస్థితులు, రాజకీయ వ్యవస్థలో ఉన్న అసమానతలను పరిగణనలోకి తీసుకుని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ఆధారిత పూర్తి స్థాయి రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించిన చట్టాలను న్యాయస్థానాలు రద్దు చేసిన ఉదాహరణలను కూడా మంత్రికి వివరించారు.రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, జనాభా మేరకు ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అని స్పష్టం చేశారు. రాజకీయ వ్యవస్థలో రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ సముచితమైన విధానం కాదని పేర్కొంటూ, ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.ఈప్రతినిధి బృందంలో అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, కొండ దేవయ్య, రాకేష్ దత్తా, ఏకరినివాస్, బచ్చు అవినాష్, జెర్రీ ఎ౦౦తుల పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రి హామీ:** రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ అంశంపై ప్రధాని గారితో చర్చించి, రాజ్యాంగ సవరణకు సంబంధించిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వ స్థా యిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుం టామని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి తెలి పారు. ఆర్.కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతి నిధి బృందానికి ఈ మేరకు మంత్రి భరోసా ఇచ్చారని వారు తెలిపారు.

# గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నేడు నిరసన

## జిల్లా కేంద్రాలలో కూడా బిజెపి కార్యాలయాల ముందు..

## నేటి ఉపాధిహామీ పేరుమార్పు నిరసన ఆదివారానికి వాయిదా: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 17,ప్రభాతవార్త:** జాతీయ ఉపాధిహామీ పథకం పేరులో మహాత్మాగాంధీని తొలగించడం ఉపాధి నిధులకు కోతపెట్టి రాష్ట్రాలపై భారం మోపడం వంటి చర్యలను నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో చేయతలపెట్టిన నిరసన దీక్షను ఆదివారం నాటికి వాయిదా వేయడం జరిగిందనీ, గురువారం బిజెపి రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బిజెపి కార్యాలయాల ముందు నిరసన చేపట్టాలని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిపిసిసి ఆధ్వర్యంలో గాంధీ భవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు గురువారం ఉదయం 10 నుంచి నిరసన జరగనుందని తెలిపారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి రాజకీయ కక్షతో ఎఐసిసి అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఇడి కేసులు పెట్టి వేధించిన తీరుకు ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టువంటిదని ఆయన పేర్కొన్నారు. కేసులను తప్పుపట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు నిరసన ర్యాలీ చేపట్టనున్న టిపిసిసి ఈ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తెలిపారు. గురువారం నాడు అన్ని జిల్లా కేంద్రాలలో బిజెపి కార్యాలయాల వద్ద టిపిసిసి మార్గదర్శకంలో డిసిసి నేతృత్వంలో ధర్నాలు చేపట్టాలని కోరారునేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా ఎఐసిసి అగ్ర నేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీలను వేధించిన విషయం దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని మహేష్ పేర్కొన్నారు.బుధవారం కోర్ట్ సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఇడికేసులను తప్పు పట్టిన నేప థ్యంలో బిజెపి రాజకీయ ప్రత్యర్థులపై చేసిన అరాచకాలపై ప్రజలను చైతన్యం చేయాల్సి ఉందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. డిసిసిలు కూడా ఉదయం 10గంటలకు ఆయా జిల్లాలో బిజెపి కార్యాలయాల ముందు ధర్నాలు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టాలనీ ఆదేశించారు.

# విద్యార్థినుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలి

## కోఠి మహిళా వర్శిటీ,ఉస్మానియా విద్యార్థుల క్యాంపస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నేరెళ్ల శారద



కోఠి మహిళా యూనివర్శిటీని సందర్శించి విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద

**హైదరాబాద్ (బేగంపేట),డిసెంబరు 17,ప్రభాతవార్త** మహిళా విద్యార్థుల బధ్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలంగాణా రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. బుధవారం కోఠి మహిళా యూనివర్శిటీ డిగ్రీ విద్యార్థుల మెస్‌తో పాటు పీజీ విద్యార్థుల ఉస్మానియా క్యాంపస్‌ను నేరెళ్ల శారద ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెల్సుకున్నారు.ఇటీవల మీడియాలో వచ్చిన మెస్ ఇంచార్జి కి సంబంధించిన వార్తలపై ఛైర్ పర్సన్ విచారణ జరిపారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వారికి బధ్రత విషయంలో ఉన్న ఇబ్బందులను తెల్సుకున్నారు. అనంతరం మెస్‌ను పరిశీలించి భోజన నాణ్యతతో పాటు పరిసరాల పరిశుభ్రతను, సదుపాయాలను తనిఖీ చేసారు.కళాశాల ప్రిన్సిపాల్ ,హాస్టల్ సంబంధిత అధికారులతో సమావేశమై విద్యార్థినుల బధ్రత,సౌకర్యాలు, పర్యవేక్షణ వ్యవస్థలపై తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు.వారి బధ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వారుభయపడకుండా స్వేచ్ఛగా సురక్షిత వాతావరణంలో చదువుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా నేరుగా మహిళాకమీషన్ కార్యాలయానికి రావాలంటూ కమీషన్ ఛైర్‌పర్సన్ విద్యార్థులకు సూచించారు.మహిళాకమిషన్ ఎల్ల ప్పుడు మహిళలకు అందుబాటులో ఉంటుందని హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని చెప్పారు.

# స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు తగదు

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్,డిసెంబరు 17,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నిర్ణయానికి అంతా కట్టుబడి ఉండాల్సిందేననీ సభాపతి ఇరుపక్షాల వాదనలు విని మెరిట్ ఆధారంగా తీర్పు ఇచ్చారనీ స్పీకర్ పైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలువ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీ కూడా ఫిరాయింపులపైన మాట్లాడటం ఆశ్చర్యమన్నారు. టిడిపి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌ను క్యాబినెట్ లోకి తీసుకోవడం మరిచిపోయారా అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకున్న విషయం మరిచిపోయారా? అనిఆయన అడిగారు. 10ఏళ్లలో 39మంది ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను బిఆర్ఎస్‌లో చేర్చుకోవడం మరిచిపోయారా అని ఆయన చరిత్రను వివరించారు. గత పదేళ్లలో ఫిరాయింపులపైన ప్రతిపక్షాలు ఫిర్యాదుచేసినా స్పీకర్లు పట్టించుకోలేదని తెలిపారు. ఫిరాయింపులపైన మాట్లాడుతున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ కూడా టిడిపి నుంచి టీఆర్ఎస్‌లోకి ఫిరాయించాడని వివరించారు. కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ కు పాల్పడి సస్పెండ్ అయ్యాడు. ఆయన కొడుకు సంజయ్ ఇప్పుడు ఫిరాయింపులపైన మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాతే బిఆర్ఎస్ పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. స్పీకర్ తీర్పు పైన బిఆర్ఎస్ హైకోర్టుకు వెళ్లొచ్చు,ఇంకా పై కోర్టులకు వెళ్లొచ్చుతమకు అనుకూలంగా తీర్పు వస్తే ఒక విధంగా , రాకపోతే మరో విధంగా బిఆర్ఎస్ మాట్లాడుతోందని దుయ్యబట్టారు. స్పీకర్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు దశల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారని ఆయన చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కడుపు మంటతో బిఆర్ఎస్ నాయకులు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నార ఆగ్రహం వ్యక్తంచేశారు. కెసిఆర్‌లా మా సీఎం అప్రజాస్వామికంగా పాలన చేయడం లేదని ఆయన చెప్పారు పదేళ్లలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు స్పీకర్ తీర్పుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు, మెస్సీ లాంటి దిగ్గజ్జ ఫుట్ బాల్ ఆటగాడు హైదరాబాద్‌కు వచ్చినా ఓర్వలేకపోతున్నారు బిఆర్ఎస్ నేతలు అని ఆయన ఆవేదన చెందారు.

# సెంట్రల్ జోన్ వైస్ ఛాన్స్‌లర్ల సమావేశానికి హాజరు కావాలని గవర్నర్‌కు వినతి

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 17 ప్రభాతవార్త** : ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 19 నుంచి 20 వరకు జరగనున్న భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్ సెంట్రల్ జోన్ వైస్ ఛాన్స్ లర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. ఈ మేరకు నగరంలోని రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ సౌజన్యంతో జరిగే ఈ సమావేశం జ్ఞానం, ఆవిష్కరణల ద్వారా స్వయం సమృద్ధ భారత్ ఆవిష్కరణ అనే అంశంపై చర్చించనుంది. కృత్రిమ మేధ, క్వాంటమ్ సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఉన్నత విద్యా సంస్థలను తీర్చిదిద్దటం, సమకాలీన పద్ధతులు, ఆవిష్కరణలు, ఉన్నత విద్యాసంస్థల్లో సాంకేతికత పరివర్తన పై రెండురోజుల పాటు ఆయా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్లు, నిపుణులు చర్చిస్తారని ఓయూ వీసీ.. ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు.

ఈ సమావేశాలకు ఉపకులపతులతో పాటు డైరెక్టర్లు, ఏఐయూ సెంట్రల్ జోన్ లోని అకడమిక్ నాయకత్వం పాల్గొననుంది. ఈ సమావేశాల్లో జరిగే చర్చల సారాంశం ఆధారంగా 100వ ఏఐయూ వార్షిక జనరల్ బాడీ సమావేశం, జాతీయ ఉపకుల పతుల సమావేశానికి నివేదిక సమర్పిస్తారు. ఫలితంగా ఉన్నత విద్యలో జాతీయ స్థాయి విధాన నిర్ణయాల చర్చకు ఉపయోగపడుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావటం ద్వారా ఆయా విశ్వవిద్యాలయాల విద్యా నాయకత్వానికి దిశా నిర్దేశం చేయాలని ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు.



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న ఓ.యూ వి.సి ప్రొ.కుమార్ మొలుగరం

vsp - 12_vsp - 12.qxd 12/18/2025 12:20 AM Page 1






# మీ డబ్బు మీ హక్కులో భాగంగా పాత ఖాతాల్లో నగదు తీసుకోండి

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్ 17, ప్రభాతవార్త**

మీ డబ్బు మీ హక్కు లో భాగంగా మీ ఖాతాల్లో నిల్వ ఉన్న నాగదును తగిన ఆధారాలతో పాత ఖాతాల్లోని నగదుని ఖాతాదారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్బీఐ చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం ద్వారా పదేళ్లగా లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల నుండి ప్రజలు తమ డబ్బుని తిరిగి తీసుకునేలా విస్తృత అవహాగాహన కల్పించాలన్నారు.ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టరేట్ లో పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో



వివిధ బ్యాంకు ఖాతాలలో మొత్తం 1,71,191 లావాదేవీలు నిలిచిపోయిందని, ఆ య ఖాతాలలో ఉన్న రూ. 31.12 కోట్లు అన్ క్లెయిమ్ డిపాజిట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులు సంబంధిత బ్యాంకు బ్రాంచీల నుండి ఆర్బీఐ కి బేదీలు అయినట్లు పేర్కొన్నారు. ఈ డబ్బును తిరిగి పొందేందుకు అన్ క్లెయిమ్ డిపాజిట్స్ ఉన్నవాళ్ళు ఆధార్ ,పాన్ కార్డ్ . పాస్ ఫోటో తో సంబంధించిన బ్యాంకులలో సంప్రదించాలన్నారు.ఖాతా దారుడు మరణించినట అందుకుసంబందించిన వారసులు డెత్ సర్టిఫికేట్ , కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో పాటు బ్యాంకు కోరిన ఇతర ఆధారాలను సమర్పించి అన్ క్లెయిమ్ నగదును పొందవచ్చన్నారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు ఇతర బ్యాంకు మేనేజర్స్ పాల్గొన్నారు.

## వైసిపి నాయకులపై అసత్య ఆరోపణలు తగదు

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని సిగనపల్లి గ్రామంలో రంగురాళ్ల తవ్వకాల వ్యవహారంలో ఏ ఒక్క వైఎస్సార్ సీపీ నాయకుడి ప్రమేయం లేదని,అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని,ఈ వ్యవహారంలో అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జీకే వీధి మండల వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎవరో గిరిజనేతర వ్యక్తి, మద్యం వ్యాపారి ఈ వ్యవహారంలో ప్రమేయం ఉంటే ఎమ్మెల్యే అనుచరుడని మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు.ఎమ్మెల్యేతో ఫోటోలు తీసుకున్నా, మాట్లాడిన ప్రతి ఒక్కరిని ఆయన అనుచరులు అనడం కరెక్ట్ కాదన్నారు. వైఎస్సార్ సీపీ లో అవినీతిపరులు, అక్రమార్కులకు ఏ మాత్రం కూడా చోటు లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు సారధ్యంలో వైఎస్సార్ సీపీ ఎంతో బలంగా, ప్రతిష్టంగా ఉందని ,ఈనెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీ చూసి ప్రత్యర్థుల్లో వణుకు పుట్టిందన్నారు. సమావేశంలో జీకే వీధి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ,నాయకులు భాను, గౌతమ్ పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలి

**రంపచోడవరం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం మారేడుమిల్లి మండలంలోని మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, దేవరపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలురు వసతి గృహాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు వెంటనే స్పందించి రక్త నమూనాలు అవసరమైనచో రక్త పరీక్షలు చేసి ఆయా వ్యాధులకు మందులు అందజేయాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవుచున్నది లేనిది విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి క్లాస్ రూముల్లో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అధికారి వారి వెంట ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి పి. దేవదానం, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. శంబుడు, ప్రధానోపాధ్యాయులు డి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

**అరకు రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్బంగా వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు బూడిద చిట్టిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలనుండి, జూనియర్ కళాశాల వరకు , పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 24 న జరుగబోయే, డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా సమర్థవంతమైన, వేగవంతమైన పరిస్కారం అనే అంశాలు పై వ్యాసరచన పోటీలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనే, డిజిటల్, డెబిట్ పై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో ఈ నేల 18 నుండి 20 వరకు వినియోగదారుల క్లబ్బులు ఉన్న ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాసరచన పరీక్ష వ్రాయించాలని, దీనిలో ప్రధమ ద్వితీయ స్థానంలో నిలిచిన విజేతలను జిల్లా స్థాయికి 21, 22 న జరుగే పోటీలో పాల్గొంటారని, జిల్లా లో గెలుపొందిన వారికీ రాష్ట్ర స్థాయి పోటీలకు పంపింస్తారని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ బూడిదే చిట్టిబాబు ఈ సందర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మోహన్ రావు, డి సి ఎస్ యుఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సన్యాసి నాయుడు, ఉపాధ్యక్షులు జి. గిరి, హుకుంపేట మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు భైరగి మూర్తి, అరకు మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు టీ. సరస్వతి, జి. కుమారి, శైలజ, లావణ్య కార్యవర్గ సభ్యులు, పి ఈ టి ఉపాధ్యాయులు పవన్ చంద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీల నమోదులో జాప్యం చేయవద్దు.. పోగ్రామ్ ఆఫీసర్ డా. శ్వేత

**రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త**



గర్భిణీల నమోదులో జాప్యం చేయవద్దని ఆర్. సి. హెచ్. పోగ్రామ్ ఆఫీసర్ డా. శ్వేత అన్నారు. రంపచోడవరం పి. ఓ స్మరణ్ రాజ్ ఆదేశాలతో అడిషినల్ డి. యం. అండ్ హెచ్. ఓ డా. సరిత సూచనల ప్రకారం బుధవారం జడ్డంగి పి. హెచ్. సి లో డా. పావని అధ్యక్షతన వైద్య సిబ్బందికి సమావేశం జరిగింది. ఈసందర్బంగా డా. శ్వేత మాట్లాడుతూ పి. హెచ్ సి పరిధిలో గల గ్రామాల్లో నివసించే వారు జీవనోపాదికి వలసలు వెళ్లినప్పటికీ ఇంటింటా సర్వేలో వారి ఇంటిలో గర్భిణీలు ఉన్నట్లు గుర్తిస్తే రిజిస్ట్రేషన్ చేసి కార్డు జారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్. సి. హెచ్ పోగ్రామ్ ఆఫీసర్ డా. శ్వేత, టీమ్ సభ్యులు ప్రసాదరావు, సి హెచ్. నీరజ, వై. వి. సత్యనారాయణ, డా. పావని, డా. నాగార్జున, యం. పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల వెంకటరమణ, యం. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. యం లు పాల్గొన్నారు.

## దూసరపాములో మినుము విత్తనాలు పంపిణీ

**రాజవొమ్మంగి, డిసెంబరు 17, ప్రభాతవార్త**



దూసరపాము గ్రామంలో బుధవారం 90 శాతం రాయితీపై మినుము విత్తనాలు పంపిణీ జరిగింది. 200 మంది రైతులకు 15 క్వింటాళ్ల విత్తనాలను సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్తిబాబు పంపిణీ చేశారు. రెండో పంటగా మినుములు సాగు చేస్తామని, పశువులను విడిచి పెట్టమని రైతులంతా తీర్మానం చేసుకోవడం జరిగింది. మినుములు సాగులో చేపట్టాల్సిన జాగ్రత్తలను ఏ. ఓ చక్రధర్ రైతులకు వివరించారు. మినుములు సాగు వలన భూమిలో నత్రజని పెరిగి భూసారం పెరుగుతుందని అన్నారు. రెండో పంటగా మినుములు సాగు వలన గ్రామంలో ఉపాధి అవకాశాలు పెరిగి వలసలు నియంత్రణ జరుగుతుందని వి. ఏ. ఏ శివ అన్నారు. రైతులు సాగుపై శ్రద్ధ చూపడానికి కృషి చేసిన సర్పంచ్ శివ, యం.పి. టి. సి సత్యనారాయణ, వి. ఏ. ఏ శివలను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, ఏ. ఓ చక్రధర్, వి. ఏ. ఏ శివ, భరద్వాజ్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ముంచంగిపుట్టు డిసెంబర్ 17, ప్రభాతవార్త**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న హిందూ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న ఆదివారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది హిందూ సమ్మేళనం కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో బుధవారం స్థానిక దుర్గామాత ఆలయం వద్ద ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో పాటు వివిధ క్షేత్రాల కార్యకర్తలు కలిసి సమావేశమయ్యారు. హిందూ సమ్మేళన కార్యక్రమం విజయవంతం కోసం వ్యవస్థ, వేదిక, స్థలం ఇతర ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం ఈ కార్యక్రమం విజయవంతనికై నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా కిల్లో బలరాంను నియమించారు. కార్యక్రమంలో మండల ఖండ కార్యవాహ జి.మదన్ మోహన్, పి.సహదేవ్, కె.బుద్దు, జె. జగన్నాథం, కె.రఘునాథ్, బీజేపీ నాయకులు లక్ష్మణ్, నాగభూషణ్, నాగార్జునతో పాటు వివిధ క్షేత్రాల కార్యకర్తలు హాజరయ్యారు.

## దళారీ నిర్మూలన కోసమే హట్ బజార్లు

### - కొవ్వురాయిలో హట్ బజార్ ప్రారంభోత్సవంలో సియ్యారి దొన్నుదొర


**హుకుంపేట, డిసెంబర్ 17,ప్రభాతవార్త**



గిరిజన రైతులు ఎవరి చేతుల్లోనైతే మోసపోతున్నారో ఆ దళారీ వ్యవస్థ నిర్వీర్యం చేయాలని లక్ష్యంతోనే ప్రభుత్వం హట్ బజార్లను తీసుకువచ్చిందని తెలుగుదేశం పార్టీ అరకు వ్యాలీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, ఏపీఎస్ ఆర్టీసి విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. హుకుంపేట మండలం సంతరి పంచాయతీ కొవ్వురాయి గ్రామంలో హట్ బజార్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హట్ బజార్ల ద్వారా ఆదివాసులకు ఎన్నడూ లేని విధంగా లబ్ధి చేకూరబోతుందని చెప్పారు. ఇప్పటివరకు గిరిజనులు తమ వ్యవసాయ ఉత్పత్తులను దళాలను చేతుల్లో పెట్టి నష్టపోయే వారిని ఇక నుంచి ఆ పరిస్థితి ఉండబోదన్నారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజుబాబు, ఎఎంసి చైర్మన్ బోరిబోరి లక్ష్మీ, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు, అందిభ సర్పంచ్ సత్యనారాయణ, తెలుగు రైతు మండల అధ్యక్షులు మాతె అప్పలకొండ, తెలుగు యువత మండల అధ్యక్షులు సిదరి లక్ష్మణ్ రావు, ఐటిడిపిఅరకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు, మత్స్యరాజు, పాడి సుమన్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు పలసి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## బూదరాళ్ల పంచాయతీ పునర్విభజన సమంజసమే..!


**కొయ్యూరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మారుమూల బూదరాళ్ల పంచాయితీ సచివాలయంలో గ్రామ పంచాయితీల పునర్విభజనలో భాగంగా బుధవారం స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. స్థానికులు మాట్లాడుతూ పునర్విభజన ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సౌలభ్యం, సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. పంచాయితీ కేంద్రానికి గ్రామాల నుండి రావడానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పంచాయితీ పునర్విభజన చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. బూదరాళ్లతో పాటు నూతనంగా బాలరేవుల,గరిమండ, గ్రామాలను పంచాయితీ కేంద్రాలుగా ఏర్పాటుకు వార్డు సభ్యులు, పెసా కమిటీ సభ్యులు, గ్రామాల ప్రజల ఆమోదంతో ఏకిగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ కె లీలా కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులు, పెసా కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాకు కారం తమ్మన్న దొర పేరుపెట్టాలి

**పాడేరు,డిసెంబర్17, ప్రభాతవార్త**



పోలవరం జిల్లాకు పోలవరం ప్రాంతాన్ని కలిపి కారం తమ్మన్న దొర పేరుపెట్టాలని, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం వెంటనే చేయాలని ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర రదసారధి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో కొనసాగుతున్న "ఆదివాసి సత్యాగ్రహ యాత్ర"లో భాగంగా బుట్టయిగూడెం మండలం బరింకాలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి బృందం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ని కలిసి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానిక ఆదివాసులకు రిజర్వేషన్లు కల్పిస్తానని, పోలవరం ముంపు మండలాలతో ప్రత్యేక ఆదివాసి జిల్లా ఏర్పాటుచేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదివాసులకు మాటిచ్చారని, రాజ్యాగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం ఏర్పడిన ఐదో షెడ్యూల్డ్ నిబంధనలు అనుసరించి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేయాలని, రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని షెడ్యూల్ భూభాగాన్ని కలిపి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథసారథి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి అల్లూరి జిల్లా చైర్మన్ రామారావు దొర, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి స్టేట్ ఇంటలెక్చువల్ శ్రీ కొవ్వాసి శ్రీనివాసరావు గారు, ఏలూరు జిల్లా కమిటీ నాయకులు తెల్లం లక్ష్మణరావు, తెల్లం ప్రసాద్, తెల్లం రాంబాబు, పోడియం కొవ్వడయ్య,పూనం దుర్గారావు, సిరగం పార్థసారథి, సాంబే ప్రసాద్ పాల్గొన్నారు.

## తూనికలపై విస్తృత తనిఖీలు

**డుంబ్రిగుడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని కించుమండ సంతబయలులో బుధవారం జరిగిన సంతలో లీగల్ మెట్రాలజీ అధికారులు విస్తృత తనిఖీలను నిర్వహించారు. లీగల్ మెట్రాలజీ గాజువాక ఆధ్వర్యాన తూనికలు, కొలతల సహాయ నియంత్రికులు తనిఖీలను నిర్వహించారు. ఆశాఖ జిల్లా పరిశీలకులు అనురాధ, గాజువాక లీగల్ మెట్రాలజీ అధికారి రమేష్ లోటర్ మోడు సెట్టింగ్తో మోస పూరితంగా గిరిజనుల వద్ద పంటలను కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై అయిదు కేసులను నమోదు చేశారు. శీతల పానియాలను అధిక ధరలకు అమ్ముతున్న ఒక దుకాణంపై కేసు నమోదు చేశారు. ముద్ర లేకుండా వినియోగిస్తున్న నాలుగు కాటాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## ఆదివాసీల హక్కులు,చట్టాలు అమలు కావడం లేదు

**అరకు రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్షత, పక్షపాతం, నిర్లక్ష్యం కారణంగానే దేశ ఆదివాసీ ప్రజల సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కొరకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు,చట్టాలు, సదుపాయాలు అమలు జరగడంలేదని ఆల్ ఇండియా ఆదివాసి జాతీయ సమన్వయ కమిటీ చైర్మన్ పి లింగయ్య దొర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చైర్మన్లు కె లక్ష్మణమూర్తి, శ్రీనాథ్, ఆల్ ఇండియా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్యాయ కమిటీ వైస్ చైర్మన్ లకే రాజారావు లు అన్నారు. అరకులోయ లో మంగళవారం జరిగిన ఆదివాసి రాజ్యాంగ పరిరక్షణ హక్కుల పరిరక్షణ సదస్సులో నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణం గానే ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, హక్కులు చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్గా తుడుం దెబ్బ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కురసం సుబ్బారావు, తెలంగాణ వైస్ చైర్మన్ లుగా గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పి సత్యనారాయణ, రాజ్ గోండు సేవాసమితి వైస్ చైర్మన్ ఎం నరసింగరావు ఎంపికయ్యారు అదేవిధంగా ఉద్యోగ విభాగ రాష్ట్ర నాయకులు గా కే నాగేశ్వరరావు, ఎస్ భీమశంకర్ ఎంపికయ్యారు

## ఆటోను ఢీకొన్న బస్సు అయిదుగురికి గాయాలు


**డుంబ్రిగుడ: డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని నారింజవలస జాతీయ రహదారిలో ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న సంఘటనలో అయిదు గురికి గాయాలయ్యాయి. అరకు నుంచి డుంబ్రిగుడవైపూకు వస్తున్న ఆటోను అరకులోయ నుంచి పాడేరు కెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను వెనుక నుంచి ఢీకొంది. దీంతో రహదారిలో ఆటో తిరగబడింది. ఆటోలో ప్రయాణిస్తున్న అయిదుగురి ప్రయాణికులకు గాయాలుకాగా, క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## బ్యాంకుల ద్వారా రుణ పరిమితి పెంపు: జేసి శ్రీపూజ

**పాడేరు,డిసెంబర్17, ప్రభాతవార్త**



జిల్లాలో వ్యవసాయ మరియు వ్యవసాయేతర రంగానికి రుణ పరిమితి పెంచాలని నిన్న కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో లీడ్ బ్యాంకు ఆద్వర్యంలో బ్యాంకర్లు మరియు ప్రైమరీ సెక్టార్ ( వ్యవసాయ, ఉద్యానవన,పశు సంవర్ధక, ఫిషరీస్,పట్టు పరిశ్రమ,పరిశ్రమల శాఖలు ) అధికారులతో ప్రిలిమినరీ డీసీసీ మీటింగ్ నిర్వహించిన ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి తిరుమణి శ్రీ పూజా. మంగళవారం సాయంత్రం ఇంచార్జి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత్వంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయ ఇతర రంగాలతో పాటు అర్ఓఎఫ్ అర్ పట్టా కలిగి ఉన్న రైతులుకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని అదే విధంగా కౌలు రైతులకు, పశు సంవర్ధక, ఫిషరీస్, పట్టు పరిశ్రమలకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రీ డీసీసీ కన్వీనర్ యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ రాజ, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, బ్యాంకు ఆఫ్ బరోడా, యితర బ్యాంకు అధికారులు, పిడి డీఆర్డీఏ మురళి, వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమ, పరిశ్రమల శాఖ తదితర శాఖ ల అధికారులు పాల్గొన్నారు

## అధికారులు సమస్యని చూశారు.. పరిష్కరాం గాలికి వదిలేసారు..

### - ఏఈఈఈ,డిఈఈ పంచాయతీ అధికారులు గ్రామానికి చూశారు పరిష్కారం మరిచారు

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని పెదవలస గ్రామంలోని దిగ వీధిలో మంచినీటి సరఫరా ట్యాంక్ లో సమస్య కారణంగా సరఫరా నిలిచిపోయింది. దీంతో కిలోమీటర్ల దూరంలో ఊట నీరుని కాలినడకన వెళ్లి దిగవీధి గ్రామస్తులు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై వార్త కథనం కొనసాగుతున్న మంచి నీటి కష్టాలు...ఊట నీరే ఆదారం. అనే కథనం ప్రసరించింది. కథనానికి స్పందించిన అధికారులు ఆర్డబ్ల్యూఎస్ చింతపల్లి, డి ఈ కరుణ,జీ.కే వీధి ఏఈఈ కళ్యాణ్ పంచాయతీ అధికారులు అదే రోజు ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించి ట్యాంక్ నుంచి గ్రామాలకు వెళ్లే పైపు జామ్ అవడంతో నీటి సరఫర జరగడంలేదని, రెండు రోజుల్లో బాగు చేస్తామని, సరఫరా పునరుద్ధరిస్తామని గ్రామస్తులకు సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. అంతవరకు బాగానే ఉన్నా సమస్యను గుర్తించి వెళ్ళిపోయిన అధికారులు దాన్నీ పరిష్కరించడం మరిచిపోయారు నెలరోజులు పూర్తయిన నేటికీ కనీసం నీటి సరఫరా పునరుద్ధరించేందుకు ఆ గ్రామానికి తొంగిచూసిన దాఖలాలు లేవు. దీంతో స్థానిక గిరిజనులు బిందెలతో నిరసన చేపట్టారు.కిలోమీటర్ల దూరంలో ఊట నీరే తెచ్చుకు తాగుతున్నామని మంచినీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్, ఏఈ కళ్యాణ్ మాట్లాడుతూ అక్కడ బోరు బాగు చేయించామని వారం రోజుల్లో పైప్ లైన్ బాగు చేయించి నీటి సరఫరా చేయిస్తామని పేర్కొన్నారు.

## డ్రోన్ల ద్వారా అమల్లోకి రానున్న వైద్యసేవలు

### - గిరిజనుల ఆరోగ్య కష్టాలను తొలగించనున్న కూటమి ప్రభుత్వం

**అరకులోయ, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా లో గిరిజనులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కష్టాలకు ఇక చెక్ పడనుంది. వైద్య సేవల్లో నూతనంగా డ్రోన్లను వినియోగించి వైద్య సేవలను అందించేందుకు ప్రణాళిక సిద్ధమయింది. వైద్య సేవలను అందించేందుకు టెక్నాలజీని ఉపయోగించి అత్యాధునిక డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు వైద్య సేవలో డ్రోన్లు వినియోగం దిశగా వైద్య ఆరోగ్య శాఖ అల్లూరి సీతారామరాజు జిల్లాలో సర్వే మొదలు పెట్టింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , సామాజిక వైద్యశాలలు , ప్రాంతీయ ఆసుపత్రులు, రక్త నిధి కేంద్రాలకు డ్రోన్లు ద్వారా మందులు, రక్త యూనిట్లు , వ్యాక్సిన్లు పంపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా లోని పాడేరు లో ప్రయోగాత్మకంగా డ్రోన్లు వినియోగించాలని నిర్ణయించారు. ఈ మేరకు పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వచ్చే అరకులోయ, చింతపల్లి, ముంచింగ్ పుట్టు తదితర గ్రామాల్లో వైద్య సేవల్లో డ్రోన్లు వినియోగంపై సుమారు 50 కిలోమీటర్ల దూరం వరకు సర్వే నిర్వహిస్తున్నారు. రానున్న రోజుల్లో కొండ ప్రాంతాల్లో సత్వర వైద్య సేవలు అందించడంలో డ్రోన్లు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న డోన్ సర్వేలపై గిరిజనలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాడేరు, అరకలోయ లో గత కొద్దిరోజులుగా డ్రోన్ల సర్వే వేగవంతంగా జరుగుతుంది.

## బాల్య వివాహాలు అరికట్టడానికి అందరూ సహకరించాలి

**హుకుంపేట, డిసెంబర్ 17,ప్రభాతవార్త**



బాల్య వివాహాలను అరికట్టడంలో అందరూ సహకరించాలని సిడిపిఓ,జి, సువర్ణమ్మ అన్నారు.బుధవారం గూడ బాలికల పాఠశాలలో బాలల వివాహ ముక్త భారత్ కార్యక్రమంలోఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జరుగు అనర్థాలను బాలికలకు వివరించారు. అలాగే చిన్న వయసులో వివాహాలు జరగడం వల్ల అనారోగ్యం పాలై పుట్టే బిడ్డలు రక్తహీనతతో పుడతారని ఆమె వివరించారు. బాల్య వివాహాలు అరికట్టడంలో అందరూ సహకరిస్తే వివాహాలు అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. గిరిజన గ్రామాలలో నిరాక్షరాస్యత కారణంగాఎక్కువ బాల్యవాహాలు జరుగుతున్నాయని అయితే బాల్యవివాహాలను జరిపించిన ప్రోత్సహించిన శిక్ష తప్పదని హెచ్చరించారు. తల్లిదండ్రులు వివాహాలు చేయదలచినట్లయితే బాలురకు 21 సంవత్సరము బాలికలకు 18 సంవత్సరములు తప్పక నిండి ఉండవలెనని తెలిపారు. వివాహ వయసు నిండకుండా బాల్యవిహాలు చేసినట్లయితే వారికి రెండు సంవత్సరముల జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రాబోయే 2030 సంవత్సరం నాటికి బాల్య వివాహాలు పూర్తిగా అంతమందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి పి ఓ తాంగుల సద్దు మరియు ఎల్సిటి సీదరి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంపాలన రాష్ట్ర సాధన ఉద్యమాలకై ప్రజలను సిద్ధంచేయాలి

**కొయ్యూరు డిసెంబర్ 17 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగంలోని 5,6వ షెడ్యూల్స్ ప్రకారం ఆయా ప్రాంతాల ఆదివాసులను పరిపాలన దక్షకులుగా తయారుచేసి సర్వత్రా ఆదివాసులను చెయ్యాలని లేని పక్షంలో ఆ ప్రాంతాలను స్వయంపాలన పాలిత ప్రాంతాలుగా ప్రకటించి రాజ్యాధికారం ఆదివాసులకు అప్పగించాలని రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ స్పష్టం చేస్తుందని దండకారణ్య ఉద్యోగ సమితి జాతీయ కార్యదర్శి సమరెడ్డి మాణిక్యం సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడుస్తున్న ఆదివాసీ ప్రాంతాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆదివాసీలు తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు అమలు చేయటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఆదివాసులెదుర్కొంటున్న సకల సమస్యలకు ఏకైక మార్గం స్వయంపాలన రాజ్యాధికారంతో కూడిన స్వయంపాలిత రాష్ట్రలుగా 5వ షెడ్యూల్ భూబాగాన్ని ప్రకటించాలనే డిమాండ్ తో మనమంతా ఉద్యమం ఉధృతం చెయ్యాలని అన్ని సంఘాలకు ఆయన సూచించారు.